WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత


# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
మంగళవారం 12 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 225
పేజీలు: 08 | వెల: రూ.2:00



## నిషేధిత జాబితాలో మరిన్ని పార్టీలు

రెండోదశలో 476 పార్టీలను గుర్తించిన ఈసీ

న్యూఢిల్లీ,ఆగస్ట్11(సాక్ష్యం): చట్టబద్ధతను పాటించని రాజకీయ పార్టీలపై ఈసీ కఠిన చర్యలు చేపడుతోంది. దేశవ్యాప్తంగా మరో 476 పార్టీలను రద్దు చేసే దిశగా చర్యలను మొదలు పెట్టినట్లు- కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇటీ-వల 334 పార్టీలను రద్దు చేసిన ఈసీ.. తాజాగా రెండో రౌండ్‌లో మరో

మిగతా 2 లో..



## బ్యాంకుల పరిధిలోనే మినిమమ్ బ్యాలెన్స్ వ్యవహారం

ఈ వ్యవహారం ఆర్‌బిఐ పరిధిలో లేదన్న గవర్నర్ మల్హోత్రా

గాంధీనగర్,ఆగస్ట్11(సాక్ష్యం): బ్యాంకులో ఖాతాదారుల అకౌంట్స్‌లో మినిమమ్ బ్యాలెన్స్ నిబంధన అన్నది ఆయా బ్యాంకులకున్న స్వేచ్ఛ అని, ఇందులో ఆర్‌బిఐ జోక్యం ఉండదని

మిగతా 2 లో..

# ఐఏఎస్ అంటే ఓ బాధ్యత

సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం ద్వారా సాయం
మెయిన్స్‌కు ఎంపికైన వారికి లక్ష చెక్కు అందించిన భట్టి

హైదరాబాద్,ఆగస్ట్11(సాక్ష్యం): సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం కింద సివిల్స్-2025లో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష చెక్కులను మంత్రి కోమటిరెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా అభ్యర్థులకు సాయం అందిస్తామన్నారు. ఈ పథకాన్ని విజయవంతంగా రెండో సంవత్సరం అమలుచేస్తున్నామన్నారు. సివిల్స్ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం అందించడానికి సిద్ధంగా

మిగతా 2 లో..



## సీఎం రేవంత్‌తో పీసీసీ చీఫ్ బేటీ

బీసీ రిజర్వేషన్లు, తాజా రాజకీయాలపై చర్చ

హైదరాబాద్,ఆగస్ట్11(సాక్ష్యం): తాజా రాజకీయ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై గంటన్నరకుపైగా సాగిన సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారని తెలుస్తోంది. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంపై నేతలిద్దరూ మాట్లాడుకున్నారు. ఈ నెల 16 లేదా 17 తేదీల్లో పీసీసీ, పీఏసీ భేటీ ఉండే అవకాశం ఉంది. ఈ సమావేశంలో మెజారిటీ- నేతల అభిప్రాయాలను



పరిగణనలోకి తీసుకోవాలని నేతలు నిర్ణయించారు. ముఖ్యంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ఆ సమావేశంలోనే నిర్ణయం తీసుకోనున్నారు. బోర్డు, కార్పొరేషన్ డైరెక్టర్ల పోస్టుల నియామకాలు త్వరగా చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. జనహిత పాదయాత్రలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కారాలపై నేతలు చర్చించినట్లు- సమాచారం.

# 14న కరీంనగర్‌లో బీసీ కదనభేరీ

బీసీల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర
ఏర్పాట్లను పరిశీలించిన మాజీమంత్రులు



కరీంనగర్,ఆగస్ట్11(సాక్ష్యం): బిసిల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్ ఆరోపించారు. బిసిలకు న్యాయం జరగాలంటే తమిళనాడు తరహాలో పోరాడాలని తాము కాంగ్రెస్‌కు సూచించినట్లు- చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ ఈనెల 14న కరీంనగర్‌లో 'బిసి కదనభేరి' పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ సభకు పార్టీ

మిగతా 2 లో..

## పాతపద్ధతిలోనే పదోతరగతి పరీక్షలు

విద్యాశాఖ వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్11(సాక్ష్యం): పదో తరగతిలో ఇంటర్నల్ మార్కులు ఉన్నాయా? లేదా? అనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొన్న విషయం తెలిసిందే. అయితే ఈ ఉత్కంఠకు విద్యాశాఖ తెరదించింది. పాత పద్ధతిలోనే పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు- వెల్లడించింది. ఇంటర్నల్ మార్కులను తొలగిస్తూ గత ఏడాది నవంబర్‌లో ప్రభుత్వం జివో జారీ చేసింది. అయితే ఇటీ-వలే ఢిల్లీలోని జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి (కఈఊ÷) నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ నిర్ణయంపై ప్రశ్నలు తలెత్తాయి. దీంతో విద్యాశాఖ

మిగతా 2 లో..

## లోక్‌సభలో నాలుగు కీలక బిల్లులకు ఆమోదం

ఐటి, స్పోర్ట్స్ బిల్లులకు సభ మద్దతు
లోక్‌సభ ముందకు కొత్త ఆదాయపన్ను చట్టం
ప్రవేశ పెట్టిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ,ఆగస్ట్11(సాక్ష్యం): విపక్షాల నుంచి సర్‌పై నిరసనలు గందరగోళం నడుమనే లోక్‌సభలో సోమవారం మొత్తం నాలుగు కీలకమైన బిల్లులు ఆమోదం పొందాయి. రెండు ఆదాయపు పన్ను పన్నుల వసూళ్లకు సంబంధించినవి, మరో రెండు క్రీడావిధానాల సంస్కరణల పరిధిలోకి వచ్చేవి. పన్నుల విధింపు సంబంధిత ఇన్‌కం టాక్స్ (నెంబరు 2) ,పన్నుల విధింపునకు సంబంధించిన టాక్సేషన్ లాస్ (సవరణ) బిల్లు ఇప్పుడు సభామోదం దక్కించుకున్నాయి. సోమవారం ఉదయం సభ ఆరంభం కాగానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రెండు బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. దేశంలో

మిగతా 2 లో..

# కృష్ణా పరివాహకంలో భారీ వర్షాలు

జలకళ సంతరించుకున్న ప్రాజెక్టులు
వచ్చే మూడురోజులు భారీ వర్షాలు
హెచ్చరిక జారీ చేసిన భారత వాతావరణ శాఖ



హైదరాబాద్,ఆగస్ట్11(సాక్ష్యం): ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కృష్ణా పరీవాహక ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. జూరాల, సుంకేసుల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు క్రమంగా వరద నీరు పెరుగుతోంది. శ్రీశైలం ఇన్‌ఫ్లో 1,99,714 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఎ÷-లో 1,00,800 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 35 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ఎడమగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 30,485 క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా,

మిగతా 3 లో..

## ఆర్మీ జడ్జి అడ్వకేట్ నియామకాల్లో లింగవివక్ష

కేవలం పురుషులకే అన్న నిబంధనపై ఆగ్రహం
తీవ్రంగా పరిగణించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ,ఆగస్ట్11(సాక్ష్యం): భారత సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ బ్రాంచి పోస్టుల్లో నియామకాల కోసం అనుసరిస్తున్న 2:1 రిజర్వేషన్ నిష్పత్తి విధానం సరికాదని సుప్రీంకోర్టు తెలిపింది. కేవలం పురుషులకే వీటిని రిజర్వ్ చేయడాన్ని సుప్రీం తప్పు పట్టింది. ప్రస్తుత విధానాన్ని అమలు చేయకూడదని తేల్చి చెప్పింది. మహిళలపై

మిగతా 2 లో..

## వీధికుక్కలను వెంటనే షెల్టర్లకు తరలించండి

ఇంకెంతమాత్రం జాప్యం చేయడం సరికాదు
తరలింపు ప్రక్రియను అడ్డుకుంటే కఠిన చర్యలు
ఢిల్లీ అధికారులకు సుప్రీకోర్టు కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ,ఆగస్ట్11(సాక్ష్యం): ఢిల్లీ, ఎన్సీఆర్‌లలోని అన్ని వీధి కుక్కల బెడదపై సుప్రీం తీవ్రంగా స్పందించిది. వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. అలాగే జంతు ప్రేమికులు ఈ విషయంలో అడ్డుకుంటే సహించేది లేదని తెలిపింది. ఈ పక్రియకు

మిగతా 2 లో..



# సంపాదకీయం

## ఎన్నికల సంస్కరణలే శరణ్యం !

దేశంలో ఎన్నికల సంస్కరణలకు ఇదే సమయం. దీనిపై ప్రస్తుత సమావేశాల్లో దీనిపై చర్చ జరగాలి. అవసరమైతే రాజ్యాంగ సవరణ జరగాలి. ఒక్క దొంగ ఓట్ల గురించే చర్చ కాదు..అనేక విషయాలపై చర్చ జరగాలి. ఏకపక్షంగా కొందరే దేశాన్ని పాలించే దౌర్భాగ్య వ్యవస్థ నుంచి భారత్ బయటపడాలి. ఇందుకోసం అవసరమైన చర్చ జరగాలి. సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ప్రధానంగా కొందరే పార్లమెంట్‌కు పదుసగా ఎన్నికయ్యే దుర్విధానం పోవాలి. అలాగే ఒక్కరు రెండుసార్ల కటే ఎక్కువగా పార్లమెంట్, అసెంబ్లీలకు ఎన్నిక కాకుండా కఠిన నిబంధనలు విధించాలి. ప్రధాని, మంత్రులుగా రెండు పర్యాయాలకంటే ఎక్కువ ఉండకుండా నిబంధనలు విధించుకోవాలి. శాసనమండళ్లతో పెద్దగా లాభం లేదు. దీనిపై చర్చ జరగాలి. వీటిని రద్దు చేసుకోవడం మంచిది. రాజకీయ వ్యవస్థల కారణంగా ప్రజలు పన్నులతో కడుతున్న డబ్బులు దుబారా అవుతున్నాయి. రాజకీయ నేతల విలాసాలకు డబ్బులు వృథా చేస్తున్నారు. అలాగే ఎంపిలు, ఎమ్మెల్యేలకు జీతభత్యాలు, పెన్షన్లు తొలగించాలి. ఒక్కొక్కరు రెండు పెన్షన్లు పొందడాన్ని తక్షణమే రద్దు చేయాలి. ఎంపీటీసీలు, జడ్పీటీసీల వ్యవస్థను రద్దు చేయాలి. వీటితో పాటు గవర్నర్ వ్యవస్థను కూడా రద్దు చేయాలి. ఇకపోతే ప్రస్తుత బీహార్ ఓట్ల సవరణపై విపక్షాలు రచ్చ చేస్తున్నాయి. దీంతో సభాసమయం వృథా అవుతోంది. వీటికి చిత్తశుద్ధి ఉంటే ఈ అంశంపై ఏదో ఒక రూపంలో చర్చకు అవకాశం ఉంది. అలా కాకుండా సభలో లొల్లి చేసి గందరగోళం సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలి. ఇకపోతే ఓట్ల నమోదు అన్నది శాస్త్రీయంగా ఉండాలి. ఆధార్ తరహాలో పర్మినెంట్ కార్డు నంబర్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. ఆధార్ తరహాలో మార్పులు, చేర్పులకు కూడా అవకాశం ఉండాలి. అడ్రస్ మార్పులనుకున్నా సులువుగా ఆన్‌లైన్‌లో చేసుకునేలా ఉండాలి. ఓటర్లు ఎక్కడికైనా మార్పు చేసుకునే వీలుండాలి. అలాగే చనిపోయిన వారి వివరాలు గ్రామస్థాయిలో సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసి, తొలగించేలా చర్యలు కూడా ఉండాలి. లేదా ఇనికి సమాచారం ఇవ్వగలగాలి. నిజానికి ఇవన్నీ ప్రధాన సమస్యలు ఉండగా కేవలం బీహార్‌లో ఓటర్ల సవీకరణపైనే కేవలం ఆందోళన చెందడం సరికాదు. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభల్లో గత పక్షం రోజులుగా బీహార్ ఓటర్ల నమోదుపై ఆందోళన కారణంగా పార్లమెంట్ ఉభయ సభలు పెద్దగా కార్యకలాపాలు సాగించలేక పోతున్నాయి. దేశంలోని 4,130కుపైగా ఉన్న అసెంబ్లీ స్థానాల్లో కర్ణాటకలోని ఒక్క మహదేవపుర అసెంబ్లీ స్థానంలో ఓటు చేసుకున్న ఓటర్ల జాబితా అక్రమాలను చూసిన తర్వాత..మన ఓటరు జాబితాలు తప్పుల తడకా? లేక దొంగ ఓటర్ల పనా అన్న అనుమానాలు వచ్చి నప్పుడు పారదర్శకంగా పరిశీలించుకునే అవకాశం ఇవ్వాలి. నిజంగానే దొంగ ఓట్లు, దొంగఓట్లు వేయడం వంటివున్నా అరికట్టాలి. ఇదంతా పటిష్ఠ వ్యవస్థతో మాత్రమే సాధ్యం. అసలు దొంగ ఓట్లే అని ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై విచారణ జరపడంలో సందేహం ఉండాల్సిన పనిలేదు. ప్రభుత్వంతో పాటు ఎన్నికల వ్యవస్థను పర్యవేక్షిస్తున్న రాజ్యాంగబద్దసంస్థ ఎన్నికల సంఘం కూడా ఇలాంటి వాటికీ జవాబుదారీగా ఉండాలి. అయితే ఇప్పుడున్న వ్యవస్థలో దొంగిలిన నమోదు, దొంగ ఓట్లు వేయించు కోవడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. ప్రజాస్వామ్య స్ఫూర్తికి ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. అలాకాకుండా దొంగ పేర్లు, దొంగ ఓట్లు నమోదు చేయడం వంటివన్నీ చూస్తున్నారు. పోలింగ్ బూతుల ఆక్రమణ, రిగ్గింగ్ వంటి దుర్మార్గాలను చూస్తున్నాం. ఇవన్నీ పోవాలంటే సమగ్ర చట్టాలు రావాలి. అందుకే సమగ్ర ఎన్నికల వ్యవస్థ లేకుండా ఇప్పుడున్న రీతిలో ముందుకు సాగలేం. దొంగ ఓట్లను నమోదు చేయించడం, వేయించడం అన్నది రాజకీయ పార్టీల అవలంబిస్తున్న వస్తున్న దుర్మార్గపు చర్యలుగానే చూడాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాజ్యాంగ వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకున్నరాజకీయ పార్టీలు ప్రజలు వెర్రిబాగులను చేసి అధికారం చెలాయిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణలో ఉన్న సర్వ స్వతంత్రత కలిగిన సంస్థగా ఎంత బలమైనదో టిఎన్ శేషన్ వంటి అధికారులు నిరూపించారు. 1951 మొదటి ఎన్నికల నుంచి ఇప్పటివరకూ ఎన్నో సంస్కరణలు జరిగాయి.1989లో ఓటు హక్కును 18 ఏండ్ల నిండినవారికి ఇవ్వడం మొదలు 1990లో ఓటరు గుర్తింపు కార్డుల పరిచయం, 2009లో ఈవీఎం మిషన్ల ప్రవేశం, 2019లో వీవీ ప్యాట్లు వంటివి జరిగాయి. చీఫ్ ఎన్నికల కమిషనర్, ఇద్దరు కమిషనర్లను ప్రధాని, ప్రతిపక్షనేత, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాతో కూడిన కమిటీ ఎన్నుకునేది. కానీ, మోదీ ప్రభుత్వం 2023లో సీజేఐ స్థానంలో కేబినెట్ మంత్రిని తీసుకొచ్చింది. అయితే ఇవన్నీ పోయి పారదర్శక విధానం రావాలంటే మన వ్యవస్థలో ఉన్న లోపాలను సంస్కరించాలి. ఇప్పుడు దొంగ ఓట్ల ఆరోపణలు చేస్తున్నవారే ఎన్నికల సంస్కరణ గురించి మాట్లాడాలి. నకిలీ చిరునామాలతో, ఫొటోలతో, ఆధార్‌తో ఓటుహక్కును ఎలా పొందగలుగుతున్నారన్నదే ప్రశ్న. దీనికి రాజకీయ పార్టీలే సమాధానం చెప్పాలి. ఇలా ఓటర్ల జాబితాలన్నీ తప్పులతడకలుగా మారితే, ప్రజాతీర్పులకు ఉన్న విలువేమిటి అనే నైతిక ప్రశ్న ఉదయిస్తోంది. జవాబుదారీగా ఉండాల్సింది మన ఎన్నికల సంఘమే కాబట్టి, వారు స్వతంత్రంగా పనిచేసేలా చట్టాలను పక్కాగా రూపొందించాలి. సమగ్ర ఎన్నికల సంఘాన్ని నియమించడంతో పాటు, సంస్కరణలు చేపడితే తప్ప దేశంలో ప్రజాస్వామ్యం అన్నది మనుగడ సాగించలేదు.

# 14న కరీంనగర్‌లో బీసీ కదనభేరీ



మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సభకు సంబంధించిన సన్నాహక సమావేశం సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నేతలు మీడియాతో మాట్లాడారు. మంత్రి తలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ..అధికారంలోకి వస్తే బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని, ఏటా రూ.20 వేల కోట్లు- కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ఇప్పుడు కేవలం ఓ తీర్మానం చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. కుల గణన, 42 శాతం రిజర్వేషన్ల అంశాలపై లోకల్ ఎన్నికలకు ముందు హడావిడి చేసే ఇప్పుడు ఏమీ చేయడం లేదని ఆరోపించారు.సిఎం రేవంత్ రెడ్డి బిసిల పట్ల చులకనగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహించవద్దని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి, కరీంనగర్ ఎంఎల్ఎ గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇప్పుడు మోసపూరిత నాటకాలు ఆడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో ప్రధానిని, రాష్ట్రపతిని కలిసేందుకు ప్రయత్నించారా? అని ప్రశ్నించారు .వంద మంది ఎంపిలు ఉన్న కాంగ్రెస్ పార్లమెంట్‌లో ఈ అంశంపై ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. బిసిలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించింది, ఆర్‌టిసి చైర్మన్‌గా, హైదరాబాద్ మేయర్‌గా బిసిలకే అవకాశం ఇచ్చింది కెసిఆర్ అని గుర్తుచేశారు. మంత్రులుగా కూడా బిసిలకు ఎక్కువ అవకాశాలు ఇచ్చింది గత ప్రభుత్వమేనని తెలిపారు. శాసనమండలిలో పక్ష నేత మధుసూదనాచారి మాట్లాడుతూ.. బిసిల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ అంశాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చడమే ఏ-కై-క మార్గమని చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివా స్ గౌడ్ మాట్లాడుతూ..42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి బిసిల సంఖ్యను తక్కువగా చూపారని విమర్శించారు. కేంద్రానికి పంపిన ఆర్డినెన్స్ ముసాయిదాలో రాజకీయ రిజర్వేషన్ల అంశం మాత్రమే ఉందని, విద్య, వైద్యం వంటి ఇతర రంగాలను కావాలనే విస్మరించారని ఆరోపించారు. సమావేశంలోఎంఎల్‌సిలు బండ ప్రకాష్, ఎల్. రమణ, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్, బిసి కమిషన్ మాజీ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, జెడిపి మాజీ చైర్‌పర్సన్లు తుల ఉమ, కనుమల్ల విజయ, దావ వసంత, మాజీ ఎంఎల్ఏలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, ఒడితెల సతీష్ బాబు, విద్యాసాగర్ రావు, కోరుకంటి చందర్, మాజీ ఎంఎల్‌సి నారదాసు లక్ష్మణరావు, నాయకులు బండ శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బిసి కదనభేరి సభ స్థలాన్ని మహాత్మాజ్యోతిబాపులే మైదానాన్ని నేతలు పరిశీలించారు.

# ఐఏఎస్ అంటే ఓ బాధ్యత



మొదటిపేజీ తరువాయి..

ఉందని చెప్పారు. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదని, సమాజానికి అందించే ఓ బాధ్యత అనిభట్టి విక్రమార్క అన్నారు. మానవ వనరులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారని, 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు.
నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయ హస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళ్తున్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కొచింగ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచన. లాస్ట్ ఇయర్ అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారు. 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలి. సివిల్ సర్వెంట్‌ల సమావేశాల్లో కొందరు ఐఏఎస్‌లను రోల్ మోడల్‌గా చెప్తారు. మాధవరావు, ఎస్ఆర్ శంకరన్ లాంటి వాళ్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టు-కోవాలి. అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు సక్సెస్ అవుతాయి. మాకు ఎంత చేయాలి అని ఉన్నా.. ఐఏఎస్‌లలో నిబద్ధత లేకుంటే లక్ష్యం చేరుకోలేం. శంకరన్ లాంటి వాళ్లు సంక్షేమ శాఖల్లో పని చేశారు. మిషన్ లాగ పని చేస్తే.. ప్రజలు కూడా మిషన్ లాగే మర్చిపోతారు. సవాళ్లను అధిగమించి లక్ష్యం సాధించండని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి.. ఇవాళ సివిల్స్‌కి వెళ్లే వారి వరకు అందరికీ ప్రభుత్వం సహకారం అందిస్తున్నాం. 55 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణ కి ఇప్పటికే టెండర్లు పిలిచాము. రైతు కొడుకు రైతే అవుతున్నాడు. మేము ఐదేళ్లు.. పదేళ్లు పదవుల్లో ఉంటాం. సివిల్స్ సాధించి మీరు ప్రజల సేవలో ఉండండి. కాన్ఫిడెన్స్‌తో సివిల్స్ ప్రిపేర్ అవ్వాలి. డిల్లీలో నా క్వార్టర్స్‌ను చదువుకునే వారికే ఇచ్చా.
నా క్వార్టర్స్‌లో ఉండి చదువుకున్న ఇద్దరు ఇప్పుడు నా జిల్లాలోనే సర్వీసులో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.

## వీధికుక్కలను వెంటనే షెల్టర్లకు తరలించండి

మొదటిపేజీ తరువాయి..

ఆటంకం కలిగించే ఏ వ్యక్తి లేదా సంస్థ అయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సుప్రీం ధర్మాసనం తీవ్రంగా హెచ్చరించింది. 6 వారాల్లోపు వీధి కుక్కలన్నింటినీ పట్టుకోవాలని తెలిపింది. అన్ని కుక్కలను క్రిమిరహితం చేసి శాశ్వతంగా ఆశ్రయాలకు తరలించాలని ఉత్తర్వులో న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ లేకుండా ఈ పక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది.వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని అధికారులకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీధుల్లో కుక్కల బెడద, కుక్కకాటు, రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఈ ఆదేశాలు జారీ చేసింది. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని చెప్పింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ విషయంపై విచారణ కొనసాగిస్తోంది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

## నిషేధిత జాబితాలో మరిన్ని పార్టీలు

476 పార్టీలను గుర్తించి.. వాటిపై వేటు- వేసే పక్రియను కొనసాగిస్తోంది. తాజాగా డీలిస్ట్ చేసేందుకు గుర్తించిన పార్టీల జాబితాలో ఏపీ నుంచి 17 పార్టీలు ఉండగా.. తెలంగాణ నుంచి 9 పార్టీలు ఉన్నట్లు- ఈసీ పేర్కొంది. ఈ మేరకు రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు చేపట్టిన సమగ్రమైన వ్యూహాల్లో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఈసీ పేర్కొంది. 2019 నుంచి ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనైనా పోటీ- చేయని రాజకీయ పార్టీలను గుర్తించి, జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టినట్టు- తెలిపింది. ఇందులో భాగంగానే తొలి రౌండ్‌లో ఆగస్టు 9న 334 పార్టీలను జాబితా నుంచి తొలగించగా.. రెండో దశలో మరో 476 పార్టీలను గుర్తించి వెల్లడించింది. తాము డీలిస్ట్ చేసిన పార్టీలకే, ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 29సీ, 29బి ఆదాయపన్ను చట్టం-1961, ఎన్నికల గుర్తుల ఆర్డర్ 1968 కింద ఉన్న ప్రయోజనాలను పొందలేవని ఈసీ స్పష్టం చేసింది.

## బ్యాంకుల పరిధిలోనే మినిమమ్ బ్యాలెన్స్ వ్యవహారం

ఆర్‌బిఐ స్పష్టం చేసింది. బ్యాంకు ఖాతాల్లోని కనీస నిల్వల అంశంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు. మినిమమ్ బ్యాలెన్స్ ఎంత ఉండాలనేది పూర్తిగా బ్యాంకుల నిర్ణయమని చెప్పారు. దీనిపై ఆర్‌బీఐ నియంత్రణ ఏదీ ఉండదని పేర్కొన్నారు. కనీస బ్యాలెన్స్ పరిమితిని ఐసీఐసీఐ బ్యాంక్ గరిష్ఠంగా రూ.50 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. దీనిపై విమర్శలు వ్యక్తమవుతున్న వేళ గుజరాత్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమం పాల్గొన్న సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ మీడియాతో మాట్లాడారు. కనీస సగటు- బ్యాలెన్స్ ఎంత ఉండాలి అనే నిర్ణయం ఆర్‌బీఐ బ్యాంకులకే వదిలేసింది. కొన్ని బ్యాంకులు రూ.10వేలు నిర్ణయిస్తాయి. మరికొన్ని రూ.2 వేలు ఉంచుతాయి. కొన్ని కనీస బ్యాలెన్స్ నిబంధనను ఎత్తివేశాయి. ఈ అంశం ఆర్‌బీఐ నియంత్రణ పరిధిలోకి రాదని సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాధ రుసుమును ఇటీవల కొన్ని బ్యాంకులు ఎత్తివేస్తుండగా, ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు షాకిచ్చింది. సేవింగ్స్ అకౌంట్లోల కనీస నిల్వ మొత్తాన్ని భారీగా పెంచేసింది. ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారికే ఇది వర్తించనుంది. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదార్లు కనీసం రూ.50,000 నిల్వ ఉంచాలి. గతంలో ఈ మొత్తం రూ.10,000గా ఉండేది. ఇప్పుడు ఏకంగా 5 రెట్లు- పెంచేసింది. సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వ మొత్తాన్ని రూ.5,000 నుంచి రూ.25,000కు, గ్రామీణ ఖాతాదార్లకు రూ.2,500 నుంచి రూ.10,000కు సవరించింది. కనీస నిల్వ

## పాతపద్ధతిలోనే పదోతరగతి పరీక్షలు
### విద్యాశాఖ వెల్లడి

మొదటిపేజీ తరువాయి..

అధికారులు పునరాలోచనలో పడ్డారు. దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు కూడా ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూశారు. దీంతో పాత విధానాన్నే కొనసాగిస్తూ (ఃుషత ఈశె ఊశప) ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పాత విధానం ప్రకారమే 20 శాతం ఇంటర్నల్ మార్కులు ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. పదో తరగతి పరీక్షల్లో 80 శాతం ఎక్స్టటర్నల్ మార్కులు, 20 శాతం ఇంటర్నల్ మార్కులు కేటాయించనున్నట్లు- విద్యాశాఖ తెలిపింది. ఈ మేరకు విద్యాశాఖ సంచాలకులు ఆదేశాలు జారీ చేశారు.

## ఆర్మీ జడ్జి అడ్వకేట్ నియామకాల్లో లింగవివక్ష

మొదటిపేజీ తరువాయి..

పరిమితి పెట్టి ఖాళీ పోస్టులను పురుషులకు రిజర్వ్ చేయకూడదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ లీగల్ పోస్టుల కోసం జరిగిన పరీక్షల్లో అష్నూర్ కౌర్, ఆస్థ త్యాగీ అనే మహిళా అధికారులు వరుసగా 4, 5వ ర్యాంకులు సాధించారు. అయినప్పటికీ వీరిని విధుల్లోకి తీసుకోకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పురుష అభ్యర్థులకన్నా తమకు మెరిట్ ఎక్కువగా ఉన్నప్పటికీ.. మహిళల కోటాల్లో ఖాళీలు లేవంటూ తమను ఎంపిక చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి పిటిషన్‌పై గతంలో విచారణ జరిపిన న్యాయస్థానం అప్పుడు తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఈ అంశంపై తీర్పు వెలువరించిన సుప్రీం ధర్మాసనం.. ఆర్మీ ఉన్నతాధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. ఈ విభాగంలో పురుషులకు 6.. మహిళలకు 3 పోస్టులు కేటాయించాలని నిష్పత్తి పెట్టడం ఏకపక్ష నిర్ణయం. లింగ తటస్థతకు నిజమైన అర్థం.. స్త్రీ, పురుష భేదం లేకుండా అత్యంత ప్రతిభావంతులైన అభ్యర్థులను ఎంపిక చేయడమే. అంతేగానీ, ఇలా మహిళలకు సీట్లను పరిమితం చేయడం సమానత్వ హక్కును ఉల్లంఘించడమే అవుతుంది. మహిళలపై పరిమితి పెట్టి.. ఖాళీ పోస్టులను పురుషులకు రిజర్వ్ చేయడం సమంజసం కాదని సుప్రీంకోర్టు వెల్లడించింది. ఇలాంటి విధానాలను అనుసరిస్తే ఏ దేశం భద్రంగా ఉండబోదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఇకపై సమానత్వ పద్ధతిలోనే నియామకాలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## లోక్‌సభలో నాలుగు కీలక బిల్లులకు ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

అమలులో ఉన్న ఆదాయపు పన్ను బిల్లు 1961 నాటి ఆదాయ పన్ను చట్టం నిబంధనలకు అనుగుణంగా ఉంది. ఈ చట్టాన్ని సవరించి , సరైన విధంగా పటిష్ఠం చేసేందుకు ఈ నూతన ఆదాయపు పన్ను బిల్లు తీసుకువచ్చారు.ఈ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందితే పాత చట్టం స్థానంలో కొత్త చట్టం అమలులోకి వస్తుంది. ఆదాయపు పన్ను చట్టం అంశాలను పరిశీలించేందుకు బిజెపి సీనియర్ ఎంపి బైజ్యనాథ్ పాండా సారధ్యంలో ఏర్పాటు- అయిన సెలెక్ట్ కమిటీ- సిఫార్సులను ఈ బిల్లులో పొందుపర్చారు. ఇక పన్నుల విధింపు సంబంధిత బిల్లు పన్నుల వ్యవస్థీకృత పద్ధతులలో మార్పునకు ఉద్దేశించింది. ఈ క్రమంలో ఈ ఏడాది తీసుకువచ్చిన ఫైనాన్స్ యాక్ట్‌ను కూడా సవరించడం జరుగుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఐటి బిల్లు 2025లో పలు మార్పులు చేర్పులను సెలెక్ట్ కమిటీ- సిఫార్సు చేసింది. ఇవి కూడా ఇప్పటి తాజా బిల్లులో చేరాయి. బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సర్‌పై ప్రతిపక్షాలు సభలో తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తం చేయడంతో సభా కార్యక్రమాల దశలో గందరగోళం ఏర్పడిన



దశలోనే ఈ రెండు బిల్లులు ఆమోదం పొందినట్లు- సభాధ్యక్ష స్థానం నుంచి ప్రకటన వెలువడింది. ప్రతిపక్షాల ప్రాతినిధ్యం అంతకు ముందటి చర్చ పక్రియ లేకుండానే ఈ బిల్లు ఆమోదం పొందింది.క్రీడా విధానానికి సంబంధించిన అత్యంత కీలకమైన నేషనల్ స్పోర్ట్ గవర్నెస్ బిల్లును , నేషనల్ యాంటీ- డోపింగ్ సవరణ బిల్లును సోమవారం లోక్‌సభ ఆమోదించింది. సర్‌పై ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నడుమనే ఈ బిల్లులు సభా సమ్మతి దక్కించుకుంది. స్వాతంత్ర్యం÷-ర వచ్చిన తరువాత దేశంలో క్రీడా విధాన సంస్కరణల దిశలో తీసుకువచ్చిన బిల్లు ఇదే అని క్రీడల మంత్రి మనుసుఖ్ మాండవీయ తెలిపారు. క్రీడా రంగంలో ఏకైక సంస్కరణల అడుగు అని స్పందించారు. ఈ రెండు క్రీడా బిల్లులతో జవాబుదారి , సరైన న్యాయం, సుపరిపాలనకు వీలేర్పడుతుంది. క్రీడా సమాఖ్యలు సముచితంగా వ్యవహరించేందుకు వీలేర్పడుతుందని మంత్రి తెలిపారు. బిల్లులు సభలో ప్రవేశపెట్టిన సమయంలో సభలో ప్రతిపక్ష నాయకులు ఎవరూ లేరు. దేశ క్రీడా యవనికలో గణనీయ పరిణామానికి దారితీసే ఈ బిల్లుల దశలో ప్రతిపక్షాలు సభలో లేకపోవడం దురదృష్టకరం అని మంత్రి వ్యాఖ్యానించారు.


ICICI Home Finance | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా

బ్రాంచ్ ఆఫీస్: డి.నం: 16-11-20/6/6/1/1, మొదటి అంతస్తు, టివి టవర్ ఎదురుగా, మలక్‌పేట్, మూసారాంబాగ్ మెట్రో స్టేషన్ దగ్గర, దిల్‌షుక్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500036, బ్రాంచ్ ఆఫీస్: గ్రౌండ్ ఫ్లోర్, ఉషాకిరణ్ కాంప్లెక్స్, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500003, బ్రాంచ్ ఆఫీస్: 2వ అంతస్తులోని పార్ట్ ఏ, ఎంఐజి, ధర్మారెడ్డి కాలనీ, జెఎన్‌టియు ఎదురుగా, కెపిహెచ్‌బి, హైదరాబాద్-500072, బ్రాంచ్ ఆఫీస్: సుప్రియ టవర్స్, మొదటి అంతస్తు, డి.నం. 5-37-155, 4/15 బ్రాడిపేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002

[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తుల విక్రయానికి నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయి.


| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | అంబటి విజయ కుమారి (రుణగ్రహీత) అంబటి యాదమ్మ (సహ-రుణగ్రహీత) Lan No. LHKKY00001484666 | ఫ్లాట్ నం. 812, సి06 టవర్, 8వ అంతస్తు, సి బ్లాక్, సద్భావన టౌన్‌షిప్ రాజీవ్ స్వగృహ హౌజింగ్ పోచారం సికింద్రాబాద్-500088, తెలంగాణ | రూ.18,13,476.00/- ఆగస్టు 05, 2025 | రూ. 20,54,700/- / రూ.2,05,470/- | సెప్టెంబర్ 08, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 15, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 12 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 2. | మంచర్ల ప్రశాంత్ రెడ్డి (రుణగ్రహీత) మంచర్ల కృష్ణవేణి (సహ-రుణగ్రహీత) Lan No. LHHDA00001520730 | బహదూర్‌పల్లి గ్రామం కుత్బుల్లాపూర్ మండలం, హైదరాబాద్ తెలంగాణ-500043 వద్ద ఎస్‌నం. 129లోని ప్లాట్ నం. 3/పార్ట్, 4 & 5 శివసాయి రెసిడెన్సీలోని మూడవ అంతస్తులోని ఫ్లాట్ 301 యొక్క యావస్తు | రూ.14,53,469.00/- ఆగస్టు 05, 2025 | రూ. 23,22,000/- / రూ. 2,32,200/- | సెప్టెంబర్ 08, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 15, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 12 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 3. | జమీల్(రుణగ్రహీత) ఖాజా బేగం (సహ-రుణగ్రహీత) Lan No. LHKNO00001461194 & LHKNO00001461235 | ప్లాట్ నం. 82, సర్వే నం. 679, బండమీదిపల్లి జిపి మహబూబ్‌నగర్ గ్రామం మరియు మండలం మహబూబ్‌నగర్ తెలంగాణ-509001 | రూ.17,14,917.00/- ఆగస్టు 05, 2025 | రూ. 49,99,320/- / రూ.4,99,932/- | సెప్టెంబర్ 08, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 15, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 12 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 4. | మొహమ్మద్ ఆసిఫ్ అలీ(రుణగ్రహీత) అమెర్నిసా బేగం(రుణగ్రహీత) Lan No. LHSEC00001503558 | తెలంగాణ రాష్ట్రం మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా, GHMC కాప్రా సర్కిల్, ఉప్పల్ Md., నాచారం గ్రామంలో, ప్లాట్ నంబర్ 93 & 94లో S.No. 144,166,167,170,171,173 & 175 బ్లాక్ నెం. 7 ఇందిరా నగర్, కనక శాంతి రెసిడెన్సీ గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నంబర్ G-2, D.No. 4-7-9/93 & 94/g-2 (Ptin No. 1010423482) 800 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, ఉమ్మడి ప్రాంతంతో సహా, విభజించబడని భూమి వాటాతో సహా, మొత్తం భూమిలో 18 చదరపు గజాలు లేదా 15.04 చదరపు మీటర్లు, 300 చదరపు గజాలు లేదా 250.8 చదరపు మీటర్లు, యొక్క యావత్తు. ఉత్తరం- ప్లాట్ నెం. 92. దక్షిణం- ప్లాట్ నెం. 93 & 94 భాగాలు, తూర్పు- ప్లాట్ నెం. 55 & 54. పశ్చిమం- 25'0 వెడల్పు గల రోడ్డు. మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం. G-2 సరిహద్దులు: ఉత్తరం- కారిడార్. దక్షిణం- ఓపెన్ టు స్కై. తూర్పు-ఓపెన్ టు స్కై. పడమర- ఫ్లాట్ నెం. G3. | రూ. 24,83,070.82/- ఆగస్టు 05, 2025 | రూ. 23,76,000/- / రూ.2,37,600/- | సెప్టెంబర్ 08, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 15, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 12 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 5. | పోతిపోగు ఇజ్రాయిల్ (రుణగ్రహీత) పోతిపోగు నాగమ్మ (సహ రుణగ్రహీత) Lan No. LHDSK00001528195 & LHDSK00001528196 | ఫ్లాట్ నం. 303, జిహెచ్‌ఎంసి నం. 16-11-20/13/2/303, 3వ అంతస్తు, బహేతి రెసిడెన్సీ-2, మున్సిపల్ నం. 16-11-20/13/2, ప్లాట్ నం. 10, సర్వే నం.1 సలీం నగర్ కాలనీ, మూసారాంబాగ్ తీగలగూడ, హైదరాబాద్, తెలంగాణ-500036 | రూ. 33,08,891.22/- ఆగస్టు 05, 2025 | రూ. 42,75,000/- / రూ. 4,27,500/- | సెప్టెంబర్ 08, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 15, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | సెప్టెంబర్ 12 2025 సా॥ 05:00 లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 6. | ముట్లూరి తిరుమల గోపి (రుణగ్రహీత) మడుగుల భాగ్యలక్ష్మి (సహ-రుణగ్రహీత) Lan No. LHGTR00001526742 & LHGTR00001526745 & LHGTR00001527131 | ఆర్‌సిసి రూఫ్డ్ ఇంటి డి.నం. 324/9, ఇం.నం. 7-94, కాటెవరం గ్రామం, కాటెవరం గ్రామపంచాయతీ ఏరియా, తెనాలి (మండలం & వెస్ట్ ఉప జిల్లా), తెనాలి ఆర్. జిల్లా, గుంటూరు ఆంధ్రప్రదేశ్-522005 | రూ. 22,81,672 /- ఆగస్టు 06, 2025 | రూ. 20,40,390/- / రూ.2,04,039/- | ఆగస్టు 22, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | ఆగస్టు 29, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | ఆగస్టు 28, 2025 సా॥ 05:00 లోపు | ఫిజికల్ స్వాధీనం |
| 7. | కొమ్మనబోయిన శ్రీనివాసరావు (రుణగ్రహీత) కొమ్మనబోయిన లక్ష్మి (సహ-రుణగ్రహీత) Lan No. LHGTR00001487624 & LHGTR00001488513 | ఆర్‌సిసి రూఫ్డ్ ఇంటి డి.నం. 7-49, సర్వే నం. 502/1ఇ, కర్లపాలెం గ్రామం మరియు మండలం బాపట్ల, ఆర్ ఓ బాపట్ల జిల్లా, కర్లపాలెం గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522101 | రూ. 22,45,947/- ఆగస్టు 06, 2025 | రూ. 20,88,990/- / రూ. 2,08,899/- | ఆగస్టు 22, 2025 ఉ॥ 11:00 నుండి మ॥ 03:00 వరకు | ఆగస్టు 29, 2025 మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు | ఆగస్టు 28, 2025 సా॥ 05:00 లోపు | ఫిజికల్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు సెప్టెంబర్ 12, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి. కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో సెప్టెంబర్ 12, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ **(ఇ)** ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో సెప్టెంబర్ 12, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి. తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి. అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : ఆగస్టు 12, 2025
ప్రదేశం : గుంటూరు, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, తెలంగాణ

అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number:- U65922MH1999PLC120106

# కృష్ణా పరివాహకంలో భారీ వర్షాలు



మొదటిపేజీ తరువాయి..

ప్రస్తుతం 881.20 అడుగుల నీటిమట్టం ఉంది. పూర్తి నీటినిల్వ సామర్థ్యం 215.80 టీ-ఎంసీలకు గానూ.. ప్రస్తుతం 194.30 టీఎంసీల నీరు ఉంది. మరోవైపు నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. శ్రీశైలం నుంచి సాగర్‌కు వరద ప్రభావం పెరిగింది. దీంతో 8 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 64,465 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్‌కు 65,800 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా.. 1,10,483 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి, ప్రస్తుత నీటి మట్టాలు 590 అడుగులుగా ఉన్నాయి. సాగర్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా, ప్రస్తుతం అంతే స్థాయిలో నీరు నిల్వ ఉంది. తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జలాశయాలకు భారీగా వరద నీరు చేరుతుంది. వరద చేరుకోవడంతో పలు ప్రాజెక్టుల గేట్లు- తెరిచారు. నాగార్జునసాగర్, హిమాయత్ సాగర్, శ్రీరాంసాగర్, మూసీ ప్రాజెక్టు, జూరాల ప్రాజెక్టు, తుంగభద్ర డ్యామ్, శ్రీశైలం జలాశయాల్లో భారీగా వరద ప్రవహిస్తోంది. ఈ జలాశయాల దగ్గర ప్రస్తుత నీటి పరిస్థితి ఇలా ఉంది. హిమాయత్ సాగర్‌కు వరద నీరు మళ్లీ పెరిగింది. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు హిమాయత్ సాగర్‌కు ఇన్‌ఫ్లో పెరిగింది. వరద నీరు పెరగడంతో రెండో గేటును మూడు ఫీట్ల మేర ఎత్తారు. ఇప్పటి వరకు ఒక్క గేటు- మాత్రమే అధికారులు తెరిచి నీటిని విడుదల చేశారు. హుస్సేన్ సాగర్ దేవాదర్ బెల్ట్ మొగ్గుండటంతో ప్రమాదకరస్థాయిలో హుస్సేన్ సాగర్‌కు భారీగా వరద నీరు చేరుకుంది. హుస్సేన్ సాగర్ నీటి మట్టం ఫుల్ ట్యాంక్ లెవెల్ దాటింది. ఎగువ ప్రాంతాల నుంచి హుస్సేన్ సాగర్‌కు వరద పోటెత్తుతోంది. బంజారాహిల్స్, బుల్కాపూర్, పికెట్, కూకట్‌పల్లి నాలాల నుంచి హుస్సేన్ సాగర్‌లోకి వరద వస్తోంది. తూముల ద్వారా హుస్సేన్ సాగర్ నుంచి నీటిని అధికారులు మూసీలోకి వదులుతున్నారు. దీంతో మూసీ పరివాహక ప్రాంత ప్రజలను జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు. తిరిగి క్ష సర్వీస్ రోడ్లను అధికారులు మూసివేశారు. వరద ప్రవాహంతో రాజేంద్రనగర్, హిమాయత్ సాగర్ వైపు రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. మూసీ పరీవాహక ప్రాంతవాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. దేశవ్యాప్తంగా వాతావరణం మళ్లీ ఒక్కసారిగా మారిపోతోంది. ఈ క్రమంలోనే భారత వాతావరణ శాఖ దేశంలోని పలు రాష్ట్రాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ-, ఉత్తరప్రదేశ్, బీహార్, ఝార్ఖండ్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణాల్లో వచ్చే మూడు నుంచి ఏడు రోజుల వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అనవసర యాత్రలు చేయొద్దని ఐఎండీ అధికారులు సూచిస్తున్నారు. ఢిల్లీ-ప్రాంతంలో వచ్చే మూడు రోజులు వర్షాలు కురుస్తాయని ఐఎండీ చెబుతోంది. ఇక్కడ ఎల్లో అలర్ట్ జారీ అయింది. గరిష్ట ఉష్ణోగ్రత 34-36శాతం. ఈ మధ్య, కనిష్ట ఉష్ణోగ్రత 26-28శాతం ఈ మధ్య ఉంటుందట. ఆగస్టు 13, 14 తేదీల్లో వర్షం కారణంగా చల్లగా అనిపిస్తుంది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, లక్నో, గోరఖ్‌పూర్, వారణాసి, మీరట్ వంటి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు ఉత్తరప్రదేశ్‌కు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఇక్కడ రోజువారీ ఉష్ణోగ్రత 32-35శాతం. రాత్రి 24-27శాతం మధ్య ఉంటుంది. బీహార్‌లోని దక్షిణ జిల్లాలు గయా, పాట్నా, నవాడా, భాగల్పూర్‌లలో ఆగస్టు 12 నుంచి 14 వరకు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక జారీ అయింది. నవాదాలో గంగా నది నీటిమట్టం ప్రమాదకర స్థాయిని దాటు-తోంది. ఉత్తర బీహార్‌లో మోస్తరు వర్షాలతో పాటు- 40-50 కి.మీ వేగంతో గాలులు, పిడుగులు పడే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేశారు. కాబట్టి, ఈ ప్రాంతాల్లో ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. ఉత్తరాఖండ్‌లో ఆగస్టు 12న రెడ్ అలర్ట్ జారీ అయింది. ఉత్తర కాశీ, రుద్ర ప్రయాగ్, చమోలీ, బాగేశ్వర్, పిథోరాగఢ్, ఉధమ్ సింగ్ నగర్ జిల్లాల్లో 13 సెం.మీ. కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందట. ఆగస్టు 13, 14 తేదీలకు ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతుంది. డెహ్రాడూన్, బాగేశ్వర్‌లలో భారీ వర్షాల కారణంగా పాఠశాలలు మూసివేశారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున, ఈ ప్రాంతంలో ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్, సోలన్, షిమ్లా, సిర్మౌర్, మండీ, చంబా, కాంగ్రా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఆగస్టు 12న భారీ వర్షాలు, ఆ తర్వాత 13, 14 తేదీల్లో మోస్తరు వర్షాలతో పాటు 30-40 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా. మన తెలంగాణలో కూడా ఆగస్టు 17 వరకు భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరించింది. ఆగస్టు 13 నుంచి 17 వరకు కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. కాబట్టి, లోతట్టు- ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

# పాక్ ఆర్మీచీఫ్ అణు ప్రేలాపనలు

## పాక్ కుతంత్రాలను ప్రపంచం గమనిస్తోంది
## తిప్పి కొట్టిన భారత విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ,ఆగస్టు11(సాక్ష్యం): అమెరికా పర్యటనలో ఉన్న పాకిస్తాన్ సైన్యాధిపతి ఆసిం మునీర్.. అక్కడి నుంచే భారత్‌పై అణు బెదిరింపులకు పాల్పడి ఉండటం ఆయన వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. పాకిస్తాన్ అణ్వాయుధాలు కలిగిన ఉన్మాద దేశమని దుయ్యబట్టింది. పాకిస్తాన్ అండ చూసుకుని ఇప్పుడు దాయాది తన అసలు రంగు చూపిస్తోందని మండిపడింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ దీనిపై ప్రకటన విడుదల చేసింది. అణ్వాయుధాల వినియోగంపై బెదిరింపులు పాక్‌కు అలవాటే. ఇలాంటి వ్యాఖ్యలతో ఆ దేశం ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందో అంతర్జాతీయ సమాజం అర్థం చేసుకోవాలి. పాక్ అణ్వాయుధా లపై ఎవరి నియంత్రణ ఉందో దీన్ని బట్టి స్పష్టమవుతోంది. అక్కడ సైన్యం, ఉగ్ర మూకలతో చేతులు కలిపింది. అమెరికా గడ్డపై మునీర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం విచారకరం. అయితే, ఇలాంటి అణు బెదిరింపులకు భారత్ భయపడదు. దేశ భద్రత కోసం ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోం అని విదేశాంగ శాఖ తమ ప్రకటనలో వెల్లడించింది. అంతకుముందు కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నత స్థాయి వర్గాలు కూడా దీనిపై స్పందించాయి. పాక్ మిలిటరీకి అమెరికా మద్దతిచ్చినప్పుడల్లా.. వారు తమ నిజస్వరూపాన్ని బయటపెడుతూనే ఉంటారు. పాక్‌లో ప్రజాస్వామ్యం లేదని దీన్ని బట్టి చూస్తే తెలుస్తోంది. ఆ దేశాన్ని సైన్యమే నియంత్రిస్తోంది. పాక్ వద్ద ఉన్న అణ్వాయుధాలు ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. అదే జరిగితే ఈ ప్రాంతంలో పాటు- ప్రపంచం మొత్తానికి ముప్పు ఎదురైనట్లే అని భారత ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఎ-లోరిడాలో ఓ కార్యక్రమంలో మాట్లాడిన మునీర్.. భారత్‌పై మరోసారి నోరుపారేసు కున్నారు. తమది అణ్వాయుధ సామర్థ్యం కలిగిన దేశమని, ఒకవేళ భవిష్యత్తులో న్యూఢిల్లీ నుంచి తమ అస్థిత్వానికి ముప్పు ఎదురైతే.. తమతో పాటు- సగం ప్రపంచాన్ని నాశనం చేస్తామంటూ ప్రేలాపనలు చేశారు. కాగా.. మునీర్ అమెరికా పర్యటనకు వెళ్లడం గత రెండు నెలల్లో ఇది రెండోసారి. భారత్‌పై ట్రంప్ సుంకాల భారం మోపుతున్న వేళ మునీర్ అగ్రరాజ్యంలో పర్యటిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఇదిలావుంటే తమతో పాటు సగం ప్రపంచాన్ని కూడా నాశనం చేస్తామంటూ తన అధికారిక పర్యటనలో ప్రకటించటం ప్రకంపనలు సృష్టిస్తోంది. వివక్షణ లేకుండా నోటికి వచ్చినట్లు- వ్యాఖ్యలు చేయటం ప్రపంచ భద్రతకు ముప్పని మునీర్ వ్యాఖ్యలను మాజీ భారత ఆర్మీ మేజర్ జనరల్ జీడీ బక్షి ఖండించారు. పిచ్చెక్కిన మునీర్ అణుదాడి చేస్తామంటూ బెదిరించటాన్ని బక్షి కొట్టిపడేశారు. అలాగే సింధు నదిపై నిర్మించే డ్యామ్ మిసైళ్లతో కూల్చేస్తామంటూ డప్పాలు బాదటం ఆయనను మానసికంగా దెబ్బతీసిన తీరును బహిర్గతం చేస్తున్నాయని ఆయన అన్నారు. ఇటీవల మే నెలలో భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ మిస్సైళ్లను భారత భద్రతా వ్యవస్థలు కూల్చేసిన విషయాన్ని మునీర్ మర్చిపోయారని అన్నారు బక్షి. సిందూర్ సమయంలో పాక్ మూడు బ్రహ్మోస్ మిస్సైళ్లను ప్రయోగించగా 100 శాతం వాటిని భారత్ అడ్డుకుందని అన్నారు. అలాగే పాక్ పంపిన వెయ్యి డ్రోన్లలో 90 శాతం నిర్వీర్యంచేయబడ్డాయని బక్షి చెప్పారు. 3వ అణు యుగంలో ఇంటిగ్రేటెడ్ ఆతి వ్యవస్థల పూర్తి సామర్థ్యం పాకిస్తాన్ వంటి చిన్న దేశాలు కలిగి ఉన్న అణ్వాయుధ స్థావరాలను మట్టికరిపిస్తాయని అన్నారు బక్షి. ఈ పిచ్చి ముల్లా సగం ప్రపంచాన్నాన్ని తనతో తీసుకెళ్లకుండా అమెరికా నిరోధించాల్సిన సమయం ఆసన్నమైందని మాజీ జనరల్ బక్షి పిలుపునిచ్చారు. మునీర్ ప్రసంగం కాశ్మీర్ పై పెరుగుతున్న ఉద్రిక్తతలను మరింత పెంచిందని ఆయన చెప్పారు. ఇంత నిర్లక్ష్యంగా ఒక దేశ ఆర్మీ చీఫ్ మాట్లాడటాన్ని భారత్ కూడా ఖండిస్తోంది. విదేశాలను బెదిరించటానికి పాక్ ఎప్పుడు పాత న్యూక్లియర్ దాడి పాడటాన్ని ప్రపంచ నేతలు కూడా తప్పుపడుతున్నారు. ఇదంతా చూస్తుంటే మునీర్ అమెరికా పర్యటనను మీడియా కవరేజ్ కోసం కారుకూతలు కూస్తున్నాడా అనే అనుమానాలను కూడా కొందరు సోషల్ మీడియాలో పంచుకుంటు-న్నారు.

# హైడ్రా మార్షల్స్ జీతాలు తగ్గవు

హైదరాబాద్,ఆగస్ట్11(సాక్ష్యం): రాష్ట్ర ప్రభుత్వం జీతాలు తగ్గించడంపై హైడ్రా మార్షల్స్ ఆందోళన చేపట్టారు. విధులను బహిష్కరించి తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. దీంతో హైడ్రా కంట్రోల్ రూమ్ సేవలతోపాటు- -ట్రైనింగ్, ప్రజావాణి సేవలు నిలిచిపోయాయి. ఈ విషయంపై తాజాగా.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. హైడ్రా మార్షల్స్ ఆందోళనపై ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. హైడ్రా మార్షల్స్ ఆందోళన టీ కప్పులో తుఫాను లాంటిదని కమిషనర్ రంగనాథ్ చెప్పుకొచ్చారు. జీవో ప్రకారం ఒక స్కేల్ జీతం విడుదల చేశారని తెలిపారు. హైడ్రాలో పనిచేస్తున్న వారి జీతాలు తగ్గే అవకాశం లేదని స్పష్టం చేశారు. చిన్న కన్ఫ్యూజన్‌తో మార్షల్స్ ఆందోళన చెందారని వివరించారు. అందరికి అర్థం అయ్యేలా వివరించామని పేర్కొన్నారు. వాళ్ళు కూడా సంతోష పడ్డారని చెప్పారు. హైడ్రాలో పని చేస్తున్న మార్షల్స్‌కి ఇంకా జీతం పెరుగుతుందని రంగనాథ్ వెల్లడించారు.మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ కూడా.. జీతాలు పెంచే అంశంపై పరిశీలన చేస్తుందని తెలిపారు. హైడ్రా మార్షల్స్ పట్ల ఏ అధికారి అమర్యాదగా ప్రవర్తించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అలా ఎవరైనా చేస్తే.. నేరుగా తన దృష్టికి తీసుకురావాలని భరోసా ఇచ్చారు. ఇతర రాష్ట్రాల్లో కూడా సమీక్షించి అక్కడ పరిస్థితిని చూసి జీతాలు పెంచే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు.

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179
రిజిష్టర్డ్ కార్యాలయం: IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
కార్పొరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, 3వ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియా వాల్ స్ట్రీట్' అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర,
ఫోన్ నం: 022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

డిమాండ్ నోటీసు

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపాడ్, త్రిస్సూర్, కేరళ-680567లో మా రిజిస్టర్డ్ కార్యాలయం మరియు భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో శాఖలు (ఇకపై "MAHOFIN" సూచించబడతాయి) కంపెనీల చట్టం, 1956 క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకపై చట్టంగా సూచిస్తారు) సెక్షన్ 2లోని సబ్-సెక్షన్ (1) యొక్క క్లాజ్ (m) యొక్క సబ్-క్లాజ్ (iv) ప్రకారం ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్. నోటిఫికేషన్ నంబర్ S.O 3466 (E) తేదీ 18 డిసెంబర్, 2015 భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ జారీ చేసిన ప్రకారం నిర్మాణం కోసం రుణాలను అడ్వాన్సింగ్ చేసే వ్యాపారాన్ని మరియు / లేదా నివాస గృహాల కొనుగోలు నిర్వహిస్తోంది మరియు దిగువ పేర్కొన్న చార్ట్‌లోని కాలమ్ నం. 2లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత / సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణం పొందారు మరియు MAHOFN సెక్యూర్డ్ క్రెడిటార్ అయినందున SARFAESI చట్టం ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 2తో చదవబడిన ఈ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా ఈ క్రింద పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలను పిలుస్తూ, నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తదుపరి వడ్డీతో నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది. కానీ వివిధ కారణాల వల్ల వారిలో కొందరికి నోటీసులు అందజేయబడలేదు. దానితో పాటు క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కోసం, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా చెప్పబడిన రుణగ్రహీతలకు తెలియజేయబడుతోంది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | NPA తేదీ | నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1. | చిర్ర తిరుపతి చిర్ర శ్రావణి తిరుపతి మోదెం /MO10COLONS 000005011903/ వరంగల్ | తిమ్మాపూర్ (గ్రా), ఎల్కతుర్తి (మం) వరంగల్ అర్బన్ జిల్లా, తెలంగాణ-505476 వద్ద సర్వే నం: 16/ఎ లోని 125.00 చ.గజాలు (లేదా) 104.516 చ.మీటర్లలోని జి.పి. ఇంటి నం. 3-14 ఉన్న ఇల్లు. తూర్పు- మండల్ పరిషత్ ప్రైమరీ స్కూల్, పడమర- ఆర్ & బి రోడ్, దక్షిణం: సిసి రోడ్, ఉత్తరం- వడ్లకొండ శ్రీరామ్ ఇల్లు | 15-07-2025 | 18-07-2025 & రూ. 904999/- |

అందువల్ల, పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోపు సంబంధిత రుణగ్రహీత / సహ-రుణగ్రహీతకు సంబంధించి, పైన చూపిన విధంగా బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా వారిని కోరడం జరుగుతుంది.సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత తదుపరి వడ్డీతో పాటు బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, పైన వివరించిన విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చేయడం కోసం U/S 13(4)ని MAHOFIN పైన వివరించిన ఆస్తులపై చర్యలు తీసుకోవలసి ఉంటుంది. కింద సూచించిన విధంగా ఇతర పద్ధతులలో నోటీసు సేవ కోసం కూడా తదుపరి చర్యలు తీసుకోబడుతున్నాయి. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8)లో పబ్లిక్ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా బదిలీ చేయడానికి నోటీసును ప్రచురించే తేదీకి ముందు ఏ సమయంలోనైనా MAHOFIN ద్వారా అయ్యే ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించిన తర్వాత పేర్కొన్న తనఖా రీడీమ్ చేయబడుతుందని మీరు గమనించాలి. SARFAESI చట్టం యొక్క S- 13 (13) ప్రకారం, మీరు సెక్యూర్డ్ ప్రాపర్టీలను ఏ పద్ధతిలోనైనా అమ్మకం, లీజు లేదా మరే ఇతర పద్ధతిలో బదిలీ చేయకుండా మరియు/లేదా వ్యవహరించకుండా నిరోధించబడ్డారని గుర్తుంచుకోండి.

తేదీ: 12 ఆగస్టు 2025 | ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
శాస్త్రీ రోడ్ బ్రాంచ్ (20165) పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
e-mail:sbi.20165@sbi.co.in

ఈ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద బ్యాంక్‌కు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకం)

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శాస్త్రీ రోడ్ బ్రాంచ్ (20165) పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు, SERFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద జారీచేసిన నోటీస్‌కు అనుగుణంగా దిగువ పేర్కొన్న ఆస్తులను స్వాధీన పరచుకున్నారు. దిగువ ఋణ ఖాతాకు చెందిన ఆస్తులను **"ఎలా ఉన్నది అలా"** ప్రతిపాదికన మరియు **"అక్కడ ఏది ఉంటే అదే"** ప్రాతిపదికపై ఆస్తిని (SERFAESI చట్టం 2002 క్రింద) ఈ వేలం పద్ధతిలో ఆస్తిని విక్రయించుట ద్వారా బ్యాంక్ బకాయి రాబట్టవలెనని దిగువ సంతకం దారు ప్రతిపాదించుచున్నారు.

**ఋణగ్రహీత'ల పేరు : శ్రీ వేములపల్లి శ్రీనివాస్, తండ్రి: సత్యనారాయణ మరియు శ్రీమతి వేములపల్లి నాగలావణ్య, భర్త: శ్రీ వేములపల్లి శ్రీనివాసరావు, డోర్ నెం. ఎఫ్-22, "ఎ" కాలనీ, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.**

1) అకౌంట్ నెంబర్లు : **38165044336, 41883189234, 38220893977**

2) ఆస్తి విక్రయించి వసూలు చేయవలసిన సొమ్ము: ది. **15-10-2024** నాటికి **రూ. 34,00,677/- (రూపాయలు. ముప్పై నాలుగు లక్షల ఆరు వందల డెబ్బై ఏడు మాత్రమే)** (I) హోమ్ లోన్ మొత్తం: **రూ. 30,16,518/- (రూపాయలు ముప్పై లక్షల పదహారు వేల ఐదు వందల పద్దెనిమిది మాత్రమే)** (II) ఇన్‌స్టా హోమ్ టాప్‌అప్ లోన్ మొత్తం **రూ. 2,24,803/- (రూపాయలు. రెండు లక్షల ఇరవై నాలుగు వేల ఎనిమిది వందల మూడు మాత్రమే) సురక్ష మొత్తం రూ. 1,59,336/- (రూపాయలు. ఒక లక్ష యాభై తొమ్మిది వేల మూడు వందల ముప్పై ఆరు మాత్రమే)** మరియు ఇతర ఖర్చులు.

3) డిమాండ్ నోటీసు తేది : **15-10-2025.**

**ఆస్తి షెడ్యూలు (పత్రాల ప్రకారం)**

**"సిల్వర్ స్ప్రింగ్స్"** యొక్క 3వ అంతస్తులో ఆర్.సి.సి. పిల్లర్స్ మరియు పైకప్పు కలిగిన ఫ్లాట్ నెం: 302 తో పూర్తిగా సిద్ధంగా ఉన్న నివాస యూనిట్ (ఫ్లాట్) 49.09 చదరపు గజాల విస్తీర్ణంలో విభజించబడని భూమితో నిర్మించబడింది, ఇందులో 1104.00 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా ఉంది. 80.00 చదరపు అడుగుల కార్ పార్కింగ్ ప్రాంతంతో సహా. **శ్రీమతి వేములపల్లి నాగ లావణ్య, భర్త: వేములపల్లి శ్రీనివాసరావు,** రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం: 836/2019 తేదీ 16.02.2019 ఎస్ఆర్ఓ కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

**సరిహద్దులు: తూర్పు:** కారిడార్, **పశ్చిమం:** ఓపెన్ టు స్కై, ఉత్తరం: లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, **దక్షిణం:** మెట్లు మరియు ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర: **రూ. 29,03,600/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల మూడు వేల ఆరు వందల మాత్రమే)**
ధారావత్తు: **రూ.2,90,360/- (అక్షరాల రెండు లక్షల తొంభై వేల మూడు వందల అరవై మాత్రమే)**
ఈ-వేలం తేదీ: **15-09-2025**
సమయం: **సాయంత్రం 4.00 గం॥ల నుండి సాయంత్రం 5-00 గం॥ల వరకు**
చెల్లింపులు: **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శాస్త్రీ రోడ్ బ్రాంచ్ (20165), పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా** పై డి.డి. ని చెల్లించగలరు.
బిడ్ పెంపుదల: **రూ. 10,000/-** (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే
**ప్రతి 5 నిమిషాల గరిష్టంగా అపరిమిత పొడిగింపుకు లోబడి)**

**నియమ నిబంధనలు**

1) ఈ-వేలం ఆన్‌లైన్‌లో **'ఎలా ఉన్నది అలా"** ప్రాతిపదికన మరియు **"అక్కడ ఏది ఉంటే అదే" ప్రాతిపదిక"**న నిర్వహించబడును. ఈ-వేలం బ్యాంక్‌చే ఆమోదించబడిన సర్వీస్ ప్రొవైడర్ పోర్టల్‌లో www.bankeauctions.com నందు నిర్వహించబడును. ఈ-వేలం బ్యాంక్‌చే టెండర్ల డాక్యుమెంట్ సంబంధించిన ఆన్‌లైన్ బిడ్ ఫామ్ డిక్లరేషన్ ఆన్‌లైన్ వేలం యొక్క నియమాలు, నిబంధనలకు (ఎ) C1auctioners limited. https://www.bankeauctions.com (బి) www.sbi.co.in ను సందర్శించగలరు.

2) ఆసక్తి గల బిడ్డర్లు దయచేసి ఆస్తిని తనఖీ చేయుటకు మరియు ఈ-వేలం యొక్క ఇతర వివరములకు బ్రాంచ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శాస్త్రీ రోడ్ బ్రాంచ్ (20165) పాల్వంచ, సెల్ నెం. **9381287255, 8790945458, 9676719185** ను సంప్రదించగలరు.

**గమనిక : ఒకవేళ పైన పేర్కొనబడిన ఈ-వేలం తేదీ నాటికి బకాయిలు చెల్లించకపోతే ఋణం యొక్క ఋణగ్రహీతలకు/హామీదారులకు ఇది ఈ-వేలం యొక్క అమ్మకం గురించి చివరి నోటీసుగా భావించగలరు.**

తేదీ: 12-08-2025
స్థలం: పాల్వంచ
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## సమస్యల పరిష్కారంలో పట్టువిడుపులు ఉండాలి

హైదరాబాద్,ఆగస్ట్11(సాక్ష్యం): తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఉన్న సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పట్టువిడుపులతో ఉండాలని నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతినిధులకు మంత్రి సూచించారు. ఒకరి ఇబ్బందులను మరొకరు అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి కమిటీ- ఏర్పాటు- చేసుకోవాలని.. నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతినిధులు మంగళవారం మరోసారి చర్చించుకోవాలని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని దిల్ రాజుకు మంత్రి సూచించారు. సినీ కార్మికుల వేతనాలు పెంచాలని గత కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఫిల్మ్ ఫెడరేషన్ షూటింగ్‌లను నిలివేస్తున్నట్లు- నిర్ణయం తీసుకుంది. ఈ విషయంపై సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. పని చేస్తూనే తమ డిమాండ్లను నెరవేర్చుకోవాలి కానీ, షూటింగ్‌లను నిలిపివేయడం సరైనది కాదని ఆయన అన్నారు. సోమవారం ఫిల్మ్ ఫెడరేషన్ ప్రతినిధులు, నిర్మాత, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజుతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో నిర్మాతలు సుప్రియ, జెమిని కిరణ్, దామోదర్ ప్రసాద్ ఉన్నారు. పరిశ్రమలో నెలకొన్న తాజా పరిస్థితులపై సమావేశంలో చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఎస్ఎల్బీసీ టన్నెల్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం తన మీద కోపం ఎస్ఎల్‌బిసి మీద చూపిస్తుందని ఆరోపించారు. ఇది కూలిపోవాలని కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో క్షుద్ర పూజలు చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. 43 కిలోమీటర్లు ఉన్న ఈ టన్నెల్ ఓ అద్భుతమని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ కట్టిన కాళేశ్వరం అసలు అద్భుతమే కాదని విమర్శించారు. కాళేశ్వరం నివేదిక రావడంతో.. బీఆర్ఎస్ నాయకులు నోళ్లు మెదపడం లేదని పేర్కొన్నారు. నివేదికతో బీఆర్ఎస్ బాగోతం బట్టబయలైందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు నమ్మకం పోయిందని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేసిందని ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టడానికి బీఆర్ఎస్ నాయకులు కల్లిబొల్లి మాటలు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌పై నమ్మకంతోనే ప్రజలు ఎన్నికల్లో గెలిపించారని స్పష్టం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

కెనరా బ్యాంక్
A Government of India Undertaking
सिंडिकेट Syndicate
ఎస్ఏఎం బ్రాంచ్
స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్,
టిఎస్ఆర్ కాంప్లెక్స్, 2వ అంతస్తు, 1-7-1, ఎస్‌పి రోడ్, సికింద్రాబాద్-500003
మొబైల్ నం: 9885660606/9963737045 ఇ-మెయిల్: cb7619@canarabank.com

Ref: 7619-TRANSSTROY-SALE NOTICE-2025
**అమ్మకపు నోటీసు**
తేది: 11.08.2025

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)లోని రూల్ 8 (6) R/W రూల్ 9(1)కి సంబంధించిన నిబంధనతో చదవబడిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 అమలు కింద స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ నోటీసు

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి తెలియజేయునది ఏమనగా, **మెస్సర్స్ ట్రాన్స్‌స్ట్రాయ్ (ఇండియా) లిమిటెడ్ (లిక్విడేషన్ కింద కంపెనీ) రిజిస్టర్డ్ ఆఫీస్/అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్:** కార్పొరేట్ ఆఫీస్. 8-3-833-104, మెయిన్ రోడ్, కమలాపురి కాలనీ, హైదరాబాద్, 500073 & రిజిస్టర్డ్ ఆఫీస్ ఇం. నెం. 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007, ప్లాట్ నెం. 201, 202A & 202B, గుట్టల బేగంపేట, కావూరి హిల్స్, హైదరాబాద్-500081 ప్రధాన కార్యాలయం: 8-2-293/82/A/61/1, P No. 60 & 61, A.R No.1 & 5, జూబ్లీ హిల్స్, కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, హైదరాబాద్ 500033, శ్రీ **శ్రీధర్ చెరుకూరి, (ట్రాన్స్‌స్ట్రాయ్ ఇండియా లిమిటెడ్ యొక్క పూర్వ ఛైర్మన్ & ఎండి & గ్యారంటర్)** తండ్రి శ్రీ **చెరుకూరి జగన్నాథ రావు,** R/o ఫ్లాట్ నెం. 202, శారద రెసిడెన్సీ, రోడ్ నెం. 12, బంజారా హిల్స్, హైదరాబాద్-500034, **శ్రీమతి R లీలా కుమారి** మరణించినప్పటి నుండి (గతంలో డైరెక్టర్/గ్యారంటర్) LRల ద్వారా ఈ క్రింది వారు ప్రాతినిధ్యం వహిస్తున్నారు: **శ్రీ R సాంబశివరావు** (LRగా భర్త) H నం: 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, **శ్రీమతి మార్ని దేవికా రాణి** (LRగా కూతురు) **భర్త శ్రీ నారాయణ చౌదరి,** ఇం.నం. 5-91-125, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522007, **శ్రీమతి ముత్తవరపు లక్ష్మి** (కుమార్తె LR) W/o **శ్రీనివాస బాబు,** H. నం: 5-91-125, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్ - 522007 శ్రీ **రాయపాటి రంగారావు (ఎల్ఆర్‌గా కొడుకు)** తండ్రి **శ్రీ ఆర్ సాంబశివరావు,** హెచ్ నెం: 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522007 వారు తీసుకున్న రుణాల బకాయిల చెల్లింపునకు సంబంధించి **రూ. 1.671,82,58,985.71 (రూపాయలు ఒక వేయి ఆరు వందల డెబ్బై ఒక కోట్ల ఎనభై రెండు లక్షల యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల ఎనభై ఐదు మరియు డెబ్బై ఒక పైసలు మాత్రమే) (30/09/2024 నాటికి కాంట్రాక్చువల్ బకాయిలు) ప్లస్ 01.10.2024** నుండి విధించని వడ్డీ రాబట్టుకునేందుకు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, క్రింద వివరించిన స్థిరాస్తిని సికింద్రాబాద్‌లోని కెనరా బ్యాంక్, లార్జ్ కార్పొరేట్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి నిర్మాణాత్మక స్వాధీనాన్ని చేసుకోవడం జరిగింది, దానిని తరువాత ఫాలోఅప్ కోసం లార్జ్ కార్పొరేట్ బ్రాంచ్ నుండి సికింద్రాబాద్‌లోని స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్‌కు బదిలీ చేయడం జరిగింది, **దీనిని 28.08.2025న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా", "ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగా", "ఏదయితే ఉందో అది" ప్రాతిపదికన ఇ వేలం నిర్వహించడం ద్వారా అమ్మడం జరుగుతుంది.**

**వేలం తేదీ & సమయం: 28.08.2025, ఉ॥ 11:30 గం॥ల నుండి మ॥ 12:30 గం॥ల వరకు**
(విక్రయం ముగిసే వరకు ఒక్కొక్కటి 10 నిమిషాల వ్యవధితో అపరిమిత పొడిగింపుతో)
ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ 27.08.2025 సాయంత్రం 5:00 గంటలకు లేదా అంతకు ముందు డిపాజిట్ చేయాలి

**వివరాలు మరియు స్థిరాస్తుల పూర్తి వివరణ**

**లాట్ నం.1 i). తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, దుర్గానగర్ కాలనీ పంజాగుట్టలో మున్సిపల్ నం. 6-3-900/6 to 9 శ్రీమతి ఆర్. లీలా కుమారి పేరు మీద ఉన్న డా. నెం.1736/02 ప్రకారం వీరు క్యాసల్ రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం.203లోని 1400 చదరపు అడుగుల విస్తీర్ణంలో మరియు సెల్లార్‌లో 100 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక కార్ పార్కింగ్‌తో పాటు 1050 చదరపు గజాల స్థలంలో 40 చదరపు గజాల భూమిని విభజించని వాటాతో పాటు**

**ii). హైదరాబాద్‌లోని దుర్గానగర్ కాలనీ పంజాగుట్టలో మున్సిపల్ నం. 6-3-900/6 to 9 శ్రీమతి ఆర్.లీలా కుమారి పేరు మీద ఉన్న డాక్యుమెంట్ నెం.1735/02 ప్రకారం వీరు క్యాసల్ రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.204, 100 చదరపు అడుగుల విస్తీర్ణంలో 1400 చదరపు అడుగుల విస్తీర్ణంలో, సెల్లార్‌లో ఒక కార్ పార్కింగ్ స్థలం, 1050 చదరపు గజాల స్థలంలో 40 చదరపు గజాల భూమిని విభజించని వాటాతో సహా**

**రిజర్వ్ ధర: రూ. 1,53,00,000/- ఇ.ఎం.డి: రూ. 15,30,000/- బిడ్ మల్టిపుల్స్ : రూ. 50,000/-**

**లాట్ నెం.2. I) డాక్ నంబర్ 5881/2003 ద్వారా శ్రీమతి ఆర్. లీలా కుమారి పేరిట ఉన్న గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిమితుల్లోని గుంటూరు గ్రామంలోని బేరింగ్ డి.ఓ 7/సి Ac.5.87 సెంట్లు, వెంకటేశ్వర ఎస్టేట్‌లు ఫ్లోర్ ఏరియా 1 లోని 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్లలో 64 చదరపు గజాలు లేదా 53.51 చదరపు మీటర్లు లేదా విభజించలేని వాటా మరియు నాల్గవ అంతస్తు యొక్క దక్షిణ భాగంలో 1970 చదరపు అడుగుల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా తో పాటు మరియు ఈజ్‌మెంట్ మరియు అపుర్‌టెనెన్సస్ హక్కులతో సహా సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో**

**ii) డాక్యుమెంట్ నంబర్ 5882/2003 ద్వారా శ్రీమతి ఆర్. లీలా కుమారి పేరిట గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిమితుల్లోని గుంటూరు గ్రామంలోని బేరింగ్ D.o 7/c Ac.5.87 సెంట్లు, వెంకటేశ్వర ఎస్టేట్‌లు ఏరియా 2 లోని 1328.13 చదరపు గజాలలో 26 చదరపు గజాలు లేదా 21.74 చదరపు మీటర్లు లేదా 1110.38 చదరపు మీటర్లు అవిభక్త, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా మరియు నాల్గవ అంతస్తులో 1000 చదరపు అడుగుల RCC ప్లింత్ ఏరియా తో ఉన్న 2 అంతస్తుతో పాటు మరియు ఈజ్‌మెంట్ మరియు అపుర్‌టెనెన్సస్ హక్కులతో సహా సాధారణ ఉమ్మడి హక్కులతో.**

**iii) డాక్యుమెంట్ నంబర్ 5880/2003 ద్వారా శ్రీమతి ఆర్. లీలా కుమారి పేరిట గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిమితుల్లోని గుంటూరు గ్రామంలోని బేరింగ్ డి.ఓ 7/సి Ac.5.87 సెంట్లు, వెంకటేశ్వర ఎస్టేట్‌లు మరియు ఫ్లోర్ ఏరియా 4 లోని 1328.13 చదరపు గజాలలో లేదా 1110.38 చదరపు మీటర్లు 48 చదరపు గజాలు లేదా 40.13 చదరపు మీటర్లు అవిభక్త, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా మరియు నాల్గవ అంతస్తులో 1442 చదరపు అడుగుల RCC ప్లింత్ ఏరియా తో ఉన్న ఈజ్‌మెంట్ మరియు అపుర్‌టెనెన్సస్ హక్కులతో సహా సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో.**

**iv) డాక్యుమెంట్ నంబర్ 5883/2003 ప్రకారం శ్రీమతి ఆర్. లీలా కుమారి పేరిట ఉన్న గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిమితుల్లోని గుంటూరు గ్రామంలోని బేరింగ్ డి.ఓ 7/సి Ac.5.87 సెంట్లు, వెంకటేశ్వర ఎస్టేట్స్ ఫ్లోర్ ఏరియా 5 లోని 1328.13 చదరపు గజాలలో లేదా 1110.38 చదరపు మీటర్లలోని 32 చదరపు గజాలు లేదా 26.75 చదరపు మీటర్లు విస్తీర్ణంలో ఉన్న విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా మరియు నాల్గవ అంతస్తులో 952 చదరపు అడుగుల RCC ప్లింత్ ఏరియా తో ఉన్న ఈజ్‌మెంట్ మరియు అపెర్టెనెన్స్ హక్కులతో సహా సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు.**

**రిజర్వ్ ధర: రూ. 2,41,00,000/- ఇ.ఎం.డి: రూ. 24,10,000/- బిడ్ మల్టిపుల్స్ : రూ. 50,000/-**

**లాట్ నెం. 3. I) డాక్యుమెంట్ నెం. 6070/03 ద్వారా శ్రీ ఆర్. ఆర్. రంగారావు పేరు మీద గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిమితులలోని గుంటూరు గ్రామంలోని బేరింగ్ D.o 7/c Ac.5.87 సెంట్లు, వెంకటేశ్వర ఎస్టేట్‌లు 1328.13 చదరపు గజాలలో లేదా 1110.38 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 62 చదరపు గజాలు లేదా 51.84 చదరపు మీటర్లు ఉన్న విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా మరియు దిగువ గ్రౌండ్ ఫ్లోర్ యొక్క దక్షిణ భాగంలో 2044 చదరపు అడుగుల RCC ప్లింత్ ఏరియా తోఉన్న 1 ఫ్లోర్ ఏరియాతో పాటు మరియు సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు ఈజ్‌మెంట్ మరియు అపెర్టెనెన్స్ మొదలైన వాటితో సహా (మునిసిపల్ అసెస్‌మెంట్ నెం. 51223/N)**

**ii) డాక్యుమెంట్ నెం. 6071/03 ద్వారా శ్రీ ఆర్. ఆర్. రంగారావు పేరిట గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిమితుల్లోని గుంటూరు గ్రామంలోని బేరింగ్ D.o 7/c Ac.5.87 సెంట్లు, వెంకటేశ్వర ఎస్టేట్‌లు మరియు 1328.13 చదరపు గజాలలో లేదా 1110.38 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 50 చదరపు గజాలు లేదా 41.81 చదరపు మీటర్లు ఉన్న విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించబడని వాటా మరియు దిగువ గ్రౌండ్ ఫ్లోర్ యొక్క దక్షిణ భాగంలో 1660 చదరపు అడుగుల RCC ప్లింత్ ఏరియా తో ఉన్న ఫ్లోర్ ఏరియా 2 తో పాటు సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు ఈజ్‌మెంట్ మరియు అపెర్టెనెన్స్ మొదలైన వాటితో సహా (మునిసిపల్ అసెస్‌మెంట్ నం. 51223/N).**

**iii) డాక్యుమెంట్ నెం.6072/03 ద్వారా శ్రీ ఆర్. ఆర్. రంగారావు పేరు మీద గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిమితుల్లోని గుంటూరు గ్రామంలోని బేరింగ్ D.o 7/c Ac.5.87 సెంట్లు, వెంకటేశ్వర ఎస్టేట్‌లు 1328.13 చదరపు గజాలలో లేదా 1110.38 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 45 చదరపు గజాలు లేదా 37.62 చదరపు మీటర్లు ఉన్న విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించబడని వాటా మరియు దిగువ గ్రౌండ్ ఫ్లోర్ యొక్క దక్షిణ భాగంలో 1660 చదరపు అడుగుల RCC ప్లింత్ ఏరియా తో ఉన్న ఫ్లోర్ ఏరియా 3తో పాటు మరియు సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు ఈజ్‌మెంట్ మరియు అపెర్టెనెన్స్ మొదలైన వాటితో సహా (మునిసిపల్ అసెస్‌మెంట్ నం. 51223/N).**

**iv) డాక్యుమెంట్ నెం.6073/03 ద్వారా శ్రీ ఆర్. ఆర్. రంగారావు పేరిట గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిమితుల్లోని గుంటూరు గ్రామంలోని బేరింగ్ D.o 7/c Ac.5.87 సెంట్లు, వెంకటేశ్వర ఎస్టేట్‌లు 1328.13 చదరపు గజాలలో లేదా 1110.38 చదరపు మీటర్ల 62 చదరపు గజాలు లేదా 52.26 చదరపు మీటర్లు విస్తీర్ణంలో ఉన్న విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా మరియు దిగువ గ్రౌండ్ ఫ్లోర్ యొక్క దక్షిణ భాగంలో 2066 చదరపు అడుగుల RCC ప్లింత్ ఏరియా తో ఫ్లోర్ ఏరియా 4తో పాటు మరియు సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు ఈజ్‌మెంట్ మరియు అపెర్టెనెన్స్ మొదలైన వాటితో సహా (మునిసిపల్ అసెస్‌మెంట్ నం. 51223/N).**

**రిజర్వ్ ధర: రూ. 3,28,00,000/- ఇ.ఎం.డి: రూ. 32,80,000/- బిడ్ మల్టిపుల్స్ : రూ. 50,000/-**

*** బ్యాంకుకు తెలిసినంత వరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేవు. అయితే, ఉద్దేశించిన బిడ్డర్లు వేలానికి ఉంచిన ఆస్తుల అప్పులు, టైటిల్ మరియు ఆస్తిని ప్రభావితం చేసే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు/వాటి గురించి బిడ్ సమర్పించే ముందు వారి స్వంత స్వతంత్ర విచారణ చేసుకోవాలి.**

**అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లేదా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌సైట్: https://baanknet.com లో అందించిన "ఇ-వేలం" లింక్‌ను చూడండి లేదా కెనరా బ్యాంక్, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్‌లోని చీఫ్ మేనేజర్/ శ్రీ V సందీప్ కుమార్ గౌడ్, ఫోన్: మొబైల్ నంబర్: 9885660606/9963737045 ఏదైనా పని దినంలో కార్యాలయ వేళల్లో సంప్రదించవచ్చు.**

**ఇతర నిబంధనలు మరియు షరతులు:** ఎ. వేలం/బిడ్డింగ్ https://baanknet.com వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా మాత్రమే జరుగుతుంది. ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలో పాల్గొనే ముందు బిడ్డర్లు వివరణాత్మక నిబంధనల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలి. బి. బిడ్‌ను సమర్పించే ముందు ఆస్తి మరియు స్పెసిఫికేషన్ గురించి తనిఖీ చేసి తమను తాము సంతృప్తి పరచుకోవడం బిడ్డర్ల బాధ్యత. 26.08.2025న ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల మధ్య అధీకృత అధికారితో ముందస్తు అనుమతితో ఆస్తిని తనిఖీ చేసుకోవచ్చు. సి. ఆస్తిని రిజర్వ్ ధర కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తారు మరియు పాల్గొనే బిడ్డర్లు వేలం ప్రక్రియలో తమ ఆఫర్‌ను మరింత మెరుగుపరచుకోవచ్చు. డి. రిజర్వ్ ధరలో 10% EMD మొత్తాన్ని M/s PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (Baanknet.com) పోర్టల్ యొక్క ఇ-వాలెట్ లో నేరుగా లేదా దానిలోని చలాన్‌ను జనరేట్ చేయడం ద్వారా 27.08.2025 సాయంత్రం 5:00 గంటలకు లేదా అంతకు ముందు RTGS/NEFT ద్వారా ఇఎండిని ఖాతా వివరాలలో జమ చేయాలి. మరిన్ని వివరాలు/రిజిస్ట్రేషన్ కోసం ఉద్దేశించిన బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ M/s PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (Baanknet.com) వెబ్‌సైట్: https://baanknet.com కాంటాక్ట్ నంబర్: 8291220220 మరియు ఇ-మెయిల్:support.baanknet@psballiance.com ని సంప్రదించాలి. ఇ. విఫలమైన బిడ్డర్ డిపాజిట్ చేసిన EMD వారికి తిరిగి చెల్లించబడుతుంది. ఇఎండికి ఎటువంటి వడ్డీ ఉండదు. ఎఫ్. ఉద్దేశించిన బిడ్డర్లు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను సంప్రదించాలి. (Baanknet.com) వెబ్‌సైట్: https://baanknet.com కాంటాక్ట్ నంబర్: 8291220220, మరియు ఈ-మెయిల్: support.baanknet@psballiance.com జి. పైన పేర్కొన్న విధంగా వేలం రిజర్వ్ ధర వద్ద ప్రారంభమవుతుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను రూ.50,000/- గుణిజాలలో మెరుగుపరచుకోవాలి. "ఆన్‌లైన్" వేలం ముగిసిన తర్వాత అత్యధిక బిడ్‌ను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ) సమర్పించిన బిడ్డర్‌ను విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటిస్తారు. సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా ధృవీకరణకు లోబడి, విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అమ్మకం నిర్ధారించబడుతుంది. హెచ్. విజయవంతమైన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించిన వెంటనే అమ్మకపు ధరలో 25% (ఇప్పటికే చెల్లించిన ఈఎండీతో సహా) జమ చేయాలి మరియు మిగిలిన మొత్తాన్ని సెక్యూర్డ్ క్రెడిటర్ అమ్మకం నిర్ధారించిన తేదీ నుండి 15 రోజుల్లోపు చెల్లించాలి. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధర చెల్లించడంలో విఫలమైతే, అతను చేసిన డిపాజిట్‌ను అధీకృత అధికారి ఎటువంటి నోటీసు లేకుండా జప్తు చేస్తారు మరియు ఆస్తిని వెంటనే మళ్ళీ అమ్మకానికి ఉంచుతారు. ఐ. రూ. 50.00 లక్షలు (రూపాయలు యాభై లక్షలు) మరియు అంతకంటే ఎక్కువ అమ్మకపు ఆదాయంలో, విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ఆదాయంపై 1% రేటుతో టిడిఎస్ తగ్గించి, టిడిఎస్ సర్టిఫికేట్ యొక్క అసలు రశీదును బ్యాంకుకు సమర్పించాలి. జె. వర్తించే విధంగా రవాణా, స్టాంప్ డ్యూటీ/జిఎస్‌టి రిజిస్ట్రేషన్ ఛార్జీలు మొదలైన అన్ని ఛార్జీలను విజయవంతమైన బిడ్డర్ మాత్రమే భరించాలి. విజయవంతమైన బిడ్డర్ చట్టబద్ధమైన/చట్టవిరుద్ధమైన బకాయిలు, పన్నులు, రేట్లు మొదలైనవి ఏవైనా ఉంటే వాటిని కూడా భరించాలి. కె. ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం యొక్క నిబంధనలు మరియు షరతులను వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి లేదా మార్చడానికి అధీకృత అధికారికి హక్కు ఉంది. ఎల్. ఒరిజినల్ టైటిల్ డీడ్స్ నంబర్ 5880/2003, 5882/2003, 5883/2003 పోయాయి/పోగొట్టుకోవడం జరిగింది. దీని గురించి నారాయణగూడ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ దాఖలు చేయబడింది మరియు నారాయణగూడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జారీ చేసిన సర్టిఫికేట్ ప్రకారం, 30-07-2018 తేదీ నంబర్ 1520345300718 ప్రకారం, ఆ డీడ్‌లు జాడ తెలియడం లేదు.

**ప్రత్యేక సూచన/జాగ్రత్త:** చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. అటువంటి సందర్భాలలో బిడ్డర్ లేదా విక్రేత నుండి ఏవైనా లోపాలు/వైఫల్యం (ఇంటర్నెట్ వైఫల్యం, పవర్ ఫెయిల్యూర్ మొదలైనవి) జరిగితే కెనరా బ్యాంక్ లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్‌లు అవసరమైన అన్ని ఏర్పాట్లు/ప్రత్యామ్నాయాలు, బ్యాకప్, పవర్ సప్లై మరియు అవసరమైనవి వంటివి చేయాలని అభ్యర్థించారు, తద్వారా వారు అటువంటి పరిస్థితిని రాకుండా చూసుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలుగుతారు.

తేదీ: 11.08.2025 ప్రదేశం: సికింద్రాబాద్
అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## ప్రతి బాలుడుని తప్పనిసరిగా స్కూల్ కి పంపాలి

### – స్కోప్ సోషల్ మోటివేటర్ బి నరసింహా రాజు

చౌటుప్పల్ ఆగస్టు 11 (సాక్ష్యం )

పతి బాలుడిని తప్పనిసరిగా స్కూలుకు పంపాలని స్కోప్ సోషల్ మోటిలైజర్ బి నరసింహా రాజు అన్నారు.బీహార్, ఝూర□ండ్, చత్తీస్గడ్ , మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వలస కార్మికుల పిల్లలను సోమవారం స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలం కుంట్ల గూడెం



గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారాజు మాట్లాడుతూ.. వలస కార్మికుల పిల్లలు ఇటుక బట్టీలలో పనులు చేస్తున్నారని, బలపం పట్టి చేతితో పలుగు పారా పట్టిస్తూ బాల కార్మికులగా చేస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో వారిని బడిబాట పట్టించడమే స్కోప్ సంస్థ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఎక్కడైనా వలస కార్మికుల పిల్లల ను తమ ఆర్థిక ప్రలోభాల కోసం బాల కార్మికులుగా తయారు చేస్తే అది చట్టరీత్య నేరమని తెలిపారు. ఇప్పటికైనా వలస కార్మికుల పిల్లలను ఎవరైనా తమ ప్రయోజనాల కోసం పనులలో వాడుకోకుండా వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ఎండి ముజీబ్ అహ్మద్, అధ్యాపకులు పి జంగా చారి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు నాయకుడి జన్మదిన వేడుకలు

చౌటుప్పల్ ఆగస్టు 11 (సాక్ష్యం )

చౌటుప్పల్ మున్సిపాలిటీ భీఆర్ఎస్ సీనియర్ నాయకులు,రైతు సమన్వయ కమిటీ సహాయ కార్యదర్శి బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలు మున్సిపాలిటీలోని లింగారెడ్డిగూడెం గ్రామంలో రైతులు అతని అభిమానులు ఘనంగా నిర్వహించారు.ముందుగా





గజమాలతో వారిని ఘనంగా సన్మానించి వారితో కేక్ కట్ చేపించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. నా 50వ జన్మదినం సందర్భంగా నాపై ప్రేమ అభిమానాలను చూపించిన అభిమానులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఏడాది సమగ్రంగా వర్షాలు పడి రైతులు అధిక దిగుబడితో లాభాలు పొందాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో భీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తొర్పునూరి మల్లేష్ గౌడ్, తొర్పునూరి వెంకటేష్ గౌడ్, తొర్పునూరి శ్రీశైలం గౌడ్, ఉష్కాగుల శ్రీశైలం గౌడ్, సుర్కంటి శంకర్ రెడ్డి, ఉష్కాగుల మురళి, సుర్కంటి ప్రభాకర్ రెడ్డి, ఉష్కాగుల శేఖర్ గౌడ్, తొర్పునూరి శేఖర్ గౌడ్, ఆరుట్ల యాదయ్య, ఆరుట్ల నరసింహ, బోదుల రామచంద్రం, ఆరుట్ల లింగస్వామి, తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ

### డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ జయ మనోహరి

కోదాడ ఆగస్టు 11 (సాక్ష్యం):

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నెమలిపురి సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల బాలుర పాఠశాల డిప్యూటీ డిఎంలో డాక్టర్ జయ మనోహరి సోమవారం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు, ఆమె మాట్లాడుతూ అన్ని అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో,జూనియర్ కాలేజ్ లోని 1 నుండీ 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండ ల్ 400 ఎంజి మాత్రల పంపిణీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు, స్థానిక వైద్యాధికారి డాక్టర్ పుష్పలత హెచ్చ్యఓ ఉపేందర్ సిహెచ్ఓ సుమిత్ర ఇన్చార్జి ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి , యాతాకుల మధుబాబు ,మీనా కుమారి, వినోద్ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రియాంక హాస్పిటల్ ను ప్రారంభించిన చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

### సమగ్ర మహిళల ఆరోగ్య సేవనే నాకు ముఖ్యం : డాక్టర్ శ్వేతా ప్రియాంక

చౌటుప్పల్ ఆగస్టు 11 (సాక్ష్యం ): మహిళలకు అన్ని విధాలుగా అత్యంత నాణ్యమైన ఆధునిక చికిత్స



అందించడమే లక్ష్యంగా డాక్టర్ శ్వేత ప్రియాంక చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చిన్న కొండూరు రోడ్డులో గల అపోలో ఫార్మసీ పక్కకు ప్రియాంక హాస్పిటల్ ని మాజీ చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రియాంక ఆసుపత్రి ప్రజలకు ఆరోగ్యాన్ని అందిస్తూ ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలతో ప్రజలకు సేవలు అందించేందుకు ముందుకొచ్చిన డాక్టర్ శ్వేతా ప్రియాంకను ఆయన అభినందించారు. డాక్టర్ శ్వేతా ప్రియాంక మాట్లాడుతూ.. అదునాతన సాంకేతికతతో, ఆధునిక యంత్ర పరికరాలతో మహిళలకు అన్ని విధాలుగా అత్యంత నాణ్యమైన ఆధునిక చికిత్సను అందించడమే లక్ష్యంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వెనుక గత 5 సంవత్సరముల నుండి గైనకాలజిస్ట్ ప్రసూతి వైద్యురాలిగా మహిళలకు సేవలను అందిస్తున్నానని తెలిపారు.
ఈరోజు చిన్న కొండూరు రోడ్డులో గల అపోలో ఫార్మసీ పక్కకు ఆసుపత్రిని ప్రారంభించడం జరిగిందని, ఇది ప్రజలు గమనించగలరని పేర్కొన్నారు. చౌటుప్పల్ పట్టణ వ్యాప్తంగా త్రీడీ స్కానింగ్ మిషన్ సౌకర్యంతో.. సమగ్ర మహిళల ఆరోగ్య సేవలకు గాను సాధారణ తనిఖీల నుండి ప్రత్యేక చికిత్సల వరకు విస్తృత శ్రేణి స్త్రీ జననేంద్రియ సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఆసుపత్రిలోని అత్యాధునిక సౌకర్యాలు మరియు నిపుణులైన వైద్య సిబ్బంది ప్రతి రోగికి ఆమె అవసరాలకు తగిన వ్యక్తిగతీకరించిన సంరక్షణ లభించేలా



చూస్తామని తెలిపారు. ప్రారంభోత్సవ ఆఫర్ గా ఒక వారం పాటు ఉచిత ఓపిని చూడడం జరుగుతుందని అన్నారు. ఆసుపత్రి ప్రారంభ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్ బాబు, సంద గళ్ళ విజయ సతీష్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, టిడిపి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, మాజీ చౌటుప్పల్ గ్రంథాలయం చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల యేసు యాదవ్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రముఖులను డాక్టర్ శ్వేతా ప్రియాంక – సుధీర్ దంపతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ ఆగస్టు 11 (సాక్ష్యం)

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో ఉపాధి



హామీ నిధులు 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అదేవిధంగా రెడ్లకుంట గ్రామంలో దాత గంగవరపు లక్ష్మణరావు స్థలంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. నడిగూడెం మండల కేంద్రం లో పిఏసిఎస్ కార్యాలయ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గోడౌన్లను ఆమె ప్రారంభించి మాట్లాడారు. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన కు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అవినీతికి ఆస్కారం



లేకుండా అధికారులు ప్రజాప్రతినిధులు పనిచేయాలని ఆమె సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా కోటి 11 లక్షల 76 వేల రూపాయలు. 312 చెక్కులను ఎమ్మెల్యే పద్మావతి చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ వంగవీటి రామారావు కోదాడ మండల పార్టీ అధ్యక్షులు తూమటి వరప్రసాద్ రెడ్డి, గంగవరపు లక్ష్మణరావు, మాజీ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య కనగల నాగేశ్వరావు అమర్నేని వెంకటేశ్వరరావు, మదన్, మల్లెల ప్రసాద్ మాజీ ఎంపీటీసీ లిక్కి గురవమ్మ , పులిసులోచన రావు ఉపేందర్,నందుల నరసింహశాస్త్రి పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ గారు సిసి రోడ్డుకు నిధులు మంజూరు చేయండి

పర్వతగిరి (సాక్ష్యంన్యూస్ )ది:

వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే మట్టిరోడ్డుకు సిసి రోడ్డు వేయడానికి నిధులు మంజూరు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ను మండల కేంద్రానికి చెందిన రైతులు వేడుకుంటున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రం నుండి రోల్లకల్లుకు వెళ్లే బైపాస్ రోడ్డు నుండి వర్ధినేని కేశవరావు, కొల్లూరి నాగరాజు వ్యవసాయ క్షేత్రాల తూర్పు నుండి వెళ్లే మట్టి దారిని కొల్లూరు వీరయ్య వ్యవసాయ క్షేత్రం వరకు సిసి రోడ్డు వేయడానికి నిధులు మంజూరు చేయాలని రైతులు సోమవారం జరిగిన ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందించారు. దాదాపు గత 50 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన మట్టి దారి వలన బురదతో ఇబ్బందులు పడుతున్నామని అప్పుడప్పుడు మా సొంత ఖర్చులతో మొరం పోసుకొని, బురద నుండి రక్షించుకుంటూ మట్టి దారిని వినియోగించుకుంటున్నామని, గత పాలకుల సమయంలో వారి వ్యవసాయ క్షేత్రాలతో పాటు ఒంటరిగా ఉన్న గృహాలకు కూడా సిసి రోడ్లు వేసుకున్నారని వాటిని దృష్టిలో పెట్టుకొని దాదాపు పది మందికి పైగా వెళ్లే రైతుల కోసం ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు, వరి కోత మిషన్ వెళ్లడానికి దాదాపు 200 మీటర్లు గల మట్టి రోడ్డును సీసీ రోడ్డుగా చేయుటకు జిల్లా కలెక్టర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయాలని మండల కేంద్రానికి చెందిన రైతులు వర్ధినేని కేశవరావు, కొల్లూరి వీరయ్య, కొల్లూరి వెంకటమల్లు, కొల్లూరి నరేష్ తదితరులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మాలోత్ లక్ష్మి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు!

సాక్ష్యం న్యూస్,శివంపేట:

శివంపేట మండలం కేంద్రంలోని లచ్చిరెడ్డి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గల శివయ్య గూడెంలో మాలోత్ లక్ష్మి(తార) అనారోగ్యంతో మరణించిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న మండల



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, లచ్చిరెడ్డి గూడెం గ్రామ యువ నాయకుడు ఉప్పరి ఆంజనేయులు ముదిరాజ్ వారి కుటుంబాన్ని పరామర్శించి, తనవంతు తక్షణ సహాయంగా 5,000 వేల రూపాయలను వారి భర్త మాలోత్ మిత్యా కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలా హనుమంత్, అనురాధ, బల్లెల మహిపాల్ రెడ్డి, బండ ఆంజనేయులు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణతో మెరుగైన ఆరోగ్యం

**ఆరోగ్య పరిరక్షణ కు ఆల్బెండజోల్ మాత్రలు**

**విద్యార్థినీ విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి**

**పౌష్టికాహారం తీసుకోవాలి: కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్), 11 ఆగస్టు:

విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే సూక్ష్మజీవులు



(పరాన్న జీవులు) నులి పురుగులను నిర్మూలించడం అత్యంత ప్రాధాన్యత అని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల / కళాశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి లికలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....పేగుల్లో ఏర్పడే నులిపురుగుల వల్ల పిల్లల ఎదుగుదల మందగించడం, నీరసం, రక్తహీనత, చదువులో ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలతో బాధపడతారని...వీటని నివారించేందుకు ప్రభుత్వం నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తుందన్నారు. జిల్లా లో 2,11,964 మంది విద్యార్థులకు మాత్రలను వేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు పిల్లల పొట్టల్లో నులి పురుగులు చేరితే... రక్తహీనత, ఆకలి మందగించడం, విరోచనాలు, బరువు తగ్గడం సమస్యలు లాంటివి ఎదురవుతాయని.. వీటిని నివారించేందుకు ఏడాది నుండి 19 సంవత్సరాల వరకు పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలను వైద్యుల సూచన మేరకు వేసుకోవాలని కలెక్టర్ అన్నారు అపరిశుభ్రత వల్లే నులిపురుగులు సంక్రమిస్తాయని... చేతిగోర్లను శుభ్రంగా ఉంచుకోవాలని..పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవాలని విద్యార్థులకు ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు ఆల్బెండజోల్ మాత్రలు వాడటం వల్ల కడపు లో నులిపురుగులు తగ్గిపోతాయని... వీటిని నిర్మూలించడం వల్ల రక్తహీనత నియంత్రణలోకి వస్తుందని... పోషకాహార అవసరాన్ని మెరుగుపరుస్తుదన్నారు . అనంతరం కలెక్టర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలలో వంటశాల, నిత్యవసర వస్తువులు కూరగాయ, నిల్వాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా బియ్యం, ఇతర వస్తువులు భద్రపరచడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీరామ్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ అనిలా,సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి మాధురి, మలేరియా అధికారి నవ్య, ప్రోగ్రాం అధికారి హరిప్రసాద్, యూపీఎస్సీ డాక్టర్లు గౌతమ్ చారి, వినయ్ సుశీల్ , వినయ్ సుశీల్ బస్తీ దావకాన డాక్టర్లు. వంశి నారాయణ పారా మెడికల్ మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితేనేఉత్తమ ఫలితాలు వస్తాయి.!

### మండలవిద్యాధికారిబుచ్చనాయక్!

సాక్ష్యం న్యూస్,శివంపేట.

కష్టపడి చదివితేనేఉత్తమ ఫలితాలు సాధిస్తారు అని మండల విద్యాధికారి బుచ్చనాయక్ అన్నారు. సోమవారం రోజు పెద్ద గొట్టి ముక్కల ఉన్నత పాఠశాలలో అక్షర సేద్యం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజు ఆధ్వర్యంలో గత విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు కె. శ్రీవల్లి 545 మార్కులు 2000 నగదు బహుమతి, జి. పరమేశ్వరి 524 మార్కులు 1500 నగదు బహుమతి, ఎ అక్షయ 516 మార్కులు 1000 నగదు బహుమతి, జి.భానుశ్రీ 508 మార్కులు, 1000 నగదు



బహుమతి మరియు ప్రశంసా పత్రాలు శాలువాలతో సన్మానం చేశారు. అలాగే తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక సన్మానం చేశారు .ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన సుంకరి కృష్ణ ,విద్యార్థులు సన్మార్గంలో నడిచి ఉత్తమ పౌరులుగా ఎదిగి దేశ స్థాయిలో గ్రామం పేరు నిలబెట్టాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, జిఎంఆర్ ఫౌండేషన్ శ్రీనివాస్, ఫౌండేషన్ ప్రతినిధులు రవికుమార్ , వంశీ, హరిబాబు , రాజు , దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి: శ్రవణ్ కుమార్

చిట్యాల ఆగస్టు 11 (సాక్ష్యం):
సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి పి శ్రవణ్ కుమార్ అన్నారు. చిట్యాల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నాడు ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి





ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల చెప్పటాల్సిన నివారణ చర్యల పై ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి పాల్గొని మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణ గురించి చేపట్టాల్సిన పారిశుద్ధ్య పనులు గురించి అలాగే ప్రజలకు డెంగ్యూ,సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని అన్ని శాఖల అధికారులు ప్రతి గ్రామంలో మంగళవారం నుండి సర్వే చేపట్టాలని ప్రజలకు తగు జాగ్రత్తలు తెలియజేయాలని వారం రోజులు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం చేపడుతూ ప్రజలందరిని అప్రమత్తం చేయాలని పంచాయతీ కార్యదర్శులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ డి సత్యనారాయణ వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు జి మనోహర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## వట్టిమర్తి పాఠశాలను ఆకస్మీకంగా తనిఖీ చేసిన డీఈఓ బిక్షపతి

చిట్యాల ఆగస్టు 11(సాక్ష్యం):
చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నల్గొండ జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి ఆకస్మిక





తనికి చేశారు. ఉపాధ్యాయల ఎఫ్ ఆర్ ఎస్ హాజరు నమోదు పరిశీలించి హాజరు నమోదులో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ వినియోగించి బోధనాభ్యాసన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా డైరీ రాయాలని అన్నారు ఆరవ తరగతిలో విద్యార్థుల నమోదును పెంచాలని పాఠశాలలో విద్యార్థులు ఆదర్శ అని పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. అలాగే ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్ హాజరు, డైరీ,విద్యార్థుల వర్క్ బుక్ లను పరిశీలించి మూడవ తరగతి విద్యార్థులు తెలుగు ఆంగ్లం గణితం నందు విద్యార్థుల ప్రతిభను చూసి మెచ్చుకోవడం జరిగింది మిగతా తరగతిలోని విద్యార్థుల అభ్యాసన అభివృద్ధికి ప్రగతిని పెంచే విధంగా ఉపాధ్యాయ ఉపాధ్యాయుల కృషి చేయాలని విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యే విధంగా అందరూ ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని అన్నారు.

## రైళ్లలో దొంగతనాలు

### దొంగను అరెస్ట్ చేసి సొత్తు స్వాధీనం

హైదరాబాద్,ఆగస్ట్11(సాక్ష్యం): మద్యం బెట్టింగ్‌లకు అలవాటు పడి గొలుసు దొంగతానలు చేస్తున్న దొంగను పట్టుకున్నారు. అతడి నుంచి చోరీ సొత్తు చాటుకున్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న లవరాజు అనే వ్యక్తిని రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి రూ.7,70,000 విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను సికింద్రాబాద్ రైల్వే డీఎస్పీ జావెద్ మీడియాకు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లా శంఖవరం మండలం జగ్గంపేటకు చెందిన కోరుప్రోలు లవరాజు (23) మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా జీడిమెట్ల పరిధి సూరారంలో నివాసం ఉంటూ ఓ ప్రైవేటు– సంస్థలో పనిచేస్తున్నాడు. కొంతకాలంగా మద్యం, బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిస అయ్యాడు. వీటన్నింటికీ తనకు వచ్చే జీతం సరిపోకపోవడంతో దొంగతనాలకు అలవాటు– పడ్డాడు. రద్దీగా ఉన్న రైళ్లను ఎంపిక చేసుకుని మహిళల మెడలో బంగారు గొలుసులు దొంగిలించడం మొదలుపెట్టాడు. తద్వారా వచ్చిన డబ్బును బెట్టింగ్‌లో పెట్టాడు. ఈ క్రమంలో ఈ ఏడాది ఫిబ్రవరి 26న సింహపురి ఎక్స్‌ప్రెస్, ఆగస్టు 2న గౌతమి ఎక్స్‌ప్రెస్‌లో బంగారు గొలుసులు చోరీ చేశాడు. బాధితుల ఫిర్యాదులతో రైల్వే ఎస్పీ చందనాదీప్తి ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్, ఎస్సై సుబ్బారెడ్డి, ఆర్పీఎఫ్‌తో కలిసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు– చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి: (ఇంచార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (సాక్ష్యం న్యూస్):
ప్రజావాణిలో వచ్చిన ప్రజా వినతుల



దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, (ఇంచార్జి ) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోఅన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో (రెవెన్యూ )అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి గ్రీవెన్స్ లో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, ఆయన అన్నారు, ఈ సందర్భంగా బయ్యారం మండలానికి చెందిన షబీరుద్దీన్ తను ఉన్నత విద్యను చదివి ఉన్నానని బయ్యారంలో మీ సేవా ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. డోర్నకల్ మండలం ఎర్రమట్టి తండ కు చెందిన జి.పద్మ ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరారు. కేసముద్రం మండలానికి చెందిన జాహేద తన భర్త గుండెపోటు తో మరణించారని



తన పిల్లలను సాదుకోవడం ఇబ్బందిగా ఉందని తనకు వితంతు పెన్షన్ ఇప్పించాలని కోరారు. జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సెక్యూరిటీ గా విధులు నిర్వహిస్తున్నానని గత 11 నెలలుగా జీతం ఇవ్వకుండా ఉద్యోగం నుండి తీసివేసారని తనకు తన ఉద్యోగంతో పాటు జీతం ఇప్పించాలని కోరారు. ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో వివిధ శాఖలకు సంబంధించి ( 84 ) వచ్చాయి అట్టి ధరఖాస్తులను ఆయా శాఖ అధికారులకు సత్వర చర్యలకై ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ లో జెడ్.పి.సీ.ఈ.ఓ పురుషోత్తం, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, ఉద్యాన వన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న, డి.పి.ఓ హరిప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల, పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, డి.డి.గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం, ఎల్.డి.ఎం. పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, మత్స్య శాఖ అధికారి వీరన్న, మెప్మా అధికారి విజయ కలెక్టరేట్ పలు సెక్షన్ ల సూపరింటెండెంట్ లు మదన్ మోహన్, వినోద్, రాఘవరెడ్డి, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కురిచేడు గ్రామ రెవిన్యూ భూ లీలలు..ఒంగోలు కలెక్టరేట్ ముందుకు..?

**ప్రకాశంజిల్లా " గ్రీవెన్స్ సెల్ " సాక్షిగా దళితునికీ దక్కని న్యాయం..?**

**పేదోడికి రెండు సెంట్లు స్థలం ఇవ్వాలంటే సవాలక్ష సమస్యలు..?**

**అదే స్థలంలో అగ్రవర్ణాల కుటుంబంలో పలు పేర్లతో యదేచ్ఛగా ఆక్రమణ నిర్మాణాలు..?**

**ప్రత్యేక కలెక్టర్కు సైతం తప్పుడు వివరణలు ఇస్తున్న రెవిన్యూ సిబ్బంది ఒకరు..?**

**ఓ దళిత రెవిన్యూ అధికారి చేతిలో.. విలవిలలాడుతున్న దళిత కుటుంబం..?**

**ఆత్మహత్య శరణం అంటున్న స్థితిలో అండగా రంగంలోకి " పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా "..?**

**కురిచేడు రెవిన్యూ రికార్డుల లీలల పై అతి త్వరలో ఎస్సీ కమిషన్ ముందుకు..?**

**దళితుడు ఇచ్చిన ఫిర్యాదు పై కేవలం ఎఫ్ఐఆర్.. ఆపై ఆచరణ శూన్యం..?**

ఒంగోలు బ్యూరో ఇంచార్జ్, సాక్ష్యం: ప్రకాశంజిల్లా కురిచేడు మండలం కేంద్రంలో గల సర్వేనెంబర్ 246/2%ూ% లో 1.53 సెంట్లు గ్రామ రెవిన్యూ ఎఫ్ ఎల్ ఆర్ దాఖలలో పక్కాగా ప్రభుత్వ భూమి నమోదు కాబడింది. ఈ యొక్క సర్వే నంబర్ లోనే గడిచిన కొన్నేళ్లుగా రెండు సెంట్లు ప్రభుత్వ స్థలంలో కంభంపాటి మరియబాబు తన కుటుంబ సభ్యులతో చిన్నరేకుల షెడ్డు వేసుకొని, బ్రతుకుతెరువుకు ఇంటి ప్రాంగణంలో ముందు వైపు సంధ్య వాటర్ సర్వీసింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసుకొని తద్వారా వచ్చే ఆదాయంతో తన కుటుంబ పోషణను కొనసాగిస్తున్నాడు. అప్పటికే మరియ బాబు వాటర్ సర్వీసింగ్ నడుపుకుంటున్న అందుకు గడిచిన అయిదారేళ్లుగా గ్రామపంచాయితీకీ పన్నులు కూడా చెల్లిస్తూ ఉండడం జరుగుతుంది. విద్యుత్తు కలెక్షన్ వాడుకుంటూ క్రమం తప్పకుండా ప్రతి నెల విద్యుత్ బకాయిలు చెల్లిస్తూనే ఉన్నాడు. ఆనాటి నుండి నేటి వరకు తాను నివసిస్తున్న ప్రభుత్వ భూమి పై తనకు శాశ్వతంగా నివసించే హక్కుగా డీ.కే పట్టా ఇవ్వాలంటూ సంబంధిత అధికారులకుఎన్నో అర్జీలను దరఖాస్తుల రూపంలో ఇచ్చి ఉండడం జరిగింది. సరిగ్గా అదే సమయంలో ఎన్డీఏ కూటమి సర్కార్ ఆంధ్రప్రదేశ్లో అధికారంలోకి రావడంతో ఒక్కసారిగా కొందరు అగ్రవర్ణాలకు అప్పనంగా అవకాశం దొరికింది. వెంటనే సంబంధిత కొందరు రెవిన్యూ అధికారులతో చేతులు కలిపి రాత్రికి రాత్రి దోజర్లతో,ప్రోక్లైన్లతో బరితెగించి దళిత బిడ్డ అయిన మరియ బాబు కుటుంబ సభ్యుల్ని బయటకు ఈడ్చి, వారి కళ్ళముందే యంత్రాల సహాయంతో దళితుని ఇంటిని, జీవనోపాధి సామాగ్రిని ధ్వంసం చేస్తుంటే దళిత బిడ్డ భయంతో స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి సదరు అగ్రవర్ణాలలో కొందరు వ్యక్తులు అడ్డగోలు బరితెగింపు దౌర్జన్యం పై క్లుప్తంగా వివరిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసి తిరిగి వచ్చి చూసేటప్పటికి దళితుని ఉనికి ఆనవాళ్లంతా నేలమట్టమైపోయింది. ఆ క్షణం నుండి తెల్లవారే అంతవరకు ఈ యొక్క దళిత కుటుంబం రోదనతో కురిచేడు గ్రామాన్ని ఉలిక్కిపడేలా చేసింది. దళితుడైన మరియబాబు తన కుటుంబ సభ్యులతో తనకు రాత్రి జరిగిన దౌర్జన్య ఆక్రమణల పై ప్లకార్డులతో శాంతియుతంగా కురిచేడు రెవిన్యూ కార్యాలయం ఆవరణలో ప్రదర్శనతో ఫిర్యాదు చేసినప్పటికీ రెవిన్యూ నుండి చర్యలు శూన్యం. దీంతో ఈ యొక్క నిస్సహాయ దళిత కుటుంబానికి అండగా " పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా " వ్యవస్థాపకులు " పులిగుజ్జు సురేష్ " పిలుపుమేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు " కొత్తపల్లి విజయ్ కుమార్ " సంఘటనా స్థలానికి చేరుకొని తన బృందంతో వాస్తవ కోణాన్ని పరిశీలించి తక్షణమే దళిత బాధిత కుటుంబంతో సహా పోలీస్ స్టేషన్కు వెళ్లి సంబంధిత పోలీస్ శాఖ అధికారులతో సంప్రదింపులు చేసి తక్షణమే ఘటనకు కారకులైన అగ్రవర్ణాల వ్యక్తుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించడం జరిగింది. అనంతరం స్థానిక తహశీల్దార్ కు మరియు రెవిన్యూ సిబ్బందికి మరోసారి రిటర్న్ గా దళితుడైన మరియబాబుకు డీకే పట్టా మంజూరు చేయాలంటూ కోరారు. ఇక్కడి నుండే రెవిన్యూలో కొందరు అవినీతి అధికారులుకు అగ్రవర్ణాల చేతివాట ప్రదర్శనతో హుటాహుటిగా అలుపెరగని పోరాట ప్రదర్శన ప్రారంభమైంది. మొదటగా దళిత కుటుంబానికి డీకే పట్టా ఇవ్వడానికి కుదరదు అని తెగేసి చెప్పిన రెవెన్యూ అధికారులు కొందరు..నేరుగా అదే స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. మరుసటి రోజు కొందరు అగ్రవర్ణాలు వారు రెవిన్యూ అండదండలతో ప్రభుత్వం హెచ్చరిక బోర్డులను తొలగించి,నేరుగా శాశ్వత నిర్మాణాన్ని శరవేగంగా



చేపట్టడం మొదలుపెట్టారు. బాధిత దళిత బిడ్డ ఇక్కడ న్యాయం అంటూ లబోదిబోమంటూ ఇటు రెవెన్యూ,అటు పోలీస్ శాఖ అధికారుల వద్దకు కాళ్లకు చెప్పులు అరిగేలా తిరుగుతున్నప్పటికీ అక్రమార్కుల పై చర్యలు శూన్యం..పైగా సర్వేనెంబర్ 246/2%ూ% లో 1.53 సెంట్లు పక్కాగా ప్రభుత్వ భూమిగా రికార్డ్స్ లో ఉన్నప్పటికీ ఒకే అగ్రవర్ణ కుటుంబానికి చెందిన కుటుంబ సభ్యుల పేర్ల పై ఒక్కొక్కరికి మూడు, నాలుగు,ఐదు,ఏడు సెంట్లలో వారందరికీ పోరం నుండి వారసత్వంగా వచ్చిన పట్టాలు ఉన్నాయంటూ ఒకరంటే,ఈ యొక్క పట్టాలను చూసే మరొకరు నేను కొన్నాను..ఇతను దళితుడైన మరియబాబుకు అద్దెకు ఇచ్చినట్లుగా కట్టు కథ అల్లి..కాలం వెళ్ళబుచుతూ..యదేచ్ఛగా ఆక్రమించుకోవడం,ఆపై అక్రమ నిర్మాణాలను చేపట్టడం గడిచిన ఆరు నెలలుగా జరుగుతూనే వస్తుంది. దళితునికి తాను నివసిస్తున్న రెండు సెంట్లు భూమికి డీకే పట్టా ఇచ్చేందుకు సస్యమేర కుదరదంటూ లక్ష్యసాకులు చూపిన రెవిన్యూ యంత్రాంగం..?..ఇదే స్థలాన్ని నకిలీ పట్టాలు పుట్టించి,రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డులు ఎందుకు పెట్టినట్టు..? కాసులు కుమ్మరిస్తే..సామాన్యునికి ఒక న్యాయం..? అసమాన్యునికి మరొక న్యాయమా..? అంటూ సోమవారం నాడు ఒంగోలు పట్టణంలో నిర్వహించిన జిల్లా కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్ లో " పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా " రాష్ట్ర ఉపాధ్యక్షులు " కొత్తపల్లి విజయ్ కుమార్ " స్వయంగా దళిత బిడ్డ మరియబాబును తీసుకెళ్లి ఫిర్యాదు చేసినప్పటికీ స్పెషల్ కలెక్టర్ వాస్తవ కోణంలో పరిశీలనకై కురిచేడు తాసిల్దార్ కు నేరుగా చరవానిలో వివరణ కోరగా, స్పెషల్ కలెక్టర్ ను సైతం తప్పు దోవలో అసంపూర్ణంగా అర్థరహితమైన సమాచారం ఇవ్వడంతో,గ్రహించిన స్పెషల్ కలెక్టర్ కనిగిరి ఆర్డీవోకు వెళ్లి కలవండి అంటూ బాధిత కుటుంబానికి తెలపడం జరిగింది. ఆఖరికి రేపు ఆర్డీవో వద్దకు కురిచేడు గ్రామ రెవిన్యూ లీలల పై విచారణలో బట్టబయలు అయ్యే అవకాశం ఉందని " రాష్ట్ర ఉపాధ్యక్షులు " కొత్తపల్లి విజయ్ కుమార్ " ఆశాభావం వ్యక్తం చేశారు.

# డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికే ముఖ్యం

## మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు
## స్పీకర్ పరిధిలో ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం
## మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

కరీంనగర్,ఆగస్టు11(సాక్ష్యం): మేడిగడ్డ ప్రాజెక్ట్ లాంటి సంఘటనలు జరుగకుండా



జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని తెలిపారు. మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ దర్యాప్తు చేస్తోందన్నారు. ఈ కేసులో ఎవరెవరిని విచారణకి పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణలో రాజకీయ జోక్యం లేదని స్పష్టత ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌పై అధికారులే విచారణ చేస్తున్నారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్‌తో లోపాయికారిగా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. తమ మేనిఫెస్టో లోనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జ్యూడీషనల్ ఎంక్వైరీ వేస్తామని చెప్పామని.. అన్నట్లుగానే వేశామని గుర్తుచేశారు. సోమవారంమంత్రి శ్రీధర్ బాబు కరీంనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలపై తమకు నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. జంతర్ మంతర్ వద్ద తమ నిరసన ధర్నాకు బీజేపీ ఎంపీలు ఎందుకు మద్దతు పలకలేదని ప్రశ్నించారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడితే జనం నమ్ముతారా అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు ఎవరినీ పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని వెల్లడించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నిర్ణయం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తుది నిర్ణయం స్పీకర్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని తెలిపారు. రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు బీసీ బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్షకు బీజేపీ ఎందుకు మద్దతు తెలపలేదు..? ఆ పార్టీ ఎంపీలు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. అలాంటిది ఈరోజు బీసీల గురించి ప్రతిపక్షాలు మాట్లాడితే నమ్ముతారా అని అన్నారు.

## కలెక్టర్ గారు సిసి రోడ్డుకు నిధులు మంజూరు చేయండి

పర్వతగిరి (సాక్ష్యం న్యూస్ ) :
వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే మట్టిరోడ్డుకు సిసి రోడ్డు వేయడానికి నిధులు మంజూరు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ను మండల కేంద్రానికి చెందిన రైతులు వేడుకుంటున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రం నుండి రోల్లకల్లుకు వెళ్లే బైపాస్ రోడ్డు



నుండి వర్ధినేని కేశవరావు, కొల్లూరి నాగరాజు వ్యవసాయ క్షేత్రాల తూర్పు నుండి వెళ్లే మట్టి దారిని కొల్లూరు వీరయ్య వ్యవసాయ క్షేత్రం వరకు సిసి రోడ్డు వేయడానికి నిధులు మంజూరు చేయాలని రైతులు సోమవారం జరిగిన ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందించారు. దాదాపు గత 50 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన మట్టి దారి వలన బురదతో ఇబ్బందులు పడుతున్నామని అప్పుడప్పుడు మా సొంత ఖర్చులతో మొరం పోసుకొని, బురద నుండి రక్షించుకుంటూ మట్టి దారిని వినియోగించుకుంటున్నామని, గత పాలకుల సమయంలో వారి వ్యవసాయ క్షేత్రాలతో పాటు ఒంటరిగా ఉన్న గృహాలకు కూడా సిసి రోడ్లు వేసుకున్నారని వాటిని దృష్టిలో పెట్టుకొని దాదాపు పది మందికి పైగా వెళ్లే రైతుల కోసం ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు, వరి కోత మిషన్ వెళ్లడానికి దాదాపు 200 మీటర్లు గల మట్టి రోడ్డును సీసీ రోడ్డుగా చేయుటకు జిల్లా కలెక్టర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయాలని మండల కేంద్రానికి చెందిన రైతులు వర్ధినేని కేశవరావు, కొల్లూరి వీరయ్య, కొల్లూరి వెంకటమల్లు, కొల్లూరి నరేష్ తదితరులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉచిత బస్సును కూడా తట్టుకోలేక పోతున్న వైకాపా

### గతంలో ఆర్టీసిని నిర్వీర్యం చేసిన జగన్ ప్రభుత్వం
### ని ఏపీ రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

అమరావతి,ఆగస్ట్11(సాక్ష్యం): అన్ని ఒడిదొడుకులను ఓర్చుకొని కూటమి ప్రభుత్వం మహిళలకు స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామని ఏపీ రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వెల్లడించారు. అయితే దీనిని వైకాపా ఓర్చుకోలేకపోతోందన్నారు. మహిళలకు మేలు చేస్తుంటే జగన్ సొంత మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం ఆర్టీసీని విచ్ఛిన్నం చేసిందని రాంప్రసాద్‌రెడ్డి మండిపడ్డారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి తల్లికి, చెల్లికి లబ్ధి చేకూరుస్తామన్నారు. పథకం అమలుకు సంబంధించి విధివిధానాలు విడుదలైన సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు- చేస్తున్నాం. ప్రయాణికుల సౌకర్యవంతమైన ప్రయాణం కోసం సిబ్బందిని పెంచుతున్నాం. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఈ పథకం పూర్తిస్థాయిలో అమలులో ఉ ంటు-ంది. రాష్ట్రవ్యాప్తంగా పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, మెట్రో, సిటీ- ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులే 74 శాతం నడుస్తున్నాయి. వాటిలోనే ఎక్కువమంది మహిళలు ప్రయాణిస్తున్నారు. అందుకే ఆ బస్సుల్లోనే ఉచిత ప్రయాణాన్ని అమలు చేసి ఎక్కువ మందికి లబ్ధి చేకూరుస్తున్నాం. నాన్ స్టాప్, సూపర్ లగ్జరీ, ఏసీ తరహా బస్సులు పరిమిత సంఖ్యలోనే ఉన్నాయి. ఆర్టీసీ స్థితిని దృష్టిలో ఉంచుకొని, పథకం దీర్ఘకాలం నిలబడేలా ఆర్థిక సమతుల్యతతో పథకం అమలు చేస్తున్నాం. దీని ద్వారా లక్షలాది మహిళలు ఉద్యోగాలు, విద్య, వైద్య సేవల కోసం ఉచితంగా ప్రయాణించే అవకాశం పొందనున్నారని మంత్రి మండిపల్లి తెలిపారు.

## రాష్ట్రానికి భారీ వర్ష సూచన

### పిడుగులతో కూడిన వర్షం పడే ఛాన్స్

అమరావతి,ఆగస్ట్11(సాక్ష్యం): ప్రస్తుతం దక్షిణ కోస్తాంధ్రపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ కారణంగా సోమవారం, మంగళవారం రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పిడుగులతో పాటు- తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉ న్నట్లు- అధికారులు తెలిపారు. చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, పాత హోర్డింగ్స్, విద్యుత్ స్తంభాల దగ్గర ప్రజలెవ్వరూ నిలబడకూడదని ప్రజలకు సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్న కారణంగా రైతులు పొలాల్లో పనులు చేసే సమయంలో, పశువులను మేపే వేళలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. తాజా వాతావరణ అంచనాల ప్రకారం ... బుధవారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో దక్షిణ కోస్తాంధ్రలో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- సూచించింది. అల్పపీడనం బలపడితే గాలుల వేగం పెరిగి, సముద్రం ఆందోళనకర స్థితిలోకి మారవచ్చని హెచ్చరిక జారీ చేసింది. ఈ నేపథ్యంలో తీరప్రాంత మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సలహా ఇచ్చింది. ఈ వర్షాల ప్రభావం ముఖ్యంగా నెల్లూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, బాపట్ల, తెనాలి, ఒంగోలు, విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఎక్కువగా ఉంటుందని అంచనా వేసింది.మరోవైపు.. నంద్యాల జిల్లాలోని మిడ్తూర్‌లో భారీ వర్షం కురిసింది. ఉధృతంగా వాగు ప్రవహిస్తోంది. నందికొట్కూరు నుంచి నంద్యాలకు మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. శ్రీశైలం జలాశయానికి భారీ వరద కొనసాగుతోంది. కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

## ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదల

### అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో వివరాలు

అమరావతి,ఆగస్ట్11(సాక్ష్యం): ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉ ంచినట్లు- మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి.కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో వెల్లడించారు. ఎపిలో ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నియామకానికి మెగా డీఎస్సీ నిర్వహించింది. మొత్తంగా 3,36,307 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది జూన్ 6 నుంచి జులై 2 వరకు 23 రోజుల పాటు- పరీక్షలు నిర్వహించారు. ఏపీతో పాటు- తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు,
ఒడిశాల్లోనూ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు- చేసి రెండు సెషన్లలో ఈ పరీక్షలను విజయవంతంగా ముగించారు. మెగా డీఎస్సీ పరీక్షలకు 92.90 శాతం మంది హాజరయ్యారు. అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి సవరించిన తుది కీ ఆధారంగా నార్మలైజేషన్ పక్రియ ద్వారా రూపొందించిన డీఎస్సీ తుది ఫలితాలను విడుదల చేసినట్లు- మెగా డీఎస్సీ కన్వీనర్ కృష్ణారెడ్డి తెలిపారు. అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తుది ఫలితాలు, స్కోర్ కార్డులను పొందవచ్చు.

## ఉచిత బస్సును కూడా తట్టుకోలేక పోతున్న వైకాపా

### గతంలో ఆర్టీసిని నిర్వీర్యం చేసిన జగన్ ప్రభుత్వం
### ని ఏపీ రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

అమరావతి,ఆగస్ట్11(సాక్ష్యం): అన్ని ఒడిదొడుకులను ఓర్చుకొని కూటమి ప్రభుత్వం మహిళలకు స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామని ఏపీ రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వెల్లడించారు. అయితే దీనిని వైకాపా ఓర్చుకోలేకపోతోందన్నారు. మహిళలకు మేలు చేస్తుంటే జగన్ సొంత మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం ఆర్టీసీని విచ్ఛిన్నం చేసిందని రాంప్రసాద్‌రెడ్డి మండిపడ్డారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి తల్లికి, చెల్లికి లబ్ధి చేకూరుస్తామన్నారు. పథకం అమలుకు సంబంధించి విధివిధానాలు విడుదలైన సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు- చేస్తున్నాం. ప్రయాణికుల సౌకర్యవంతమైన ప్రయాణం కోసం సిబ్బందిని పెంచుతున్నాం. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఈ పథకం పూర్తిస్థాయిలో అమలులో ఉ ంటు-ంది. రాష్ట్రవ్యాప్తంగా పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, మెట్రో, సిటీ- ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులే 74 శాతం నడుస్తున్నాయి. వాటిలోనే ఎక్కువమంది మహిళలు ప్రయాణిస్తున్నారు. అందుకే ఆ బస్సుల్లోనే ఉచిత ప్రయాణాన్ని అమలు చేసి ఎక్కువ మందికి లబ్ధి చేకూరుస్తున్నాం. నాన్ స్టాప్, సూపర్ లగ్జరీ, ఏసీ తరహా బస్సులు పరిమిత సంఖ్యలోనే ఉన్నాయి. ఆర్టీసీ స్థితిని దృష్టిలో ఉంచుకొని, పథకం దీర్ఘకాలం నిలబడేలా ఆర్థిక సమతుల్యతతో పథకం అమలు చేస్తున్నాం. దీని ద్వారా లక్షలాది మహిళలు ఉద్యోగాలు, విద్య, వైద్య సేవల కోసం ఉచితంగా ప్రయాణించే అవకాశం పొందనున్నారని మంత్రి మండిపల్లి తెలిపారు.

## పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నికలు

కడప,ఆగస్ట్11(సాక్ష్యం): వైఎస్‌ఆర్ కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్టలో జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు- పూర్తిచేశారు. మంగళవారం ఎన్నికలు నిర్వహించనున్నారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎంపీడీవో కార్యాలయాల్లో ఎన్నికల సిబ్బందికి సామగ్రిని అధికారులు అందజేశారు. ఈ రెండు జడ్పీటీసీ స్థానాల్లో 11 మంది చొప్పున అభ్యర్థులు పోటీపడుతున్నారు. పులివెందుల జడ్పీటీసీ స్థానం పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో 10,600 మంది.. ఒంటిమిట్ట పరిధిలోని 30 పోలింగ్ కేంద్రాల్లో 24వేల మంది ఓటర్లు తమ ఓటు-హక్కు వినియోగించుకోనున్నారు. రెండు మండలాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు- చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట సరిహద్దు, జిల్లా సరిహద్దులో ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు- చేశారు.

# టెక్నాలజీతో అసాంఘిక కార్యకలాపాలకు చెక్

### డ్రోన్ టెక్నాలజీతో అంటు వ్యాధుల నివారణ
### అవేర్ 2 ప్రారంభోత్సవంలో సిఎం చంద్రబాబు

అమరావతి,ఆగస్ట్11(సాక్ష్యం): టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించి అసాంఘిక కార్యకలాపాలను అణచివేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, జీరో మలేరియా లక్ష్యంతో ముందుకు సాగాలని ఆదేశించారు. డ్రోన్ల సాయంతో హాట్ స్పాట్‌లను గుర్తించి, వెంటనే కంటామినేషన్ చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే డ్రోన్ల ద్వారా నిరంతర పర్యవేక్షణతో రౌడీ షీటర్లలో భయాందోళన కలిగించాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిలోని ఆర్టీజీఎస్‌ను సందర్శించి 'అవేర్ 2.0'ను ప్రారంభించారు. అవేర్ డాష్‌బోర్డ్ ద్వారా ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ రిజర్వాయర్లలో నీటి లభ్యతను పరిశీలించారు. అలాగే రియల్ టైమ్ స్క్రీన్‌పై వాహనాల ట్రాఫిక్ రద్దీని పరిశీలించి, తక్షణ చర్యలకు సూచనలు ఇచ్చారు. అనంతరం సీఎస్, ఇతర ఉ న్నతాధికారులతో ఆర్టీజీఎస్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో సీఎం చంద్రబాబు అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే, ఏఐ సాంకేతికత ద్వారా గాలి నాణ్యతను మానిటర్ చేయాలని సూచించారు. ఈ మీటింగ్ లో అవేర్ డేటా అక్విజిషన్ ట్రాకర్ విధానం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధిక వర్షపాతం పడే ప్రాంతాలను ముందుగానే అంచనా వేసి, స్థానిక సాగునీటి సంఘాలు, సంబంధిత ఇంజనీర్లను ముందస్తు చర్యలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. సమగ్ర సమీక్షలో ప్రజా భద్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, నీటి నిర్వహణ, నేర నియంత్రణ వంటి అంశాలపై -టె-క్నాలజీ ఆధారిత పథకాలను సీఎం ముఖ్యంగా ప్రస్తావించారు.



# ఉచిత బస్సు ప్రయాణానికి సన్నాహాలు

**మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం**

**ఐటి కార్డు చూపి నిర్దేశిత బస్సుల్లో ప్రయాణం**

**15 నుంచి ప్రాంభం కానున్న పథకం**

అమరావతి,ఆగస్టు11(సాక్ష్యం): సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఏపీ వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉ చిత బస్సు ప్రయాణంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది.ఒక్కో హామీని అమలు చేస్తూ వస్తున్న కూటమి సర్కార్ ఇప్పుడు కీలకమైన పథకానికి శ్రీకారం చుట్టేందుకు సిద్ధమైంది.. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఈ నెల 15వ తేదీ నుంచి ఉచిత ఆర్టీసీ ప్రయాణం అందుబాటు-లోకి రానుంది... ఇక, స్త్రీ శక్తి స్కీమ్ ఆగస్టు 15 నుంచి ప్రారంభంపై ఉత్తర్వులు జారీ చేసింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. ఐదు రకాల బస్సుల్లో రాష్ట్రం అంతా మహిళలు ఉచితంగా ప్రయాణం చెయ్యచ్చు. పల్లె వెలుగు. అల్ట్రా పల్లె వెలుగు... సిటీ- ఆర్డినరీ.. మెట్రో.. ఎక్స్ ప్రెస్‌లో ప్రయాణం చెయ్యచ్చు. ఆంధ్రప్రదేశ్ నివాసులైన మహిళలు, ట్రాన్స్‌జెండర్‌లు – ఐడీ ప్రూఫ్‌తో ఉచిత ప్రయాణానికి అర్హులు.. నాన్‌స్టాప్, ఇంటర్‌స్టేట్, చార్టర్డ్, ప్యాకేజ్ టూర్ బస్సులకు ఈ స్కీమ వర్తించదు.. సప్తగిరి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, అన్ని ఏసీ బస్సులకు ఈ స్కీమ్ నుంచి మినహాయింపు ఇచ్చారు.. స్త్రీ శక్తి' పేరిట ఈ నెల 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. 5 కేటగిరీ బస్సుల్లో ఈ సౌకర్యాన్ని అందించబోతున్నట్లు- ప్రభుత్వం వెల్లడించింది. బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు తగిన గుర్తింపు కార్డు చూపించి ఉచిత ప్రయాణం చేయొచ్చు.తిరుమల-తిరుపతి మధ్య తిరిగే సప్తగిరి బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. నాన్ స్టాప్, ఇతర రాష్ట్రాల మధ్య తిరిగే అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. సప్తగిరి ఎక్స్ ప్రెస్, ఆల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, ఏసీ బస్సులకు పథకం వర్తించదు. బస్సుల్లో రద్దీ పెరగనున్న దృష్ట్యా అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు, కండక్టర్లకు బాడీ ఓర్న్ కెమెరాలు ఏర్పాటు- చేయాలని ఆదేశించింది. బస్టాండ్లలో మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీని ఆదేశిస్తూ.. రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు. ఇక, మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ.. మహిళా కండక్టర్లకు బాడీ వార్న్ కెమెరాలు, అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయనున్నారు.. బస్ స్టేషన్లలో ఫ్యాన్లు, కుర్చీలు, తాగునీరు, టాయిలెట్ సదుపాయాల మెరుగుదలపై ఆదేశాలు ఇచ్చింది ఏపీ ప్రభుత్వం.. అర్హులైన ప్రయాణికులకు జీరో ఫేర్ టికెట్లు- జారీ చేయనుండగా.. ఆ ఖర్చును ఆర్టీసికి ప్రభుత్వం రీయింబర్స్ చేయనుంది ... రాష్ట్రంలో ఎక్కడ నుండి ఎక్కడి కైనా మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది.. రాష్ట్రం వ్యాప్తంగా 8,459 బస్సులను మహిళలకు ఉచిత ప్రయాణం పథకం కోసం కేటాయించారు. ఏడాదికి ఈ పథకం అమలు వలన కోసం రూ.1,950 కోట్లు- కేటాయించ నుంది ప్రభుత్వం.. ఇక, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు చూపించి ఉచిత బస్సులో మహిళలు ప్రయాణం చేయవచ్చు.. కేబినెట్ భేటీలో ఈ పథకం అమలుపై చర్చించి.. అమోదం తెలిపారు.. అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు- మొదలు అయ్యాయి.. జీరో ఫేర్ టికెట్ మహిళలకు ఇస్తారు.. గుర్తింపు కార్డు మాత్రం ప్రయాణ సమయంలో చూపించాలి.. ఆధార్ కార్డు.. ఓటర్ ఐడీ.. రేషన్ కార్డు.. పాన్ కార్డు కొన్ని గుర్తింపు పొందిన కార్డుల్లో ఏదో ఒకటి చూపించాల్సి ఉంటు-ందని స్పష్టం చేశారు.. ఈ పథకం అమలు కోసం మొత్తం ఏపీఎస్ ఆర్టీసీకి 11,500 బస్సులు ఉండగా.. 8,459 బస్సులను మహిళల ఉచిత బస్సు పథకం కోసం కేటాయించింది.. మహిళలకు, చదువుకునే మహిళా విద్యార్థినులకు బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఎంతో ప్రయోజనం పొందనున్నారు.. ఈ ఏడాదికి ఈ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి 1,950 కోట్లు- నిధులు ఖర్చు చేయనుంది.. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం కొత్తగా 700 ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసింది.. వచ్చే రెండేళ్లలో మరో 1400 బస్సులు కొనుగోలు చేయాలని నిర్ణయించింది.. అలాగే అవసరమైన సిబ్బందిపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టింది ఏపీ ప్రభుత్వం. ఇప్పటి వరకు పథకానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేస్తూ వచ్చిన ప్రభుత్వం.. ఇప్పుడు మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణంపై ఉత్తర్వులు జారీ చేసింది..




# జిల్లాల పేర్లు..సరిహద్దుల మార్పు

**త్వరలోనే మంత్రుల కమిటీ చర్చ**

**అభ్యంతరాలు మంత్రుల కమిటీ స్వీకరణ**

**రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి**

అమరావతి,ఆగస్ట్11(సాక్ష్యం): ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకునేందుకు.. సిద్ధం అయ్యింది. ఈ మేరకు రాష్ట్రంలో జిల్లాల పేర్లు మార్పు.. సరిహద్దుల మార్పులపై కసరత్తు చేస్తుంది. ఈనెల 13వ తేదీన మంత్రుల కమిటీ భేటి కానుంది. తాజాగా ఇటీవల జరిగిన కేబినెట్ భేటీలో జిల్లాల పునర్విభజనకు సంబంధించిన అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించడం, నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ప్రజల నుండి వినతులకు ఆహ్వానిస్తున్నట్లు- మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. అయితే.. ఈ పేర్ల మార్పుతో జిల్లాల సంఖ్య పెరుగుతుందనే చర్చ జరుగుతోంది. గత వైసీపీ ప్రభుత్వం జిల్లాల పునఃవ్యవస్థీకరణ చేసినప్పుడు ఒక నియమం అంటూ.. పాటించకుండా అడ్డదిడ్డంగా చేశారని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. కానీ ఇప్పుడు నియమనిబంధనలతో మేధావుల సూచనల మేరకు జిల్లాల పేర్ల మార్పు.. సరిహద్దుల మార్పులకు పూనుకున్నట్లు- తెలిపారు. జిల్లా పేర్లు మార్పు విషయంలో కొత్తగా ఏర్పాటు- చేస్తున్న జిల్లాలకు పేర్లు పెట్టడంలోనూ వివాదాలు తలెత్తాయని మంత్రి చెప్పుకొచ్చారు. జిల్లా, మండల, గ్రామాల పేర్లను మార్చాలంటూ.. వాటి సరిహద్దులు మార్చాలంటూ.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి పదే పదే విన్నవించుకున్నారని మంత్రి సత్యప్రసాద్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో పరిష్కార మార్గాలను చూపేందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటు- మరో ఆరుగురి మంత్రుల బృందంతో మంత్రుల కమిటీని కూటమి ప్రభుత్వం ఏర్పాటు- చేసిందని గుర్తు చేశారు. కమిటీ- ఈనెల 13వ తేదీన మొదటిసారి సమావేశం కానున్నట్లు- పేర్కొన్నారు. కావున.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు.. జిల్లా, మండల, గ్రామాల పేర్లు మార్పు, సరిహద్దుల మార్పుపైన వారి వినతులను సచివాలయానికి వచ్చి జీవోఎం కమిటీకి సమర్పించవచ్చు అని వివరించారు. ఈ జీవోఎం కమిటీలో మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, నీటి వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నట్లు- మంత్రి అనగాని వివరించారు. ప్రతి ఒక్కరూ జిల్లాల పేర్ల మార్పు విషయంలో తమ వినతులను.. అభ్యంతరాలను కమిటీకి అందిచాలని సూచించారు. వినతులను పరిశీలించిన అనంతరం వాటి ఆధారంగా జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులకు కమిటీ చర్యలు తీసుకుంటుందని మంత్రి అనగాని స్పష్టం చేశారు.



## నేడు పులివెందుల జడ్పీటిసి ఎన్నిక

### పోలింగ్ బూత్‌లు మార్చాలన్న వైకాపా
### అభ్యర్థనను తిరస్కరించిన హైకోర్టు

కడప,ఆగస్ట్11(సాక్ష్యం): మంగళవారం పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. అలాంటి వేళ ఈ ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల మార్పుపై జోక్యం చేసుకోవాలంటూ వైసీపీ నేత, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం ఏపీ హైకోర్టు విచారణకు స్వీకరించింది. అయితే ఈ ఉప ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల మార్పులో జోక్యాన్ని ఏపీ హైకోర్టు నిరాకరించింది. ఈ జడ్పీటీసీ ఎన్నికల్లో ఆరు పోలింగ్ బూత్‌లు మార్చాలంటూ లేళ్ల అప్పిరెడ్డి తన పిటిషన్‌లో కోరారు. అయితే మరికొన్ని గంటల్లో పోలింగ్ జరుగుతుందని హైకోర్టుకు ఎన్నికల సంఘం తరఫున న్యాయవాదులు స్పష్టం చేశారు. అంతేకాదు.. ఎన్నికల పక్రియ సైతం ప్రారంభమైందని కోర్టుకు వారు వివరించారు. ఈ నేపథ్యంలో ఏపీ హైకోర్టు పై విధంగా కీలక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి వైఎస్‌ఆర్ కడప జిల్లాలోని పులివెందుల్లో జరగనున్న జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు- జిల్లా ఉన్నతాధికారులు వెల్లడించారు. సోమవారం పులివెందుల్లో ఉన్నతాధికారులు మాట్లాడుతూ.. మండల కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లుతోపాటు- ఇతర పోలింగ్ సామాగ్రి చేరుకున్నాయని వివరించారు. మంగళవారం పులివెందుల జడ్పీటీసీ పరిధిలోని ఆరు గ్రామ పంచాయతీల పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరగనుంది. మొత్తం 10,601 మంది ఓటర్లు తమ ఓటు- హక్కు వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు మొత్తం 100 మంది ఎన్నికల అధికారులు, సిబ్బందిని వినియోగించనున్నారు. ఇక పులివెందుల జడ్పీటీ-సీ పరిధిలోని గ్రామాలు సమస్యాత్మకం కావడంతో.. దాదాపు 700 మందితో భారీ భద్రతను పోలీస్ శాఖ కసరత్తు చేస్తోంది. మరోవైపు ఈ జడ్పీటీ-సీ ఎన్నికలను అటు- అధికార కూటమితోపాటు- ఇటు- వైసీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. దీంతో ఈ ఎన్నికలపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠత నెలకొంది.

# సమస్యలపై కలిసి చర్చించుకోవాలి: సినీ పరిశ్రమకు మంత్రి కందుల సూచన

అమరావతి,ఆగస్ట్11(సాక్ష్యం): సినీ కార్మికుల సమ్మెపై ప్రభుత్వ పాత్ర ఉండదని, ఇది ఫిల్మ్ ఛాంబర్‌కు సంబంధించిన వ్యవహారమని ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ స్పష్టత ఇచ్చారు. ఫిల్మ్ ఛాంబర్ అసోసియేషన్ సభ్యులు సోమవారంమంత్రి కందుల దుర్గేశ్‌తో సమావేశం అయ్యారు. సోమవారం మధ్యాహ్నం ఏపీ సచివాలయంలో ఈ భేటీ- జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి నిర్మాతల అభిప్రాయాలు తీసుకెళ్తామని తెలిపారు. ఫిలిం ఛాంబర్, ఫెడరేషన్ మధ్య చర్చల ద్వారా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తోందని వెల్లడించారు. ఏపీలో సినీ పరిశ్రమ స్థిరపడాలనేది తమ అభిప్రాయమని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. వచ్చే నెలలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ అపాయింట్‌మెంట్ కావాలని నిర్మాతలు కోరారు. త్వరలో ఏర్పాటు- చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధికి సంబంధించి పలు కీలక విషయాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధిపై ప్రధానంగా చర్చించారు. ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. ప్రభుత్వం నుంచి కావాల్సిన సహకారం అందిస్తామని మంత్రి కందుల మాటిచ్చారు. ఏపీలో ఉన్న టాలెంట్‌ను ఉపయోగించుకోవాలని కోరారు మంత్రి కందుల దుర్గేష్. ఒక ప్రత్యేక పాలసీ ఉండాలని దిశానిర్దేశర చేశారు. త్వరలో ప్రభుత్వంతో సినీ ప్రముఖులు ప్రత్యేక చర్చలు జరపాలని మార్గనిర్దేశర చేశారు. సీఎం చంద్రబాబు. డిప్యూటీ- సీఎం అపాయింట్‌మెంట్ తర్వాత ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధిపై మరింత స్పష్టత రానుంది.



## జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ సహకారం వెలకట్టలేనిది

మండల విద్యాధికారి బుచ్చ నాయక్





**సాక్ష్యం న్యూస్,శివంపేట.** జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారు ఎంపీపీ ఎస్ ఎదుల్లాపూర్ పాఠశాలకుమరియు ఎంపీపీ ఎస్ గూడూరు ప్రాథమిక పాఠశాలలకు మండల విద్యాధికారి బుచ్చా నాయక్ సమక్షంలో స్పీకర్ అందించడం జరిగింది. ఈ సంధర్బంగా మండల విద్యాధికారి బుచ్చా నాయక్ మాట్లాడుతూ జి.ఎం.ఆర్ ఫౌండేషన్ వారు గత సంవత్సరం నుండి శివంపేట మండలంలో అనేక పాఠశాలల కు, సామగ్రి అందించారు అని ఇక ముందు కూడా ఇలానే ఇతర పాఠశాలల కి కూడా వారి సహకారం ఉండాలని కోరడం జరిగింది. ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ తప్పకుండ ముందు ముందు ఇంకా సహకారం అందిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమములో ఆ ఆ పాఠశా లాల ప్రధానోపాధ్యాయులు వంశీ,మాధురి,మరియు ఉపాధ్యాయులు అన్నపూర్ణ, అరుణ, సురేఖ, రేణుక మాల విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల సేవలకు ప్రజల ప్రశంసలు





**శేరిలింగంపల్లి ఆగస్టు 11 (సాక్ష్యం న్యూస్) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ విభాగానికి చెందిన అధికారులు చేస్తున్న అద్వితీయ సేవలకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాల కారణంగా రహదారులపై ఏర్పడిన గుంతలు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుండగా, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమై, స్థానిక జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి అవిశ్రాంతంగా కృషి చేశారు. వర్షం వల్ల రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చడంలో ట్రాఫిక్ పోలీసులు మరియు జీహెచ్ఎంసీ సిబ్బంది సమన్వయంతో పనిచేసి, వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేశారు. ఈ కృషికి స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ట్రాఫిక్ పోలీసులు మరియు జీహెచ్ఎంసీ సిబ్బంది చూపిన సమర్థత మరియు సేవా స్ఫూర్తిని గొప్పగా మెచ్చు కుంటున్నారు. ఈ సందర్భంగా, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రజల భద్రత మరియు సౌకర్యం కోసం చేస్తున్న నిరంతర కృషి అభినందనీయమని స్థానికులు కొనియాడారు.

## పండుగ పేరుతో టికెట్ ధరలు పెంచిన ఆర్టీసీ

- రూ 90. ఉంటే 140 వసూళ్లు
- ఇదేమిటని ప్రశ్నిస్తే పండుగ స్పెషల్ అంటున్నారు
- ప్రయాణికుల ఆవేదన



**రాయపోల్ ఆగస్టు 11 (సాక్ష్యం న్యూస్)** పండుగల పేరుతో ఆర్టీసీ ప్రయాణికుల వద్ద అదనపు చార్జీలు వసూలు చేస్తుండడంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదేమిటని ప్రయాణికులు ప్రశ్నిస్తే పండుగ స్పెషల్ అంటూ టిక్కెట్లు ఇస్తున్నట్లు ప్రయాణికులు వాపోయారు. రాయపోల్ మండలం తిమ్మక్ పల్లి గ్రామానికి చెందిన ఉడిది సాగర్ సోమవారం ఉదయం సికింద్రాబాద్ నుంచి ప్రజ్ఞాపూర్ వరకు టికెట్ తీసుకోగా రూ.140 కండక్టర్ టికెట్టు ఇచ్చాడు. అయితే సికింద్రాబాద్ నుంచి ప్రజ్ఞాపూర్ టికెట్ ధర రూ. 90హొఉండగా రూ 140 రూపాయలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని సాగర్ కండక్టర్ ను ప్రశ్నించారు. పండుగ స్పెషల్ బస్సులు నడుపుతున్నామని టికెట్ ధర అంతే ఉంటుందని కండక్టర్ తొ కొద్దిసేపు వాదించాడు. శనివారం పండుగ జరగగా సోమవారం కూడా ఆర్టీసీ బస్సులు అదనపు చార్జీలు వసూలు చేసి ప్రయాణికులను మరింత అసౌకర్యానికి గురి చేస్తున్నట్లు సాగర్ పేర్కొంటున్నాడు. మహిళలకు ఉచితంగా సౌకర్యం ఏర్పాటు చేయగా తమకు ఉన్న టికెట్ ధర కంటే అదనంగా స్పెషల్ బస్ పేరిట వసూలు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్పు అంటే ఇదేనా ప్రయాణికుల వద్ద అందినకాడికి అదనపు బస్సుల పేరుతో వసూలు చేయడం దారుణమన్నారు. ఈ విషయంలో ఆర్టీసీ ఉన్నత అధికారులు చొరవ చూపి స్పెషల్ బస్సుల పేరీట అదనంగా టికెట్ ధర వసూలు చేయడానికి అదుపు చేయాలని ఆయన పేర్కొన్నారు. సామాన్యులు ఆర్టీసీ ప్రయాణం చేయడానికి జంకుతున్నారు.

## ఇప్పలగూడెం పాఠశాల విద్యార్థులకు టై బెల్టులు అందజేత

ధాత కోడూరి కర్ణాకర్ రెడ్డి



**మర్కూక్ ఆగస్టు 11 (సాక్ష్యం న్యూస్)** సిద్దిపేట జిల్లా మర్కుకు మండల్ ఇప్పలగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు దాత కోడూరు కరుణాకర్ రెడ్డి పాఠశాల యూనిఫామ్ మరియు టై బెల్టులను ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ నేను చదువుకున్న పాఠశాలలోనే చదువుకుంటున్న విద్యార్థులకు తన వంతు సాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని మరియు భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల అవసరాల నెరవేర్చడానికి కృషి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్ గౌడ్ మరియు ఉపాధ్యాయులు కలిమ్ ఉల్లా న్యాయవాది భాస్కర్ రెడ్డి అంగన్వాడీ టీచర్లు ఆయా తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా నమోదుకు చివరి తేదీ ఆగస్ట్ 13

- వ్యవసాయ అధికారి ఝాన్సీ

**వెల్దుర్తి ఆగస్టు 11 (సాక్ష్యం న్యూస్)** జూన్ 05-2025 నాటికి భూభారతి పోర్టల్‌లో డిజిటల్ సైన్ చేసిన పట్టాదారుల వివరాలు మరియు కమిషనర్ ట్రైబల్ వెల్ఫేర్ నుండి అందిన ఆర్వో ఎఫ్ ఆర్ పట్టు హోల్డర్ల వివరాలు ఆధారంగా పాత కొత్త అర్హులైన రైతుల బీమా పునరుద్ధరణ-నమోదు జరుగుతుందని వ్యవసాయ అధికారి ఝాన్సీ అన్నారు. 18 నుండి 59 సంవత్సరాల వయస్సు (పుట్టిన తేదీ 14-08-1966 నుండి 14-08-2007 వరకు) ఉన్నవారు మాత్రమే అర్హులు. నమోదు కోసం రైతు తప్పక తీసుకరావాల్సిన పత్రాలు రైతు ఆధార్ కార్డు, భూమి పట్టా పాస్‌బుక్,నామినీ ఆధార్ కార్డు,రైతు బీమా ఎన్రోల్మెంట్ ఫామ్ ఒరిజినల్ మరియు జీరాక్స్ కాపీలను తీసుకురావాలి. వీటితోపాటు రైతు తప్పక హాజరై సంతకం పెట్టాల్సి ఉంటుందఅన్నారు. భూమి కలిగి ఇంకా రైతు బీమా చేసుకొని రైతులు వెంటనే చేసుకోవాలి.

## చక్రధర్ ఫైటర్ కాదు చీటర్

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్





**సిద్ధిపేట ఆగస్టు 11 (సాక్ష్యం న్యూస్)** త్యంత నీచమైన నేర చరిత్ర కలిగిన చక్రధర్ గౌడ్ ఫైటర్ కాదు అని అతను ఒక పెద్ద చీటర్ అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సిద్ధిపేటలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో నాయకులు బొమ్మల యాదగిరి మార్క సతీష్ గౌడ్ ఆలకుంట మహేందర్ సాకి ఆనంద్ ముద్దం లక్ష్మి కలీముద్దీన్ లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కనీస సభ్యత్వం లేని చక్రధర్ గౌడ్ వచ్చి చేసిన లాభం ఏమీ లేదు అని కానీ పార్టీలో మాత్రం కుంపటి పెట్టారు అని అన్నారు. ఆర్టీఐ పెడుతూ పెద్ద పెద్ద వ్యాపారస్తులను బెదిరించి వారి వద్ద నుంచి డబ్బులు తీసుకున్నాడు అని అన్నారు. విషయం కాస్త మైనంపల్లి హన్మంతరావు కి తెలియడంతో అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు అని అన్నారు. మరో 2. 3 రోజుల్లో పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారని తెలియడంతో ముందుగా చీటర్ చక్రధర్ గౌడ్ రాజీనామా డ్రామా చేశాడు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో నీకు ఎవరైనా సభ్యత్వం ఇచ్చారా అని దొంగ లాగా వచ్చి దొంగ లాగే వెళ్లిపోయావు అని అన్నారు. ఉద్యోగాలను ఇప్పిస్తానని నమ్మించి ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుండి కుటుంబం మొత్తం డబ్బులు దోచుకున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో వర్గాలు ఉండొద్దు అని అందరినీ కలుపుకుంటూ పోవాలని ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న డైనమిక్ లీడర్ మైనంపల్లి హన్మంతరావు అని అన్నారు. పూటకు ఒక పార్టీ మారుతున్న చీటర్ చక్రధర్ గౌడ్ ఏ పార్టీ కూడా సరిగ్గా పనిచేయలేదు అని బీఆర్ఎస్ కు ఎమ్మెల్యే హరీష్ రావుకు కోవర్టు లాగా పనిచేశారు అని అన్నారు. నేత చరిత్ర కలిగిన నువ్వు మనసున్న మా మంచి నాయకుడు మైనంపల్లి హన్మంతరావు పై నిందలు మోపడం సిగ్గుచేటు అని అన్నారు. చట్టానికి లోబడే పోలీసులు పనిచేస్తారు అని ఆ విషయం కూడా తెలియని అవివేకి అని నోటికి వచ్చినట్లుగా ఏదిపడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదు అని అన్నారు. మైనంపల్లి హన్మంతరావును ని కాదు కదా కార్యకర్తను విమర్శించే స్థాయి నీకు లేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన తరువాత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తున్నారు అని బీసీలకు 42 శాతం ఇవ్వాలని ఢిల్లీకి వెళ్లి పోరాడితే అంత బూటకం అనడానికి నీరో ఎలా వచ్చింది అని అన్నారు. నేరాలు చేసిన నీపై కేసులు ఉంటే ఆ కేసులు కొట్టివేయించాలని మైనంపల్లి హన్మంతరావు ని ప్రాధేయపడింది మర్చిపోయావా అని అన్నారు. మా నాయకుడు ఆలకుంట మహేందర్ సర్వే నంబరు 2000 లోని స్థలానికి వెళ్లి కాంపౌండ్ వాల్ కూల్చివేస్తే ఆయన తల్లి వెళ్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు అని అన్నారు. ఆ కేసు కోర్టు పరిధిలో ఉంది అని కోర్టు ఎలా తీర్పు ఇస్తే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని అన్నారు. నీ లాగా నేత చరిత్ర కలిగిన వ్యక్తులు ఎవరు కూడా లేరు అని అన్నారు. మైనంపల్లి హన్మంతరావు పూజాల హరికృష్ణ కాంగ్రెసు నాయకులు కార్యకర్తలపై విమర్శిస్తే నిన్ను బట్టలు ఊడదీసి పరిగెత్తిస్తాం జాగ్రత్త కబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి బొమ్మల యాదగిరి గంప మహేందర్ దేవులపల్లి యాదగిరి మార్క సతీష్ గౌడ్ కౌన్సిలర్ సాకి ఆనంద్ ఆలకుంట మహేందర్ పయ్యావుల ఎల్లం రియాజుద్దీన్. ఖలీముద్దీన్ గయాజుద్దీన్ తప్పేట శంకర్ హర్షద్ బాబు సంతోషా. వహాబ్ అజ్మత్ సాయి ప్రతాప్ రజిని కవిత సన తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో అవస్థలు పడుతున్న రైతులు: ముక్క అనిల్



**నంగునూరు ఆగస్టు 11 (సాక్ష్యం న్యూస్)** ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు యూరియా దొరకగా అవస్థలు పడతా ఉన్నారని బిజెపి ఎస్సి మో ర్చ జిల్లా కార్యదర్శి ముక్కా అనిల్ అన్నారు. నంగునూరు మండలం రాజగోపాల్పేట గ్రామంలో విలేకరుల సమావేశంలో ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్క అనిల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతులను చాలా అవస్థల గురి చేస్తుందని యూరియా దొరకక రైతులు వ్యవసాయ కేంద్రం వద్ద లైన్ లో నిలబడి చాలా అవస్థలు గురవుతున్నారని ప్రజాపాలన అందిస్తున్నామని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ రైతులకు తీవ్ర అన్యాయం గురి చేస్తుందని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలని లేకుంటే బిజెపి పక్షాన మేము పెద్ద ఎత్తున రైతుల పక్షాన కొట్లాడం జరుగుతుందని డిమాండ్ చేశారు .ఈకార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్క అనిల్ ఓబిసి జిల్లా కార్యదర్శి బొల్లు సందీప్ మండల కార్యదర్శి సయ్యద్ రమేష్ నాయకులు నాగరాజు నర్సింలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక



**చిన్నకోడూరు, ఆగస్టు 11 (సాక్ష్యం న్యూస్)** మండల పరిధిలోని రామంచ గ్రామానికి చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి ఆత్య పాత్య క్రీడలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సిద్దిపేట జిల్లా స్థాయి ఆత్య పాత్య అండర్-17 బాలుర, బాలికల క్రీడలు కొండపాక ఉన్నత పాఠశాలలో ఇటీవల నిర్వహించిన. బాలుర విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన రాజేందర్, అవినాష్ లు ప్రత్యేక ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తవ్వ, ఉపాధ్యాయులు పి.ఇ.టి. సంతోషిని, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## నులిపురుగు నివారణకు మాత్రలు పంపిణి



**రాయపోల్/ దౌల్తాబాద్ ఆగస్టు 11 (సాక్ష్యం న్యూస్)** జాతీయ నులి పురుగు, ఫైలేరియా నివారణలో భాగంగా పిల్లలకు మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని ఇందుప్రియాల్ వైద్యాధికారి డా.కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం ఇందుప్రియాల్ గ్రామం అంగన్వాడి కేంద్రం-3 లో ఆల్బెండజోల్, డీఈసీ మాత్రలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ నూలి పురుగు,హొ ఫైలేరియా నివారణ కార్యక్రమంలో భాగంగా ఆల్బెండజోల్ , డీఈసీ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. నులి పురుగు ఫైలేరియా వ్యాధులు రాకుండా ప్రజలందరూ ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా దోమల నివారణ తగ్గించాలని వాటి ద్వారానే వ్యాధులు వస్తాయని పేర్కొన్నారు. లింఫాటిక్ ఫైలేరియాసిస్ అనే పరాన్నజీవి వలన ఫైలేరియా వ్యాధి వస్తుందని తొలిదశలో సాధారణంంగా ఎటువంటి వ్యాధి లక్షణాలు కనిపించవు. సంక్రమిత శరీరభాగాల్లో మంట ఎర్రబడటం జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. 10 సంవత్సరాల తర్వాతనే పూర్తి వ్యాధి లక్షణాలు కనిపిస్తాయన్నారు. దోమల ద్వారానే ఈ వ్యాధి ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుందన్నారు. నులిపురుగు నివారణ కోసం డీఈసీ 1 నుండి 19 సంవత్సరాల వరకు వయసు గలవారికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనిత, ల్యాబ్ టెక్నీషియన్ ఎల్లయ్య, అంగన్వాడి టీచర్ మహమ్మద్ సుల్తాన, ఆశ కార్యకర్త రేణుక, ఆయా పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డుపై ట్రాక్టర్

## కేజ్ వీల్స్ నడిపిస్తే కేసు నమోదు చేస్తాం

ఎస్ఐ మధుసూదన రెడ్డి

**కల్హే ర్.ఆగస్టు 11 (సాక్ష్యం న్యూస్) .** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్ర మైన కల్హేర్ మండల పరిధిలోని బీటీ రోడ్లపై ట్రాక్టర్ దమ్ము చక్రాలతో నడిపిస్తే ట్రాక్టర్ సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని ఎస్ఐ ఎస్.మధుసూధన్ రెడ్డి అన్నారు. దమ్ము చక్రాలకు ప్రత్యేక ప్లాస్టిక్ రూపంలో దొరికే ప్రత్యేక ప్లాస్టిక్ తొడుగులను దమ్ము చక్రాలు కొమ్ముచుకోవాలని ఎవరైనా దమ్ము చక్రాల కారణంగా రోడ్లు దెబ్బతిని త్వరగా పాడవుతాయని, దీంతో వాహనాలు వెళ్లడానికి ఇబ్బందిగా మారుతుందన్నారు. లక్షల ప్రజాధనంతో వేసిన రోడ్డులను కాపాడుకోవడం ప్రజలందరి బాధ్యతని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలిపారు.



## ఆధార్'కు రెండే సంచులు

- అయినా తప్పని యూరియా కొరత - ఉమ్మడి మండలాల్లో అదే పరిస్థితి



**రాయపోల్ ఆగస్టు 11 (సాక్ష్యం న్యూస్) .** యూరియా కొరతతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురుస్తున్నందున వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. అంతకుముందు బోరుబావుల వద్ద వేసి న వరి నాట్లకు యూరియా అవసరం ఉండడంతో రైతులు ఇటు పొలం పనుల తో పాటు యూరియా కోసం పడరాని పాట్లు పడుతున్నారు. రోహిణి కార్తెతో మొదలైన వ్యవసాయం పనులు సకాలం లో వర్షాలు సమృద్ధిగా కురువకపోవడంతో బోరుబావుల వద్ద కొద్దిపాటి నాట్లు వేశారు. ముందు వేసిన నాట్లకు పై పాటుగా యూరియా వేయాల్సి ఉన్నా అది దొరకక పోవడం తో రైతులు నానా అవస్థలు పడుతు న్నారు. ఉమ్మడి దౌల్తాబాద్. రాయపోల్ మండలాల్లో నాలుగు ఆగ్రోస్ కేంద్రాలు. ఫర్టిలైజర్ షాపులు ఉన్నప్పటికీ యూరియా కొరత తీరడం లేదు. ఒక్క ఆధార్ కార్డుకు రెండు బ్యాగుల యూరియాను ఇవ్వడంతో పాటు దానికి తోడు నానో యూరియా. పొటాష్ ఎరువును అందిస్తున్నారు. అవసరం లేకున్నా రైతులు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండ లంలో గ్రామానికి అయినా వచ్చినా ఆధార్ కార్డుకు ఒకటి ఇస్తాం రెండు ఇస్తామని దుకాణం యజమానులు నానా ఇబ్బందుల గురి చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం హైమద్ నగర్ గ్రామానికి రెండు ఫర్టిలైజర్ షాపులకు యూరియా రాగా ఫర్టిలైజర్ వ్యాపారులు ఒక్క ఆధార్ కార్డుకు రెండు బ్యాగుల యూరియాను అందించారు. దీంతో రైతులు తీరు అసంతృప్తి గురయ్యారు. వర్షాలు కురుస్తున్నందున. వరి. మొక్కజొన్న పంటకు యూరియా వేయాల్సి ఉందని. కానీ రెండు సంచులు ఇస్తుండ డంతో తమకు సరిపోవడం లేదని రైతులు వాపోయారు. దౌల్తాబాద్. రాయపోల్ మండలాల్లోని ఆయా గ్రామాల రైతులు యూరియా కోసం ఎదిరిచూస్తున్నారు. వర్షాలు కురిసినప్పుడు యూరియాను అధికారులు అందుబాటులో ఉంచే విధంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని రెండు మండలాల రైతులు పేర్కొంటున్నారు.

## రైతుకు భీమా రైతు భీమా పథకం

- దుబ్బాక వ్యవసాయ శాఖ ఏడిఏ మల్లయ్య

**రాయపోల్ ఆగస్టు 11 (సాక్ష్యం న్యూస్)** కొత్తగా పాస్ బుక్కులు పొందిన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని దుబ్బాక వ్యవసాయ శాఖ ఏడిఏ మల్లయ్య రైతులకు సూచించారు. సోమవారం ఆయన సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో రైతుల ఇస్తున్న దరఖాస్తులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కొత్త పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులందరూ ఆగస్టు 13వ తేదీ లోపు రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచించారు. 2025 జూన్ 5వ తేదీ వరకు నూతనంగా పట్టా పాస్ బుక్ వచ్చినవారు దరఖాస్తులకు అర్హులని అన్నారు. రైతు వేదికలో 2025 సంవత్సరానికి గాను రైతు బీమా నమోదు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు చేపట్టారు. అలాగే ఇంతకుముందే పట్టా పాస్ బుక్ ఉండి రైతు బీమా నమోదు చేసుకొని 18 నుండి 59 సంవత్సరాలలోపు వయసు గల పట్టాదారులు కూడా దరఖాస్తు చేసుకోవాలిఇంతకుముందే రైతు బీమా నమోదు చేసుకున్న రైతులు ఎలాంటి దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదని తెలిపారు. అలాగే ఇంతకు ముందు సంవత్సరాలలో రైతు బీమా నమోదు చేసుకొని ఇప్పుడు మార్పులు చేర్పులు చేసుకోదలచిన రైతులు ఆగస్టు 12వ తేదీలోపు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించి మార్పులు చేర్పులు చేసుకోవచ్చు అని తెలిపారు. ధరఖాస్తు ఫారం తో పాటు రైతు ఆదార్ కార్డు జిరాక్స్, ఫట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, నామిని ఆదార్ కార్డు జిరాక్స్ తీసుకుని రైతు స్వయంగా ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు, ఏఓ జాదవ్ సాయి కిరణ్, ఏఇఓలు సంతోష్ కుమార్, రజనీకాంత్ పాల్గొన్నారు.



## పిల్ల కాలువలను తలపిస్తున్న సర్వీస్ రోడ్డు




**మిర్యాలగూడ రూరల్ ఆగస్ట్ 11(సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పరిధిలో సాగర్ రోడ్డులోని ఫ్లైఓవర్ కి ఇరువైపులా సర్వీస్ రోడ్డు గుంతల మయంగా మారి వర్షాలు పడినప్పుడు పిల్ల కాలువలను తలపిస్తున్నాయి. దీనికి తోడు ఫ్లై ఓవర్ ప్రక్కగా పట్టణంలోని ప్రైవేట్ క్రేన్లు జెసిబిలు డీసీఎంలు డోజర్లు ఆపి ఉన్న కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు ఎన్ని ప్రమాదాలు జరిగినా పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకుని ఆ రోడ్డును గుంతలు లేకుండా చేసి ఫ్లై ఓవర్ పక్కగా ప్రైవేటు తదితర వాహనాలు నిలపకుండా చేసి తగు చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

## ఆర్‌టిఐ మండల కేంద్రంలో బ్యాంకు హాస్పటల్ కోసం కలెక్టర్‌కు వినతిపత్రం



**దేవరకొండ : నేరేడుగొమ్ము: ఆగస్టు 11 (సాక్ష్యం)** నేరేడుగొమ్ము మండలో 35 వేల జనాభా ఉన్న బ్యాంకు అండ్ హాస్పిటల్ లేని పరిస్థితి మారుమూల మండలం అయిన నేరేడుగొమ్ము మండలంలో గిరిజనులు ఎక్కువ నివసించే మండలంలో హాస్పటల్ లేకపోవడం తో అత్యవసర పరిస్థితుల్లో వైద్యం కోసం సుమారు 30 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుంది. బ్యాంకుకు దేవరకొండకు వెళ్ళవలసి వస్తుంది. రోజు మొత్తం పనులు వదిలిపెట్టుకొని వెళ్లవలసి వస్తుంది. తక్షణమే నేరేడుగోమ్ము మండలంలో హాస్పిటల్ బ్యాంకు ఏర్పాటు చేయవలసింది గా కలెక్టర్ నీ కోరడమైనది. ఈ కార్యక్రమంలో కాట్రావత్ రాజు నాయక్ స్టేట్ ప్రెసిడెంట్, నారామోని హరీష్ యాదవ్ నేరేడుగోమ్ము మండల అధ్యక్షుడు, సాక్ష్యం న్యూస్ బోడదనయ్య యాదవ్ పీఏపల్లి మండల అధ్యక్షుడు కస్నా, నేరేడుగోమ్ము మండల ప్రధాన కార్యదర్శి వరికుప్పల ఆంజనేయులు పాల్గొనడం జరిగింది.

## మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలి

– జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి



**మిర్యాలగూడ రూరల్ ఆగస్ట్ 11(సాక్ష్యం)** నల్గొండ జిల్లా అన్ని మండలాల ప్రత్యేక అధికారులు వారి పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను,ఇతర ప్రభుత్వ సంస్థలను తప్పనిసరిగా సందర్శించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రాధామ్య పథకాల అమలును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యత మండల ప్రత్యేక అధికారులపై ఉందని అన్నారు. వారి పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలను తరచు ప్రత్యేక అధికారులు తనిఖీ చేయడమే కాకుండా, సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

## బాలుర ఉన్నత పాఠశాల సమస్యలు పరిష్కరిస్తా

ఎమ్మెల్యే పద్మావతి



**కోదాడ ఆగస్టు 11 (సాక్ష్యం)** నియోజకవర్గ శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి కోదాడ పీఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలను సోమవారం ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. వారితోపాటు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు పాల్గొన్నారు. పాఠశాల ఇన్చార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు డి. మార్కండేయ ఉపాధ్యాయుల బృందం పాఠశాలలో ఉన్న ఇబ్బందులు సమస్యలను గురించి పరిష్కారం కోసం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 12 తరగతి గదులు పూర్తి నిర్మాణం జరగకపోవడం, వంటగది హ్యాండ్ వాష్ ఏరియా నిర్మాణం పూర్తి కాకపోవడం, బాలురు బాలికలకు సరిపడా మరుగుదొడ్లు నిర్మాణం కాకపోవడం, వర్షాలకు పాఠశాలలో ఉన్న ఆడిటోరియం వర్షపునీరుతో నిండిపోవడం, పాఠశాల ఆట స్థలం యందు నీరు నిలవడం, నీటిని రహదారి మురుగు కాలవలో కలపడానికి ఏర్పాట్లు చేయవలసిందిగా, పాఠశాలలో సభలు సమావేశాలు నిర్వహించుకోవడానికి కళావేదిక నిర్మాణం చేయవలసిందిగా కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సమస్యలను సానుకూలంగా పరిశీలించి పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగింది . అనంతరం శాసనసభ్యురాలని పాఠశాల ఉపాధ్యాయులు పూలమాల,శాలువాతో సన్మానించడం జరిగింది.

## నులిపురుగుల నివారణ దినోత్సవం



**చిట్యాల ఆగస్ట్ 11(సాక్ష్యం)** నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా చిట్యాల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఒకటి నుండి 19 సం గల బాలబాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించడం జరిగింది. ఈ సందర్భంగా చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చిట్యాల మండల వైద్యాధికారి డా. సత్య నరేష్ పాల్గొని మాట్లాడుతూ మండలంలోని 24 అంగన్వాడి కేంద్రాలలో 20 ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలో,కళాశాలలో ఆరోగ్య కార్యకర్తలు,ఉపాధ్యాయుల సహకారంతో ఆల్బెండజోల్ మాత్రలను 5225 మంది బాలబాలికలకు 93% మాత్రలు వేయించడం జరిగింది. మిగిలిన చిన్నారులకు ఈనెల 18న మాప్ ఆఫ్ డే కార్యక్రమం సందర్భంగా మాత్రలు వేయించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి నర్సింగరావు,పర్యవేక్షణ అధికారి వెంకటరమణమ్మ, ఎంఈఓ సైదా నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య,ఆరోగ్య కార్యకర్తలు భాగ్యలక్ష్మి,సరళ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ: చింతపల్లి: ఆగస్టు 11 (సాక్ష్యం)** చింతపల్లి మండలంలోని గొడుకొండ్ల (మాల్) వద్ద ఏర్పాటు చేసిన చామల ఫీలింగ్స్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని,చామల ఫీలింగ్స్ స్టేషన్ ను ప్రారంభించి, పెట్రోల్/డీజిల్ బంక్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు,వివిధ హొదాల్లో ఉన్న నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, బంక్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడి పిల్లలకు రెండో జత యూనిఫార్మ్ అందేనా?



**మిర్యాలగూడ రూరల్ ఆగస్ట్ 11(సాక్ష్యం)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ ప్రాంత సర్కారి బడులలో ప్రవేశాలే లక్ష్యంగా యంత్రంగం చర్యలు తీసుకుంటుంది గత ఏడాదితో పోలిస్తే ఈసారి విద్యార్థుల సంఖ్య పెరిగింది 2025-26 విద్య సవంత్సరం మొదలై రెండు నెలలు అయిన విద్యార్థులకు రెండో ఏకరూప దుస్తులు అందాక పోవడంపై విద్యార్థులు కొంతమరకు ఇబంది పడుతూనారు పాఠశాలలు ప్రారంభ సమయంలో జత దుస్తులు పంపిణి చేశారు విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు ఆగస్ట్ 26 నాటికీ అందిచాలని గడువు నిర్దేశించింది.

## జాతీయ నులిపురుగుల దినోత్సవం




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ రవి ఆధ్వర్యంలో మరిపెడ మండలం లో ఉన్నా అన్ని అంగన్వాడీ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు%డ% రెసిడెన్సీ పాఠశాల లో,ఇంటర్, డిగ్రీ కళాశాల లో ఆల్బండాజోలు టాబ్లెట్ వెయ్యడం జరిగింది. 20862 మంది పిల్లల కు గాను 19214 మందికి పంపిణి చేయడం జరిగిందని గుగులోతు రవి తెలిపారు. ఆబ్సెంట్ అయినా పిల్లలకు మరల ఆగష్టు 18 వ తారీకు వెయ్యడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ అనిత దేవి, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తాజా మాజీ పబ్బ మహేష్ గుప్తా




**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, నర్సాపూర్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా శివంపేట మండలఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ పబ్బ మహేష్ గుప్తా నర్సాపూర్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివంపేట్ మండల జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ మండల రాజా రమణ గౌడ్, మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 11 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలోని గూడూరు గ్రామ శివారులో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి మరణించినట్టుగా గుర్తించి గూడూరు గ్రామపంచాయతీ కార్యదర్శి మిర్యాలగూడ రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వగ మిర్యాలగూడ రూరల్ పోలీసు వారు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. 11.08.2025 న ఉదయం సుమారు 07.30 గంటలకు ఒక గుర్తు తెలియని సుమారు 40-45 సం.లు మద్య వయసు గల మగ మనిషి గూడూరు గ్రామ శివారు లోని శ్రీరామ్ ఫైనాన్స్ ముందు గల ఖాళీ స్థలములో చనిపోయి ఉ ండి అతని శరీరం పై బూడిద రంగు ఆఫ్ షర్టు పెద్ద గళ్ళు కల బూడిద రంగు లుంగీ ధరించి ఉన్నాడు. గ్రామ కార్యదర్శి స్థానికుల సమాచారము మేరకు, అట్టి గుర్తుతెలియని మగ మనిషి గత వారం రోజుల నుండి గూడూరు గ్రామ పరిసరాలలో బిక్షాటన చేస్తూ తిరుగుచు%శీ%దేవాడని తెలిసినది, అట్టి మగ వ్యక్తి ఇప్పటివరకు ఎవరు గుర్తించనందున, శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చూరి నందు భద్రపరచనైనది. గూడూరు గ్రామ పంచాయితీ కార్యదర్శి వారి ఫిర్యాదు పైన కేసు నమోదు చేసి, మృతికీ గుర్తింపు గురించి, అన్నీ ప్రచార మాధ్యమాల ద్వారా పబ్లిసిటీ చేసి పై వ్యక్తి వివరాలు ఇతని ఫోటో తో పాటుగా దిన పత్రికలలో ప్రచురించ గలరని కోరుచున్నామని గుర్తించిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని 8712670189, 8712670151 మిర్యాలగూడ రూరల్ పోలీసు వారు తెలిపారు.

## సఖి కేంద్ర మహిళల హక్కులపై అవగాహన కల్పించండి: కలెక్టర్

– బాధిత మహిళలకు అండగా భరోసా కేంద్రాలు


– మెదక్ జిల్లా కేంద్రంలో భరోసా, సఖి సెంటర్స్‌ను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్%జూ% జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 11 ఆగష్టు** సఖి కేంద్రాల ద్వారా మహిళల హక్కుల పై అవగాహన కల్పించాలని,లైంగిక దాడికి గురైన బాధితులకు అండగా భరోసా సెంటర్స్ రక్షణ కల్పిస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో గల భరోసా , సఖి సెంటర్స్ ను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ముందుగా భరోసా సెంటర్స్ సందర్శించి లీగల్, మెడికల్, చిన్నారుల, కౌన్సిలింగ్ స్టేట్మెంట్ రికార్డింగ్ చేయు గదులను పరిశీలించి భరోసా సెంటర్ నిర్వాహణ తీరును ఆరా తీశారు . బాధితులకు నైపుణ్యాలు నేర్పించి సమాజంలో ఉన్నతంగా జీవించేలా భరోసా సెంటర్స్ దోహదపడతాయి అన్నారు. అనంతరం సఖి సెంటర్ ను సందర్శించి నిర్వహణ తీరును నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సఖి సెంటర్ ద్వారా ఇప్పటివరకు 1391 కేసులు పెట్టామని 1131 కేసులకు వివిధ రకాల న్యాయ సేవలు అందించినట్లు,నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు. సఖి కేంద్రానికి వచ్చే బాధితులకు భరోసానిచ్చి న్యాయం అందించేలా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం నిర్వాహకులు రేణుక, లీగల్ కౌన్సిలర్ నిర్మల, ఐపీ అసిస్టెంట్ ఎన్ రమేష్,మల్టీపర్పస్ వర్కర్ .02 ఉమామహేశ్వరి సిబ్బంది భరోసా సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగులను నిర్మూలిద్దాం..

కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్



**మల్కాజిగిరి ఆగస్టు 11 (సాక్ష్యం న్యూస్)** నులి పురుగులతో పిల్లలు అనారోగ్య సమస్యలతో సతమతమవుతుంటారు వాటిని దూరం చేసి చిన్నారులను ఆరోగ్యవం తంగా తీర్చిదిద్దేందుకు వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 1 నుంచి 19 ఏళ్ల లోపు వారందరికీ సోమవారం ఆల్బెం డజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని మధుసూదన నగర్ లో గల విజయ మేరీ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ మాట్లాడుతూ.. నులిపురుగుల వల్ల రక్తహీనత, కడుపునొప్పి, ఆకలి లేకపోవడం, బలహీనత, విరేచనాలు, బరువు తగ్గడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ మేరీ పాఠశాల కరస్పాండెంట్ భీష్మారెడ్డి, పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏఎన్ఎంలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవీయ కోణం, ఉదారత స్వభావాన్ని మరోసారి చాటుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

– రాఖీ కట్టించుకుని సోదర భావాన్ని తెలిపిన కలెక్టర్



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 11 ఆగష్టు** ప్రజావాణి హాలు నందు ప్రజా సమస్యలపై ప్రజల నుండి దరఖాస్తులు జిల్లా కలెక్టర్ స్వీకరించారు అదే సందర్భంలో దివ్యాంగురాలు తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరులో నెలకొన్న సమస్యలను కలెక్టర్కు మొరపెట్టుకున్నారు.. వెంటనే కలెక్టర్ స్పందించి నిబంధనలు అర్హతలు పరిశీలించాలని డి ఎల్ పి ఓ ను ఆదేశించారు. అనంతరం దివ్యాంగురాలు కలెక్టర్ కురాఖీ కట్టాలని వచ్చిన వికలాంగ సోదరీమణులను చూసి చేలించిన కలెక్టర్ వెంటనే కుర్చీలోంచి లేచి వచ్చిరాఖీ కట్టించుకున్నారు. శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోదరీ సోదరీమణుల అనుబంధాలను ప్రేమానురాగాలను పంచుకోవడానికి రాఖీ పండుగ అద్దం పడుతుందని ప్రేమ, ఆప్యాయత అనేది చాటి చెప్పడానికి వైకల్యం అనేది అడ్డు రాదని , ఇది ప్రతి ఒక్కరి హృదయాల్లో పది కాలాలపాటు పదిలంగా ఉ ఒడాలని ఆకాంక్షించారు.

## జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన ఆత్మ కమిటీ మాజీచైర్మన్ గొర్రె వెంకటరెడ్డి



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సాపూర్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో కలిసి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావును కలిశారు. అనంతరం రాష్ట్ర మంత్రి హరీష్ రావు గొర్రె వెంకట్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీఎం మాజీ చెర్మన్ శివకుమార్ కార్పొరేషన్ ఛైర్మన్ మఠం భిక్ష పతి, శివంపేట మండల మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మాజీఎంపీపీ కల్లూరి హరికృష్ణ, శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్ ,రెబల్ రాజిరెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు నరసింహా యాదవు తదితరులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.




# కోహ్లీ, రోహిత్ వన్డేలకు వీడ్కోలు పలుకుతారా?

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా టూర్ తర్వాత రిటైర్ అవుతారా? ప్రస్తుతం భారత క్రికెట్ అభిమానులు నోట వినిపిస్తున్న మాట ఇది. అక్టోబర్ నెలలో ఆస్ట్రేలియాతో జరిగే 3 %వాణ×% మ్యాచ్‌ల సిరీస్ తరువాత కోహ్లీ, రోహిత్ రిటైర్ అవుతారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. దేశ వ్యాప్తంగా ఓ రిపోర్ట్ ప్రకారం కోహ్లీ, రోహిత్ శర్మ ఇదే ఏడాది వన్డేల నుంచి సైతం రిటైర్ కానున్నారు. వన్డే ప్రపంచ కప్ వరకు సైతం వారు కొనసాగరు. ఈ మొత్తం వ్యవహారంపై %దీజజ×% స్పందించింది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ %వాణ×% రిటైర్మెంట్ ఊహాగానాలు అంతర్జాతీయంగా వైరల్ అవుతున్నాయి. ఇద్దరు సీనియర్ క్రికెటర్లు ఆస్ట్రేలియా పర్యటన తర్వాత వన్డేలకు కూడా గుడ్ బై చెప్పవచ్చునని దైనిక్ జాగరణ్ నివేదికలో పేర్కొంది. ఇక అది మొదలుకుని గడిచిన 24 గంటల్లో ఈ అంశం హాట్ టాపిక్ అయింది. వీరిద్దరూ ఇప్పటికే %బ%20, టెస్ట్ ఫార్మాట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించి కేవలం వన్డేల్లో కొనసాగుతున్నారు.

కోహ్లీ, రోహిత్ శర్మలు భారత %వాణ×% జట్టు సెలక్షన్‌కు అందుబాటులో ఉండాలనుకుంటే, దేశవాళీ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో ఆడాల్సి ఉంటుందని నివేదిక పేర్కొంది. న్యూస్ ఏజెన్సీ %ఙు×% ప్రకారం, %దీజజ×% మేనేజ్‌మెంట్ ప్రస్తుతం విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల భవిష్యత్తు గురించి ఆలోచించడం లేదు. ప్రస్తుతం బీసీసీఐ దృష్టి సెప్టెంబర్‌లో జరిగే ఆసియా కప్ 2025, వచ్చే ఏడాది జరగనున్న %బ%20 ప్రపంచ కప్ నెగ్గడంపై ఉంది. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డుకు కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ పెద్ద ఆందోళన కలిగించే విషయం కాదు. '%దీజజ×% ఎప్పుడూ తొందరపాటు నిర్ణయాలు తీసుకోదు. ముఖ్యంగా రిటైర్ అయ్యే ఆటగాళ్ళు చాలా ఫేమస్ అయినప్పుడు, దేశానికి ఎంతో సేవ చేసిన వారు అయినప్పుడు మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తుంది. అక్టోబర్ 25న సిడ్నీలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లకు రిటైర్మెంట్ మ్యాచ్ ఆఫర్ ఇచ్చారని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదు. ఆటగాళ్లు రిటైర్మెంట్ కావడం, కొత్త ఆటగాళ్లకు అవకాశాలు రావడం నిరంతరం జరిగే ప్రక్రియ.

ఏ ఆటగాడు అయినా దేశానికి విజయాలు అందించాలనే లక్ష్యంతో జట్టులో కొనసాగుతారు.' రోహిత్, కోహ్లీ వన్డేలకు రిటైర్మెంట్ వార్తలపై బీసీసీఐ ప్రకారం.. "రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ తీసుకోవాలనుకుంటే, వారు టీ20, టెస్ట్ రిటైర్మెంట్ తీసుకునే ముందు చేసినట్లుగానే %దీజజ×%కి సమాచారం ఇస్తారు. కానీ బోర్డు ప్రస్తుతం వచ్చే ఏడాది జరగనున్న %బ%20 ప్రపంచ కప్, ఈ సెప్టెంబర్‌లో జరనున్న ఆసియా కప్‌లో విజేతగా నిలవడంపై ఫోకస్ చేసింది. బీసీసీఐ ఏ ఆటగాడిని రిటైర్ కావాలని సూచించదు. అది ఆటగాళ్ల వ్యక్తిగత నిర్ణయమే. ప్లేయర్ల ప్రదర్శన ఆధారంగా ఆటగాళ్లు జట్టులో స్థానం దక్కించుకుంటారు" అని బీసీసీఐ పేర్కొన్నట్లు సమాచారం. అయితే టీమిండియాలో ఆడని సమయంలో ఆటగాళ్లు డొమెస్టిక్ మ్యాచ్‌లు ఆడుతూ ఉండాలని గతంలో బీసీసీఐ చేసిన వ్యాఖ్యలు వీరు పాటించాలా, లేదా అనే దానిపై మాత్రం బోర్డు స్పందించలేదు.



## బట్లర్ ఇంట్లో తీవ్ర విషాదం

ఇంగ్లండ్ మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తండ్రి జాన్ బట్లర్ కన్నుమూశారు. ఈ విషయాన్ని జోస్ బట్లర్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్వయంగా వెల్లడించాడు. "రెస్ట్ ఇన్ పీస్ డాడ్.. థాంక్యూ ఫర్ ఎవ్రీథింగ్" అని జోస్ బట్లర్ తన తండ్రితో కలిసి దిగిన ఫోటోను పోస్ట్ చేశాడు. తన తండ్రితో కలిసి వన్డే వరల్డ్ కప్ ట్రోఫీని పట్టుకున్న ఫోటోను జోస్ బట్లర్ షేర్ చేశాడు. అయితే తన తండ్రి మృతికి గల కారణాలను మాత్రం వెల్లడించలేదు. కాగా.. జాన్ బట్లర్ ఆత్మకు శాంతి కలగాలని.. జోస్ బట్లర్ కుటుంబం ధైర్యంగా ఉండాలని కాంక్షిస్తూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఈ విషాద సమయంలో కూడా జోస్ బట్లర్ ది హండ్రెడ్ టోర్నీలో తన జట్టు అయిన మాంచెస్టర్ ఒరిజినల్స్ తరఫున ఆడారు. జోస్ బట్లర్ తండ్రికి నివాళిగా జట్టు సభ్యులందరూ బ్లాక్ ఆర్మ్ బ్యాండ్‌లు ధరించారు. ఈ మ్యాచ్ లో నాలుగు బంతులను ఎదుర్కొన్న జోస్ బట్లర్ ఖాతా తెరవకుండానే వెనుదిరిగాడు.

## ఇకపై పాకిస్తాన్‌తో మ్యాచ్‌లు వద్దు

### శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది

ఆసియా కప్‌లో జరగనున్న భారత్-పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్‌పై శివసేన(యూబీటీ) ఎంపీ ప్రియాంక చతుర్వేది తీవ్రంగా స్పందించారు. ఆ మ్యాచ్‌పై ఆమె ప్రశ్నలు లేవనెత్తారు. ఆమె పాకిస్థాన్‌తో క్రికెట్ సంబంధాలపై పునరాలోచించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒకవైపు పాకిస్థాన్ మనల్ని నిరంతరం బెదిరిస్తుంటే.. మరోవైపు మనం వారితో క్రికెట్ ఆడటానికి సిద్ధమవుతున్నామని ఆమె ప్రశ్నించారు. "ఈ ద్వంద్వ వైఖరి ఎందుకు? ఇకపై పాకిస్థాన్‌తో ఎటువంటి మ్యాచ్‌లు ఉండవని మనం చెప్పలేమా?"



అని ఎంపీ ప్రియాంక చతుర్వేది ప్రశ్నలు గుప్పించారు.పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ చేసిన.."పాకిస్థాన్ మునిగితే సగం ప్రపంచాన్ని కూడా ముంచేస్తుంది" అనే ప్రకటనను ఆమె ఒక డొల్ల బెదిరింపుగా అభివర్ణించారు. "ఇది కేవలం భయపెట్టే ప్రయత్నం మాత్రమే. దీనిలో ఎటువంటి నిజం లేదు. పాకిస్తాన్‌కు ఎలా సమాధానం చెప్పాలో మన వైమానిక దళం ఇప్పటికే చూపించింది. ఆపరేషన్ సిందూర్ దీనికి గొప్ప ఉదాహరణ" అని ఆమె అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అమెరికా గడ్డపై నుంచి భారత్‌కు అణుయుద్ధం గురించి బెదిరిస్తున్నప్పుడు, మనం వారితో క్రికెట్ గురించి ఎందుకు మాట్లాడుతున్నామని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది దేశ ప్రజలకు అన్యాయం అన్నారు. పాకిస్తాన్‌తో మన విధానం స్పష్టంగా ఉండాలని, అన్ని రకాల సంబంధాలపై పునరాలోచించాలని ఆమె డిమాండ్ చేశారు.ఎన్నికల సంఘం ఇండియా కూటమి నాయకులను సమావేశానికి పిలవడంపై ఎంపీ ప్రియాంక చతుర్వేది స్పందిస్తూ.. ఇది బలవంతంగా తీసుకున్న నిర్ణయమని అన్నారు. ప్రజల ఓటింగ్ హక్కుల కోసం ప్రతిపక్షం నిరంతరం పోరాడుతున్నప్పటికీ ఎన్నికల సంఘం, ప్రభుత్వం కుమ్మక్కై ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నాయని ఆమె ఆరోపించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేవనెత్తిన ప్రశ్నలు చాలా ముఖ్యమైనవని ప్రియాంక చతుర్వేది అన్నారు. రాహుల్ మీడియాలో వాస్తవాలను ఎన్నికల సంఘానికి ఆధారాలను సమర్పించినప్పటికీ ఇప్పుడు ఆయనను అఫిడవిట్ కోరడం ప్రతిపక్షం గొంతు నొక్కడానికి ప్రయత్నిస్తున్నట్లు చూపిస్తుందని ఆమె అన్నారు.ఆరోగ్య సేవలను బలోపేతం చేయాలన్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (%=వూ%) చీఫ్ మోహన్ భగవత్ ప్రకటనను ఆమె స్వాగతించారు. ప్రభుత్వం ఆరోగ్య బీమాపై జీఎస్టీని తొలగించి, సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించాలని ఆమె కోరారు. విద్య, ఆరోగ్యం ఏ దేశానికైనా పునాది అని, వాటిపై ప్రభుత్వం సీరియస్‌గా పనిచేయాలని ఆమె అన్నారు.చివరగా, పాకిస్తాన్ మనల్ని బెదిరించినప్పుడు వారితో క్రికెట్ వంటి క్రీడలు ఆడటం అవసరమా అని ప్రియాంక చతుర్వేది ప్రశ్నించారు. పాకిస్తాన్‌పై స్పష్టమైన విధానం ఉండాలని, దేశ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## యశ్ దయాల్ పై నిషేధం విధింపు

ఆర్సీబీ స్టార్ బౌలర్ యశ్ దయాల్‌ను ఇప్పుడు కష్టాలు చుట్టుముట్టాయి. ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ట్రోఫీ అందించడంలో కీలక పాత్ర పోషించిన యశ్ దయాల్ తన ఆటతో అందరినీ ఆకట్టుకున్నాడు. కానీ ఇప్పుడు యశ్ దయాల్ కెరీర్‌కు ముప్పు వాటిల్లే ప్రమాదం కనిపిస్తోంది. యశ్ దయాల్‌పై లైంగిక దాడి ఆరోపణలు రావడంతో ఒక కీలక లీగ్ నుంచి అతడిని నిషేధించారు. యశ్ దయాల్ తనపై వచ్చిన లైంగిక ఆరోపణల కారణంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నాడు. ఈ ఆరోపణల నేపథ్యంలో అతడిని ఒక కీలక లీగ్ నుంచి నిషేధించారు. ఉత్తరప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్(%ఖుజావూ%) అతడిని రాబోయే యూపీ టీ20 లీగ్ నుంచి నిషేధించింది. యశ్ దయాల్‌పై 17 ఏళ్ల మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణలు రాగా.. యూపీసీఏ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో అతని క్రికెట్ కెరీర్ కు ప్రమాదం ఏర్పడింది.ఈ నిర్ణయం వల్ల యూపీ టీ20 లీగ్‌లో గోరఖ్‌పూర్ లయన్స్ జట్టు యశ్ దయాల్‌ను రూ. 7 లక్షలకు కొనుగోలు చేసినప్పటికీ, ఈ సీజన్‌లో అతను ఆడలేడు. యశ్ దయాళ్‌పై జైపూర్‌లోని సాంగనేర్



సదర్ పోలీస్ స్టేషన్‌లో మైనర్ బాలికపై లైంగిక దాడి కేసు నమోదైంది. ఈ కేసులో రాజస్థాన్ హైకోర్టు నుంచి అతనికి ఎలాంటి ఉపశమనం లభించలేదు. ఇది మైనర్‌కు సంబంధించిన కేసు కాబట్టి, అతని అరెస్టుపై స్టే ఇవ్వడానికి కోర్టు నిరాకరించింది. ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టు 22న జరగనుంది. కోర్టు నుండి ఉపశమనం లభించకపోవడంతో యశ్ అరెస్టుకు అవకాశాలు పెరిగాయి. వాస్తవానికి యశ్ దయాల్‌పై లైంగిక వేధింపులు రావడం ఇది రెండోసారి.గతంలో ఘజియాబాద్‌కు చెందిన ఒక మహిళను వివాహం చేసుకుంటానని నమ్మించి లైంగికంగా వేధించాడని ఆరోపణలు వచ్చాయి. ఆ కేసులో అలహాబాద్ హైకోర్టు యశ్ దయాల్ అరెస్టుపై స్టే విధించింది.

కానీ ఇప్పుడు జైపూర్‌లో నమోదైన కొత్త కేసు యశ్ దయాల్ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసింది. ఇదిలా ఉండగా.. యశ్ దయాల్ ఇటీవల ఐపీఎల్ 2025ల ఆర్సీబీ తరఫున మంచి ప్రదర్శన చేసి 15 మ్యాచ్‌లలో 13 వికెట్లు పడగొట్టి జట్టు టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే యశ్ దయాల్‌పై వచ్చిన ఈ తీవ్రమైన ఆరోపణల కారణంగా అతని భవిష్యత్తు ప్రస్తుతం అనిశ్చితిలో ఉంది.

## రిస్క్ తీసుకుని రజనీ సినిమా చూశాను

### ప్రముఖ క్రికెటర్ సంజు శాంసన్

తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన కొత్త సినిమా 'కూలి' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా టికెట్ బుకింగ్స్ జోరుగా సాగుతున్నాయి. చెన్నైతో సహా పలు నగరాల్లో మొదటి రోజు టికెట్లు ఇప్పటికే అమ్ముడయ్యాయి. తమిళనాడులో తెల్లవారుజామున ప్రదర్శనలపై నిషేధం ఉన్నందున చాలా మంది అభిమానులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి సినిమా చూడాలని ప్లాన్ చేసుకుంటున్నారు. ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఈ సినిమాను తెరకెక్కించడంతో అభిమానుల మధ్య భారీ అంచనాలు నెలకొన్నాయి.సూపర్ స్టార్ రజనీకాంత్‌కు అభిమానులు అన్ని వర్గాల నుంచి ఉన్నారు. చాలా మంది బాలీవుడ్ స్టార్లు కూడా రజనీకాంత్‌కు అభిమానులే. ప్రముఖ క్రికెటర్ సంజు శాంసన్ కూడా రజనీకాంత్‌కు వీరాభిమాని కావడం గమనార్హం. కేరళలో పుట్టి పెరిగిన సంజు శాంసన్ ఎల్లప్పుడూ రజనీ సినిమాలు, పాటలు చూడటానికి ఇష్టపడతాడు. రజనీకాంత్ డైలాగ్‌లను ఒక్కటి కూడా వదలకుండా కంఠస్థం చెప్పే అలవాటు కూడా సంజు శాంసన్‌కు ఉంది.ఇటీవల ఒక ఇంటర్వ్యూలో సంజు శాంసన్ తన అభిమానం గురించి ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు.క్రికెటర్



రవిచంద్రన్ అశ్విన్ నిర్వహించిన ఓ ఇంటర్వ్యూలో రజనీకాంత్‌పై తన అభిమానం గురించి సంజు శాంసన్ మాట్లాడాడు. ఒకసారి ఐర్లాండ్‌లో క్రికెట్ మ్యాచ్ ఆడుతున్నప్పుడు, మరుసటి రోజు తనకు ఒక ముఖ్యమైన మ్యాచ్ ఉన్నప్పటికీ, రజనీకాంత్ సినిమా విడుదలైనందున ఒంటరిగా సినిమా చూడటానికి వెళ్లినట్లు సంజు శాంసన్ తెలిపాడు. డబ్లిన్‌లో థియేటర్ ఎక్కడుందో వెతికి, టికెట్ కొనుక్కుని సినిమా చూసి వచ్చినట్లు చెప్పాడు. "నాకు రజనీ అంటే ఎంత ఇష్టమో దీనిని బట్టి అర్థం చేసుకోండి" అని సంజు శాంసన్ అన్నాడు. "నేను పెద్ద రజనీ అభిమానిని. ఆయన సినిమా విడుదలైన మొదటి రోజే చూసేస్తాను. ఒకసారి మేము ఐర్లాండ్లో క్రికెట్ ఆడటానికి వెళ్లాం. మరుసటి రోజు నాకు క్రికెట్ మ్యాచ్ ఉంది. కానీ ఆ రోజు రజనీ సినిమా విడుదలైంది. నేను సినిమా చూడాలనే ఉద్దేశంతో హోటల్ నుండి బయలుదేరి ఒంటరిగా వెళ్ళిపోయాను. డబ్లిన్లో థియేటర్ ఎక్కడ ఉందో వెతికి, అక్కడ రజనీ సినిమా ఆడుతుందో లేదో తెలుసుకుని, టికెట్ తీసుకుని సినిమా చూసి వచ్చాను. అప్పుడు మీరు అర్థం చేసుకోండి, నాకు రజనీ అంటే ఎంత ఇష్టమో" అని సంజు శాంసన్ చెప్పాడు. కూలి సినిమాపై అభిమానుల మధ్య అంచనాలు పెరిగిన సమయంలో సంజు శాంసన్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# క్రికెట్ చరిత్రలో చెక్కుచెదరని 5 రికార్డులు

ప్రతి సంవత్సరం క్రికెట్‌లో కొత్త రికార్డులు నమోదవుతూనే ఉంటాయి, కానీ కొన్ని రికార్డులు బద్దలు కొట్టడం దాదాపు అసాధ్యం అని చెప్పవచ్చు. అందులో సచిన్ టెండూల్కర్ 100 సెంచరీల రికార్డు కూడా ఒకటి. కోహ్లీ సచిన్ శత సెంచరీల రికార్డును ఈజీగా బద్దలుకొడతారని అన్నారు. కానీ అంత తేలికకాదని తేలిపోయింది. సర్ డాన్ బ్రాడ్‌మన్ టెస్ట్ క్రికెట్‌లో అద్భుత బ్యాటింగ్ సగటు కలిగి ఉన్నారు. క్రికెట్ దేవుడిగా పేరుగాంచిన భారత మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తన కెరీర్‌లో 100 సెంచరీలు సాధించాడు. ఇది దాదాపు ప్రతి క్రికెటర్ కలలుగనే రికార్డు.. కానీ ఈ రికార్డ్ బద్దలు కొట్టడం దాదాపు అసాధ్యం. 70, 80 సెంచరీలు చేయడం సాధ్యమే కానీ, వంద శతకాలు అంటే ఆ స్థాయిలో రిటైర్మెంట్ వరకు ఆడక తప్పదు.ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ సర్ డాన్ బ్రాడ్‌మన్ పేరు మీద ఏ బ్యాట్స్‌మన్ కూడా చేరుకోలేని ఒక రికార్డు ఉంది. బ్రాడ్‌మన్ 52 టెస్ట్ మ్యాచ్‌లలో 99.94 సగటుతో 6996 పరుగులు చేశాడు. 60 సగటు కొనసాగించడమే కష్టమవుతోంది. ఇక 70 అనే బ్యాటింగ్ సగటునే ఊహించలేం.ఒకే వన్డే మ్యాచ్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన రికార్డు టీమిండియా కెప్టెన్ రోహిత్



శర్మ పేరిట ఉంది. రోహిత్ శర్మ 2014లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 264 పరుగులు సాధించాడు. హిట్ మ్యాన్ రోహిత్ శర్మ చేసిన ఈ రికార్డును కూడా ఎవరైనా బద్దలు కొట్టడం అంత సులభం కాదు. కెరీర్ మొత్తంలో ఓ వన్డేలో ఎవరైనా రోహిత్ చేసిన ఈ స్కోరును దాటినా.. వన్డేల్లో 3 డబుల్ సెంచరీలను చేయడం కూడా దాదాపు అసాధ్యం. ఇంగ్లండ్ ఆఫ్ స్పిన్ బౌలర్ జిమ్ లేకర్ ఒక టెస్ట్ మ్యాచ్ లో ఏకంగా 19 వికెట్లు తీశారు.

1956లో ఒక టెస్ట్‌లో 69 సంవత్సరాల కిందట 19 వికెట్లు తీశాడు. ఈ రికార్డు నేటికీ బద్దలు కాలేదు. ఇది దాదాపు అసాధ్యం అని క్రికెట్ ఫ్యాన్స్ సైతం చెప్పేస్తారు. కానీ ఓ ఇన్నింగ్స్ లో 10 వికెట్లు మాత్రం అనిల్ కుంబ్లే లాంటి బౌలర్ చేసి చూపించాడు. శ్రీలంక గొప్ప బౌలర్ ముత్తయ్య మురళీధరన్ అంతర్జాతీయ క్రికెట్‌లో మేటి బౌలర్. స్పిన్ మాంత్రికుడు ముత్తయ్య మురళీధరన్ అంతర్జాతీయ క్రికెట్‌లో ఏకంగా 1347 వికెట్లు తీశాడు. ఇందులో టెస్టుల్లోనే 800 వికెట్లు, వన్డేల్లో 534 వికెట్లు, టీ20ల్లో 13 వికెట్లు తీశాడు. దిగ్గజ బౌలర్ మురళీధరన్ వికెట్ల రికార్డును బద్దలు కొట్టడం కూడా దాదాపు అసాధ్యం అని చెప్పవచ్చు. దాదాపు 15 ఏళ్లకు పైగా క్రికెట్ ఆడితే.. ఏ గాయాలు లేకుండా అన్ని ఫార్మాట్లలో కొనసాగితే మాత్రం ఈ రికార్డుకు సమీపానికి రావచ్చు.




## వైభవ్ సూర్యవంశీపై బీసీసీఐ ఫోకస్!

భారత్‌లోని అత్యంత ప్రతిభావంతులైన యువ బ్యాటర్లలో ఒకడైన వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఆస్ట్రేలియా పర్యటన కోసం ప్రత్యేక శిక్షణ పొందుతున్నాడు. ఈ 14 ఏళ్ల యువ సంచలనం ఇప్పటికే తన ప్రతిభతో క్రీడా ప్రపంచంలో ప్రకంపనలు సృష్టించాడు. ఇంగ్లండ్ నుంచి తిరిగి వచ్చిన వెంటనే రాజస్థాన్ రాయల్స్‌తో ప్రత్యేక ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాడు. అక్కడి నుంచి నేరుగా నేషనల్ క్రికెట్ అకాడమీ కి వెళ్లిన వైభవ్ సూర్యవంశీ కోసం ఒక ప్రత్యేక శిక్షణ షెడ్యూల్‌ను రూపొందించారు. దీనిలో ముఖ్యంగా టెక్నికల్ డ్రిల్స్, మ్యాచ్ పరిస్థితులపై దృష్టి సారించే విధంగా శిక్షణ ఇచ్చారు. ఈ నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీ చిన్ననాటి కోచ్ మనీష్ ఓఝా మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం కేవలం ఆస్ట్రేలియా పర్యటన కోసం కాదని.. భవిష్యత్తు కోసమని చెప్పారు. భారత క్రికెట్ భవిష్యత్ కోసం బీసీసీఐ తీసుకున్న వ్యూహాత్మక నిర్ణమయని తెలిపారు. "సీనియర్ ఆటగాళ్లు రిటైర్ అవుతున్నందున వారి స్థానాన్ని భర్తీ చేయడానికి యువ ఆటగాళ్లను సిద్ధం చేయాలి. ఈ శిక్షణ ఆ ప్రక్రియలో భాగమే. మేము ఒక్కొక్కరిని ఎంపిక చేసి, అంతర్జాతీయ క్రికెట్‌కు అవసరమైన అన్ని నైపుణ్యాలలో వారిని నిష్ణాతులను చేస్తాం." అని మనీష్ ఓఝా వివరించారు."వైభవ్ సూర్యవంశీ దూకుడుగా ఆడే బ్యాటింగ్ శైలి టీ20, వన్డే క్రికెట్లలో మంచి విజయాన్ని తెచ్చిపెట్టింది. ఐపీఎల్, అండర్-19, విజయ్ హజారే టోర్నమెంట్లలో ఈ ప్రతిభను చూశాం. అయితే టెస్ట్ ఫార్మాట్‌లో వైభవ్ ప్రదర్శనలో స్థిరత్వం ఇంకా పెరగాలి" అని మనీష్ ఓఝా అభిప్రాయపడ్డారు. "వైభవ్ బలహీనత ఏంటంటే, తెల్ల బంతి క్రికెట్‌తో పోలిస్తే టెస్ట్ ఫార్మాట్‌లో అతని ప్రదర్శన స్థాయి తగ్గుతుంది. మా లక్ష్యం ఆ స్థిరత్వాన్ని మెరుగుపరచడమే. అతను 10 ఇన్నింగ్స్‌లు ఆడితే, కనీసం 7-8 ఇన్నింగ్స్‌లు ప్రభావవంతంగా ఉండాలి" అని మనీష్ ఓఝా అన్నారు.ఈ శిక్షణలో వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్‌తో పాటు అతని ఫిట్‌నెస్, ఫీల్డింగ్, ఇతర అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఇంకా టీనేజ్‌లో ఉన్న వైభవ్ సూర్యవంశీ ఒక కీలక దశలో ఉన్నాడు. సహజమైన టాలెంట్ ఇప్పటికే వైభవ్ సూర్యవంశీని నిలబెడుతోంది. కానీ పూర్తి స్థాయి అంతర్జాతీయ ఆటగాడికి ఎదగడానికి ఇంకా చాలా దూరం ప్రయాణించాలి. బెంగళూరులోని ఈ శిక్షణ శిబిరం దాదాపు ఒక వారం పాటు కొనసాగుతుంది. ఆ తర్వాత వైభవ్ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లే జట్టుతో కలిసి ప్రాక్టీస్ చేస్తాడు.

# వార్ 2'తో మళ్లీ అభిమానుల్ని రెండు కాలర్స్ ఎత్తుకునేలా చేస్తాను

బొమ్మ అదిరిపోయింది. పండుగ చేసుకోండి.. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్

★ తారక్ మీకు (అభిమానులు) అన్న.. నాకు తమ్ముడు.. మనమంతా ఓ కుటుంబం.. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హృతిక్ రోషన్

ఇండియన్ ఐకానిక్ స్టార్స్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కాంబోలో YRF (యశ్ రాజ్ ఫిల్మ్స్) బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మాతగా అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వార్ 2'. ఈ మూవీలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను ఆగస్ట్ 14న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ మూవీని తెలుగులోకి సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద నాగవంశీ తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పాటలు, టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా అభిమానుల్లో అంచనాలు పెంచేశాయి. చిత్రం విడుదల తేదీ దగ్గర పడుతున్న క్రమంలో ఆదివారం (ఆగస్ట్ 10) నాడు భారీ ఎత్తున ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో..

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ మాట్లాడుతూ .. 'అభిమానులతో ఇలా కలిసి సెలెబ్రేట్ చేసుకునేలా చేసిన మా వంశీకి థాంక్స్. బాద్ షా ఫంక్షన్‌లో వరంగల్‌కు చెందిన అభిమాని చనిపోయారు. అప్పటి నుంచి ఇలా పబ్లిక్ ఫంక్షన్‌లకు కాస్త దూరంగా ఉంటూ వచ్చాను. నా 25 ఏళ్ల సినీ జర్నీని సెలెబ్రేట్ చేయాలని నన్ను ఫోర్స్ చేసిన వంశీకి, వంశీని ఫోర్స్ చేసిన అభిమానులకు థాంక్స్. 'వార్ 2' చేయడానికి ప్రధానం కారణం ఆదిత్య చోప్రా. 'వార్ 2' చేయాల్సిందే అని నన్ను వెంటపడిన ఆదిత్య చోప్రాకి థాంక్స్. అభిమానులు గర్వపడేలా చేస్తాను ఆదిత్య చోప్రా గారు నాకు భరోసానిచ్చారు. నన్ను ఇందులో భాగం చేసిన యశ్ రాజ్ ఫిల్మ్స్ టీంకు థాంక్స్. ముంబైలో నన్ను ఎంతో కంఫర్ట్‌గా చూసుకున్న టీంకు థాంక్స్. మళ్లీ YRF టీంతో పని చేయాలని అనుకుంటున్నాను. 'బ్రహ్మాస్త్ర' ఈవెంట్‌కు నేను రావాల్సింది. కానీ అప్పుడు కుదరలేదు. కానీ ఇప్పుడు ఆయన దర్శకుడిగా, నేను హీరోగా ఇక్కడకు వచ్చాం. 'వార్ 2'ని అయాన్ మాత్రమే తెరకెక్కించగలడు అని ఆగస్ట్ 14న అందరికీ తెలుస్తుంది. ఎన్ని నిద్రలేని రాత్రులు అయాన్ గడిపారో నాకు తెలుసు. 2025లో ఓ బ్లాక్ బస్టర్ డైరెక్టర్‌గా అయాన్ నిలుస్తారు. 'వార్ 2' కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. 25 ఏళ్ల క్రితం 'కహోనా ప్యార్ హై'లో హృతిక్ డ్యాన్స్ చూసి నాకు ఆశ్చర్యం వేసింది. మైకేల్ జాక్సన్ తప్పా ఎవ్వరు కనిపించని నాకు హృతిక్ కనిపించారు. ఇండియాలో ఫైనెస్ట్, రీప్లేస్ చేయలని యాక్టర్ హృతిక్ మాత్రమే. ఆయనకు సినిమా పట్ల ఎంతో ప్యాషన్, అంకిత భావం ఉంటుంది. 25 ఏళ్ల తరువాత ఆయనతో కలిసి, ఆయనతో పాటుగా నటించాను. హృతిక్ రోషన్ ఈజ్ ది గ్రేటెస్ట్ డ్యాన్సర్. అలాంటి ఆయన పక్కన డ్యాన్స్ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ఎవరు బాగా చేశారన్న పోటీ కాదు ఇది. నేను గొప్ప డ్యాన్సర్ అని మీకు (అభిమానులు) అనిపిస్తుంది. మన కంటే కూడా డ్యాన్స్ చేసేవారున్నారు. నేను ఆయన్నుంచి చాలా నేర్చుకున్నాను. నన్ను నేను ఆయనలో చూసుకున్నాను. 75 రోజులు ఆయనతో కలిసి పని చేశాను. మళ్లీ మళ్లీ ఆయనతో కలిసి పని చేయాలని కోరుకుంటున్నాను. నేను సౌత్ నుంచి వచ్చాను. రాజమౌళి గారు ఆ హద్దుల్ని చెరిపేశారు. సౌత్ నుంచి వచ్చి నన్ను అంత బాగా చూసుకున్న హృతిక్ గారికి థాంక్స్. 'వార్ 2' మూమెంట్స్‌ని నేను జీవితాంతం గుర్తు పెట్టుకుంటాను. 'వార్ 2' అనేది ఎన్టీఆర్ హిందీలోకి వెళ్తున్న చిత్రమే కాదు.. హృతిక్ గారు తెలుగులోకి వస్తున్న చిత్రం. అభిమానులంతా కూడా హృతిక్‌ను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారు. 'నిన్ను చూడాలని' చిత్రంతో నా కెరీర్ మొదలైంది. స్వర్గీయ రామోజీరావు గారు నన్ను పరిచయం చేశారు. అప్పుడు మా నాన్న గారు, అమ్మ గారు తప్పా ఇంకెవ్వరూ నా పక్కన లేరు. ఆధోని నుంచి ముజీబ్ అనే అభిమాని మొదటగా వచ్చారు. అలా మొదలైన నా జర్నీలో ఇప్పుడు ఇంత అభిమానులు దొరికారు. అభిమానుల నుంచి ఇంత ప్రేమ దొరకడం నా పూర్వ జన్మ సుకృతం. ఇన్నేళ్లలో నాతో ఎంతో మంది అభిమానులు కలిసి వస్తున్నారు. దీనంతటికి కారణమైన కీర్తి శేషులు మా తండ్రి హరికృష్ణ గారికి, మా అమ్మ శాలిని, మా అమ్మ లక్ష్మీ గారికి, మా అన్న కీర్తి శేషులు జానకీ రామ్, ఇంకో అన్న కళ్యాణ్ రామ్ గారికి ధన్యవాదాలు. ఈ జర్నీలో నన్ను ఆదరించి, ప్రేమించిన ప్రతీ దర్శక, నిర్మాతలకు శిరస్సువంచి పాదాభివందనాలు చేస్తున్నాను. 25 ఏళ్లు నన్ను ప్రోత్సహిస్తున్న మీడియా మిత్రులకు పాదాభివందనాలు. నా వెన్నంటే నడిచిన మిత్రులు, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు. విశ్వ విఖ్యాత నట సార్వ భౌమ, నటరత్న, పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు గారి ఆశీస్సులు నా మీద ఉన్నంత కాలం నన్ను ఎవ్వరూ ఆపలేరు. రత్నల్లాంటి ఇద్దరు పుత్రుల్ని ఇచ్చిన నా భార్య ప్రణతికి, పెద్ద కొడుకు అభయ్, చిన్న కొడుకు భార్గవ్‌కి నమస్కారాలు బాగుండదు కానీ హగ్స్ ఇస్తాను (నవ్వుతూ). ఒక తల్లికి పుట్టకపోయినా, నన్ను కడుపులో పెట్టుకుని, నా బాధలో పాలు పంచుకునే, ఆనందంలో ఆనందాన్ని పంచుకునే, నేను నా ఇంట్లో సుఖంగా పడుకున్నా.. అభిమానులకు ఎంత చేసినా, ఏం చేసినా రుణం తీర్చుకోలేను. కొడుకుగా మా నాన్న గారు జన్మను ఇచ్చినా.. నా ఈ జన్మ మాత్రం అభిమానులకే అంకితం. అభిమానుల ప్రేమే నాకు చాలు. అభిమానుల్ని గర్వపడేలా చేసేందుకే ఎప్పుడూ ప్రయత్నిస్తుంటాను. ఈ 25 ఏళ్ల ప్రయాణంలో నా వెన్నంటే ఉన్న అభిమానులకు శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నా. దేవుడి ఆశీస్సులతో ఇంకొన్నేళ్లు మనం ఇలానే కలిసి ముందుకు వెళ్దాం. 'వార్ 2'తో మళ్లీ అభిమానుల్ని రెండు కాలర్స్ ఎత్తుకునేలా చేస్తాను. ఎవ్వరెన్ని మాట్లాడుకున్నా సరే బొమ్మ అదిరిపోయింది. పండుగ చేసుకోండి.. ఇంకా నాలుగు రోజులు మాత్రమే ఉంది. చాలా కష్టపడి ఈ మూవీని చేశాం. ఆ ట్విస్టుల్ని మాత్రం బయట పెట్టకండి. 'వార్ 2'లో డ్యాన్సులు, ఫైట్స్ అదిరిపోయాయి. కావాల్సిన అన్ని అంశాలుంటాయి. 'వార్ 2' హిందీ సినిమా మాత్రమే కాదు.. తెలుగు సినిమా కూడా. 'వార్ 2' సక్సెస్ మీట్‌లో మళ్లీ కలుద్దాం' అని అన్నారు.



బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ మాట్లాడుతూ .. 'తారక్ మీకు (అభిమానులు) అన్న.. నాకు తమ్ముడు.. మనమంతా ఓ కుటుంబం. అభిమానుల్ని ఇలా ఇక్కడ చూస్తుండటం ఆనందంగా ఉంది. 'క్రిష్' మూవీని ఇక్కడ షూట్ చేశాం. తెలుగు వాళ్లు నా మీద ఎంతో ప్రేమను చూపిస్తుంటారు. 'వార్ 2' రావడానికి ఇంకా నాలుగు రోజుల సమయం ఉంది. యుద్ధానికి రెడీగా ఉన్నారా?.. తారక్, నేను సహ నటులుగా జర్నీని స్టార్ట్ చేశాం.. కానీ ఓ అన్నాతమ్ముడిలా మారిపోయాం. తారక్‌ను ఇప్పుడు ఎలా ప్రేమిస్తున్నారో.. ఎప్పటికీ అలానే ప్రేమిస్తూనే ఉండాలి.. మీ ప్రేమకు తారక్ అర్హుడు. నా 25 సినీ ప్రయాణంలో 'వార్ 2' టాప్ ప్లేస్‌లో ఉంటుంది. కబీర్ పాత్రకు అద్భుతమైన రెస్పాన్స్, గొప్ప ప్రేమ లభించింది. ఈ పాత్రను పోషించడం నాకు ఆనందంగా, గర్వంగా ఉంది. ఈ సారి మరింత ఇంటెన్స్, డ్రామా ఉంటుంది. తారక్ ఈ ప్రాజెక్ట్‌లోకి రావడంతో మరింత స్పెషల్‌గా మారింది. తారక్, నేను ఈ మూవీ కోసం చాలా కష్టపడ్డాం. ఎన్నో సార్లు గాయాలు కూడా అయ్యాయి. కానీ తారక్ కష్టం చూసి నేను మరింత ఎనర్జీతో పని చేశాను. అయాన్ విజన్ చూస్తే నాకు ఏదీ కూడా కష్టంగా, భారంగా అనిపించలేదు. ఈ రోజు ఇలా అభిమానుల ప్రేమను చూస్తే 'వార్ 2' కోసం మేం పడిన కష్టానికి తగ్గ ప్రతిఫలం వచ్చిందని అనిపిస్తోంది. తారక్‌లో నన్ను నేను చూసుకున్నాను. సినిమాలో ఇండస్ట్రీకి మేం వచ్చి 25 ఏళ్లు అవుతోంది. ఆయన ఫస్ట్ టేక్ ఆర్టిస్ట్. ఆయన్నుంచి నేను ఎంతో నేర్చుకున్నాను. సెట్‌కు, షాట్‌కు వంద శాతం కాన్ఫిడెన్స్‌తో వెళ్లేవారు. ఆయన ఎప్పుడూ కూడా షాట్‌ను చెక్ చేయలేదు. నేను ఆయన నుంచి అది నేర్చుకున్నాను. తారక్ అద్భుతంగా వంట చేస్తారు. మేం మళ్లీ సినిమాలు చేస్తామో లేదో తెలీదు కానీ.. లైఫ్ లాంగ్ ఆయన చేసిన బిర్యానీని తింటూనే ఉంటాను. ఆగస్ట్ 14న మా 'వార్ 2' చిత్రం రాబోతోంది. చూసి ఎంజాయ్ చేయండి' అని అన్నారు.

స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ .. 'నందమూరి తారక రామారావు గారితో నాది 25 ఏళ్ల ప్రయాణం. హృతిక్ గారు నటించిన 'కహోనా ప్యార్ హై' మూవీని చూసి థియేటర్లో చప్పట్లు కొట్టాను. అయాన్ తీసిన 'యే దివానీ హై జవానీ' మూవీని డజను సార్లు చూశాను. నాగవంశీ నా కుటుంబ సభ్యుడు. ఇలాంటి వారందరినీ ఇలా కలుసుకోవడం ఆనందంగా ఉంది. 'మ్యాడ్' ఈవెంట్లో ఇది దేవర నామ సంవత్సరం అని చెప్పాను. ఇప్పుడు 'హృతిక్ రామారావు' నామ సంవత్సరంగా ప్రకటిద్దాం. ఇద్దరూ కలిసి డ్యాన్స్ చేస్తుంటే చూడటానికి రెండు కళ్లు చాల్లేదు. 72 గంటల తరువాత ఈ మూవీని చూసి అందరం ఎంజాయ్ చేద్దాం. 'వార్ 2'లో కేవలం ఫైట్స్ మాత్రమే ఉండవని అయాన్ స్పీచ్ తరువాత అర్థమైంది. కేవలం ఫైట్స్ కావాలని అనుకుంటే ఎన్టీఆర్ వరకు ఎందుకు వస్తారు?.. బంగారం ఉంటే నగ చేసుకుంటాం కానీ.. బీరువాలో పెట్టుకోం కదా?.. ఎన్టీఆర్ అంటేనే సిల్వర్ స్క్రీన్‌కు వన్నె తెచ్చేవాడు. అలాంటి ఎన్టీఆర్‌ను అయాన్ గట్టిగానే వాడుకుని ఉంటాడు. టైటిల్ చూస్తే 'వార్ 2' అని ఉంది.. కానీ హృతిక్, ఎన్టీఆర్ మాత్రం చాలా స్నేహంగా కనిపిస్తున్నారు. చూస్తుంటే ఎన్టీఆర్‌కు హృతిక్ చెడ్డవారు, హృతిక్‌కు ఎన్టీఆర్ చెడ్డవారు అన్నట్టుగా ఉంది. ఏది ఏమైనా సినిమా మాత్రం మంచిగా ఉంటుంది. ఎన్టీఆర్, హృతిక్ ఇద్దరూ కూడా ఒకరు వింధ్య పర్వతం, హిమాలయ పర్వతంలా అనిపిస్తుంది. అలాంటి ఇద్దరిని పెట్టి సినిమా తీసిన అయాన్‌కు హ్యాట్సాఫ్. ట్రైలర్ చూస్తేనే మూవీ ఎలా ఉండబోతోందో అర్థం అవుతోంది. వినాయక చవితి పండుగ కంటే వారం ముందే 'వార్ 2' రాబోతోంది. మా వంశీ, అయాన్, యశ్ రాజ్ ఫిల్మ్స్‌కి పెద్ద విజయం దక్కాలి. ఆగస్ట్ 14న 'వార్ 2'ని అందరూ చూడండి' అని అన్నారు.

నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ .. 'ప్రపంచ వ్యాప్తంగా ఎన్టీఆర్ పేరు వినిపిస్తోంది. హృతిక్ సర్‌కి టాలీవుడ్‌లోకి వెల్కమ్. అయాన్ హ్యాట్రిక్ హిట్ ఇవ్వబోతోన్నారు. అక్షయ్ తీసిన 'సయారా' బ్లాక్ బస్టర్ అయింది. తారక్, హృతిక్ చేసిన పాట సరైన టైంలో వస్తుంది. అభిమానులు పేపర్లు రెడీ చేసుకుని పెట్టుకోండి. ఆగస్ట్ 14 కోసం మేమంతా ఎదురుచూస్తున్నాం' అని అన్నారు.

★ నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ.. "వార్ 2'ని చూస్తుంటే తారక్ అన్నని హిందీలోకి కాకుండా.. హృతిక్ గారిని తెలుగులోకి తీసుకు వస్తున్నట్టుగా ఉంది. 'వార్ 2'లో తారక్ అన్నని చూసిన తరువాత ఏ తెలుగు డైరెక్టర్ కూడా ఇంత బాగా చూపించలేదే అని అభిమానులు అనుకుంటారు. 'దేవర' కంటే పదింతలు ఎక్కువ ఓపెనింగ్స్‌ను అభిమానులు ఇవ్వాలి. హిందీలో డే వన్ నెట్ కంటే మనం ఎక్కువ ఇవ్వాలి. ఇక మీ (అభిమానులు) మీదే 'వార్ 2'ని వదిలేస్తున్నాను. 'వార్ 2' సినిమా అద్భుతంగా వచ్చింది. ఏ ఒక్కరూ నిరాశ చెందరు. బాగా లేకపోతే నన్ను ఎలాగూ తిడతారు కదా.. ఈ సారి పదింతలు తిట్టండి. 'వార్ 2' చూసిన తరువాత అద్భుతమైన తెలుగు సినిమా చూశామనే ఫీలింగ్ రాకపోతే ఇంకోసారి మైక్ పట్టుకుని సినిమా చూడండని అడగను' అని అన్నారు.

చిత్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ మాట్లాడుతూ .. 'హృతిక్ సర్, ఎన్టీఆర్ సర్‌లతో పని చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఇది నాకు దక్కిన గౌరవం. 'వార్ 2' జర్నీలో భాగం అవ్వడం నా అదృష్టం. 'బ్రహ్మాస్త్ర' సినిమాకు ఎన్టీఆర్ గారు గెస్ట్‌గా రావాల్సింది. ఇప్పుడు ఆయనతోనే మూవీని చేశాను. ఇదంతా కూడా విధి, ఫుల్ ఆఫ్ లైఫ్ సర్కిల్ అని నాకు అనిపిస్తుంది. ఇంత వరకు ఈ మూవీ సోల్ ఏంటి? అసలు కథ ఏంటి? అన్నది చూపించలేదు. 'వార్ 2'ని చూసిన తరువాత అందరూ సర్ ప్రైజ్ అవుతారు. మేం హృతిక్ సర్, ఎన్టీఆర్ సర్‌లను తెరపై అద్భుతంగా చూపించాలని ఈ రెండేళ్లు మేం చాలా కష్టపడ్డాం. ఎంత ఒత్తిడిగా అనిపించినా ఈ మూవీ సోల్‌ని మిస్ అవ్వకుండా, ఎంతో ఎంటర్టైనింగ్‌గా చిత్రీకరించాం. 'వార్' చిత్రం నాకు ఎంతో ఇష్టం. హృతిక్ సర్ కోసం రెండు, మూడు సార్లు చూశాను. ఇక 'వార్ 2' మూవీని డైరెక్ట్ చేయాలని అనుకున్నప్పుడు ఎంతో పెద్ద బాధ్యత నా మీద ఉందని అర్థమైంది. 'వార్ 2'లో డిఫరెంట్ స్టోరీ, డిఫరెంట్ సోల్ ఉంటుంది. 'వార్', 'వార్ 2' మధ్య ఉన్న తేడా ఆగస్ట్ 14న మీకు తెలుస్తుంది. ఇద్దరి హీరోల్ని అద్భుతంగా చూపించాం. ఎన్టీఆర్ వర్సెస్ హృతిక్, హృతిక్ వర్సెస్ ఎన్టీఆర్ అన్నట్టుగా ఉంటుంది. మూవీని చూసిన తరువాత ఎవరు గుడ్ గాయ్?, ఎవరు బ్యాడ్ గాయ్? అన్నది ఆడియెన్స్ చెబుతారు' అని అన్నారు. సహ నిర్మాత అక్షయ్ విధ్వానీ మాట్లాడుతూ .. 'ఎన్టీఆర్ గారు, హృతిక్ గారు నటించిన 'వార్ 2' కోసం మేం ఎంతో ఎదురుచూస్తున్నారు. ఎన్టీఆర్, హృతిక్ గారు ఇండస్ట్రీలోకి వచ్చి 25 ఏళ్లు అవుతున్నాయి. ఈ టైంలో 'వార్ 2' వస్తుండటం మరింత స్పెషల్‌గా మారింది. ఈ చిత్రంలో ఈ ఇద్దరూ అద్భుతం చేశారు. ఎన్టీఆర్‌ను చూసి అభిమానులు మరింతగా సంబరాలు చేసుకుంటారు.

## రెబల్ స్టార్ ప్రభాస్ లాంచ్ చేసిన నారా రోహిత్, వెంకటేష్ నిమ్మలపూడి, సందీప్ పిక్చర్ ప్యాలెస్ సుందరకాండ హిలేరియస్ ఫన్ & లవ్ రైడ్ ర్యాప్ ట్రైలర్

హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ' ఆగస్టు 27న విడుదలకు సిద్ధమవుతోంది. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ (SPP) బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. టీజర్, పాటలు స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. తాజాగా రెబల్ స్టార్ ప్రభాస్ సుందరకాండ ర్యాప్ ట్రైలర్ లాంచ్ చేశారు. ట్రైలర్ హిలేరియస్ ఫన్ & లవ్ రైడ్ ని ప్రామిస్ చేసింది.

ఓ మిడిల్ ఏజ్ బ్యాచిలర్ తన లైఫ్ పార్ట్‌నర్‌లో ఉండాల్సిన అయిదు క్వాలిటీస్ కోసం సెర్చ్ చేయడం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఈ జర్నీ లో అతని కాలేజి డేస్ లవ్ స్టోరీ, ప్రజెంట్ లవ్ స్టోరీ.. ఇలా రెండు ప్రేమకథలతో హిలేరియస్ గా సాగుతుంది. ట్రైలర్‌లో ఈ రెండు



టైమ్‌లైన్‌ల మధ్య లవ్ టగ్–ఆఫ్–వార్‌ని ఫన్, మనసుని హత్తుకునే ఎమోషన్‌తో అద్భుతంగా చూపించారు.

ర్యాప్ స్టైల్లో కట్ చేసిన ఈ ట్రైలర్ ఫ్రెష్‌గా, సినిమా లైట్–హార్టెడ్ వైబ్‌ని ప్రజెంట్ చేసింది. నారా రోహిత్ కామెడీ టైమింగ్ అదిరిపోయింది. ఆయనకి తోడు నరేశ్, సత్య, వీటీవీ గణేష్, అభినవ్ గోమటం స్క్రీన్ మీద ఎంటర్‌టైన్‌మెంట్ పుష్కలంగా పండించారు. డైరెక్టర్ వెంకటేశ్ రాసిన సీన్‌లు క్రిస్ప్‌గా, సిట్యుయేషనల్ కామెడీ, ఎమోషనల్ బీట్స్‌కి స్మార్ట్ బ్యాలెన్స్ చేశాయి. ట్రైలర్ హిలేరియస్ గా వుంది.

ప్రదీప్ ఎం. వర్మ సినిమాటోగ్రఫీ కలర్ ఫుల్ గా వుంది, లియాన్ జేమ్స్ మ్యూజిక్‌లో రాప్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకి స్పెషల్ ఫీల్ ఇచ్చింది. ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్వాలిటీలో వున్నాయి. రాజేష్ పెంటకోట ఆర్ట్ డైరెక్టర్‌గా, సుందీప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా పనిచేశారు.

మొత్తానికి, రాప్ ట్రైలర్ ఎంటర్‌టైనింగ్ మూడ్‌ను సెట్ చేస్తూ, ఇంకో రెండు వారాల్లో రానున్న సినిమాపై మంచి అంచనాలు పెంచింది.

## నేచురల్ స్టార్ నాని, శ్రీకాంత్ ఓదెల, సుధాకర్ చెరుకూరి, SLV సినిమాస్ గ్లోబల్ యాక్షనర్ 'ది ప్యారడైజ్' నుంచి నాని ఫెరోషియస్ అవతార్ లో స్పార్క్ ఆఫ్ ప్యారడైజ్ రిలీజ్

నేచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ గ్లోబల్ యాక్షనర్ 'ది ప్యారడైజ్' లో ఇంతకు ముందు ఎన్నడూ చేయని ఇంటెన్స్ క్యారెక్టర్ చేస్తున్నారు. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, SLV సినిమాస్ బ్యానర్ పై నిర్మాత సుధాకర్ చెరుకూరి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారు. రా స్టేట్మెంట్, రెండు పవర్ ఫుల్ ఫస్ట్–లుక్ పోస్టర్లతో ఈ చిత్రం ఇప్పటికే సంచలనం సృష్టించింది. తాజాగా బిహైండ్ ది సీన్స్ 'స్పార్క్ ఆఫ్ ప్యారడైజ్' గ్లింప్స్ ని రిలీజ్ చేశారు మేకర్స్.

జైల్ బ్యాక్ డ్రాప్ లో సాగే స్పార్క్ ఆఫ్ ప్యారడైజ్ వీడియోలో, రామోజీ ఫిలిం సిటీలో 15 రోజుల పాటు షూట్ చేసిన పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్ కి ఎక్సైటింగ్ గ్లింప్స్ కనిపించాయి. కత్తులు పట్టుకున్న ఖైదీలు చుట్టుముట్టినప్పటికీ, నాని పాత్ర ఒంటరిగా, చేతిలో ఆయుధం లేకుండా, ఏమాత్రం భయపడకుండా, సీట్లో కూర్చొని ధైర్యంగా వారిని సవాలు చేస్తూ కనిపించడం అదిరిపోయింది.



రెండు జడలు, ముఖం మీద గాట్లు, రఫ్ & టఫ్ లుక్‌తో నాని పవర్ ఫుల్ గా కనిపించారు. చుట్టూ గందరగోళం జరుగుతున్నా, సీట్లో కూర్చొని, కత్తులు పట్టుకున్న గుంపుని కూల్ గా గమనించడం ఫెరోషియస్ గా వుంది. దర్శకుడు శ్రీకాంత్ ఒదెల బోల్డ్ విజన్ ని ఈ వీడియో ప్రజెంట్ చేస్తోంది. క్యారెక్టర్ డిజైన్ నుంచి ప్రతి ఫ్రేమ్ వరకూ తన బ్రిలియన్స్ ని చూపించారు. సుధాకర్ చెరుకూరి ప్రొడక్షన్ వ్యాల్యూస్ అద్భుతంగా వున్నాయి.

## జియో హాట్ స్టార్‌లో బిగ్ బాస్ 'అగ్నిపరీక్ష'

ఏ క్షణం ఏం జరుగుతుందో వూహించలేకుండా.. ఎవరి రాత ఎలా మారిపోతుందో అంచనాలకు అందకుండా.. ప్రతి నిమిషం ఉత్కంఠగా ప్రతి కదలికలోనూ ఏదో ఒక విశేషాన్ని నింపుకున్న షో "బిగ్ బాస్". తెలుగు ప్రేక్షకులకు స్టార్ మా అందిస్తున్న ఈ షో లో ఇప్పుడు తొమ్మిదో సీజన్ (బిగ్ బాస్ సీజన్ 9) ఎన్నో ప్రత్యేకతలతో సిద్ధమవుతోంది. ఇన్ని సీజోన్లుగా బిగ్ బాస్‌ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు ఇవ్వాలనుకుంటున్న 'రిటర్న్ గిఫ్ట్'తో హోస్ట్ నాగార్జున చేసిన ప్రోమో పెద్ద సంచలనమే సృష్టించింది.

బిగ్ బాస్ సీజన్ 9లో సెలబ్రిటీ లతో పాటు సామాన్యులు కూడా వుంటారు అనేది ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారిలో పెద్ద డిస్కషన్‌కి తెర తీసింది. ఇంతవరకు షో ని చూశాం.. ఇక హౌస్ లోకి వెళ్లే ఛాన్స్ వచ్చింది అని వేల మంది ఉత్సాహపడ్డారు. కానీ బిగ్ బాస్ ఏదీ అంత సులభంగా తేల్చరు కదా.



అందుకే 'అగ్నిపరీక్ష'ని తీసుకొచ్చారు. కోట్ల మంది ప్రేక్షకులను అలరించాల్సిన కంటెస్టెంట్స్ ఎంపిక చాలా పకడ్బందీగా జరగాలనే ఉద్దేశంతో ఈ పరీక్ష జరుగుతోంది. హౌస్ లోకి వెళ్లేందుకు అప్లికేషన్ సబ్మిట్ చేసిన వేలాది మంది లోంచి రకరకాలుగా జల్లెడ పట్టి 40 మంది కంటెస్టెంట్స్ ని ఎంపిక చేశారు. ఈ 40 మంది 'అగ్నిపరీక్ష'ని ఎదుర్కోబోతున్నారు.

అసలు ఈ 'అగ్నిపరీక్ష' ఏమిటి? అందులో ఏముంటుంది? ఎలాంటి కఠిన పరీక్షలు పెడతారు? హౌస్ మేట్స్ కావాలనుకుంటున్నవారి ఎంపిక ఎలా జరుగుతుంది? ఇవన్నీ తెలియాలంటే ఈ 'అగ్నిపరీక్ష'ని చూడాల్సిందే. జియో హాట్ స్టార్ లో మాత్రమే అందుబాటులో వుండే ఈ 'అగ్నిపరీక్ష'ను ఎదుర్కొని 40 మంది నుంచి ఎవరు "బిగ్ బాస్ సీజన్ 9" హౌస్ లోకి వెళ్తారో.. చూద్దాం. సామాన్యుడు స్వరం ఎలా ఉంటుందో విందాం. ఎవరు ఎలాంటి ఆట ఆడిస్తారో చూద్దాం. 'అగ్నిపరీక్ష' గురించి మరిన్ని వివరాల కోసం జియో హాట్ స్టార్ చూస్తూ వుండండి.

## ఘన విజయానికి హామీ ఇస్తున్న రవితేజ 'మాస్ జాతర' టీజర్

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్ఠాత్మక 75వ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఆగస్టు 27న విడుదల కానున్న 'మాస్ జాతర' కోసం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాటలు ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి టీజర్ విడుదలైంది.

మాస్ మహారాజా రవితేజ అభిమానులు ఆశించే అన్ని అంశాలు 'మాస్ జాతర' టీజర్ లో ఉన్నాయి. నిజానికి అభిమానులు ఆశించిన దానికంటే ఎక్కువే ఉన్నాయి. రవితేజ శైలి యాక్షన్ మరియు వింటేజ్ ఎనర్జీతో నిండిన ఫుల్ మీల్స్ మాస్ ఎంటర్టైనర్ ను చూడబోతున్నామనే హామీని టీజర్ ఇస్తోంది.

మాస్ ప్రేక్షకులు మెచ్చే అంశాలతో పాటు వినోదాన్ని మేళవిస్తూ టీజర్ ను మలిచిన తీరు ఆకట్టుకుంది. అభిమానులు కోరుకునే అసలుసిసలైన మాస్ రాజా తెరపై ఎంతో ఉత్సాహంగా కనిపిస్తున్నారు. రవితేజ తనదైన చురుకుదనం, కామెడీ టైమింగ్ తో కట్టిపడేశారు.

శ్రీలీల మరోసారి బలమైన పాత్రలో మెరిసిపోయారు. రవితేజ, శ్రీలీల ఎప్పుడు తెరను పంచుకున్నా అది స్వచ్ఛమైన మాయాజాలానికి హామీ ఇస్తుంది. 'మాస్ జాతర' టీజర్ లో ఈ జోడి మరోసారి మాయ చేసింది.

దర్శకుడు భాను భోగవరపు మాస్ ప్రేక్షకులతో పాటు కుటుంబ ప్రేక్షకులు కూడా మెచ్చే విధంగా అసలైన పండుగ సినిమాలా 'మాస్ జాతర'ను మలుస్తున్నారు. వినాయక చవితి కానుకగా విడుదలవుతున్న ఈ చిత్రం పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచనుంది.

సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో మరోసారి రవితేజ కోసం తన అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చారు. టీజర్ లో నేపథ్య సంగీతం చాలా బాగుంది. ఇప్పటికే విడుదలైన రెండు పాటలకు కూడా అద్భుతమైన స్పందన లభించింది. ఛాయాగ్రాహకుడు విధు అయ్యన్న కెమెరా పనితనం ఆకట్టుకుంది.



ఎడిటర్ నవీన్ నూలి ఎప్పటిలాగే సినిమాకి ప్రధాన బలంగా నిలుస్తున్నారు.

వరుసగా ప్రేక్షకులను మెప్పించే చిత్రాలను అందించడంలో ప్రసిద్ధి చెందిన సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై 'మాస్ జాతర' చిత్రం రూపుదిద్దుకుంటోంది. ప్రముఖ నిర్మాతలు సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఎక్కడా రాజీ పడకుండా భారీస్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఆగస్టు 27న థియేటర్లలో మాస్ జాతర 'మాస్ జాతర' సినిమాపై అంచనాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. వినాయక చవితి కానుకగా ఆగస్టు 27న థియేటర్లలో అడుగు పెట్టనున్న ఈ చిత్రం.. అభిమానుల ఈలలు, గోలలతో మాస్ పండుగను తీసుకురాబోతుంది. అప్పటి వరకు ఈ టీజర్ మాస్ మహారాజా తిరిగి వచ్చాడని అందరికీ గుర్తు చేస్తుంది. మొత్తానికి 'మాస్ జాతర' రూపంలో విందు భోజనం లాంటి సినిమా చూడబోతున్నాం.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756